వేదములు

విశ్వబ్రాహ్మణులకు ప్రధమ సత్కారార్హత



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ విశ్వకర్మణేనమః

విశ్వబ్రాహ్మణులకు ప్రథమ సత్కారార్హత

సంగ్రహీత :

విమర్శకాచార్య శిల్పకళాకోవిద

బ్రహ్మశ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్య కవి

ప్రకటనకర్త :

బ్రహ్మశ్రీ తుమపాల విజయశేఖరరావు

వీరరాఘవులు వీధి

షరాబు బజారు

తెనాలి - 522 201

కాపీరైట్]

1979 ,

[వెల : రు. 10-00

పరిచయము

(క్రీ. పూ. 1500 - 1400 సంవత్సరములు)

తైత్తిరీయ బ్రాహ్మణము ద్వితీయాష్టకము "ప్రజాపతి ర్విశ్వకర్మా తస్య మనోదేవం యజ్ఞేన రాధ్యానం ॥ ఐతరేయ బ్రాహ్మణము 4 పం. 22 ఖం. 3 అ॥ "విశ్వకర్మా భవత్ప్రజాపతిః ప్రజాః సృష్ట్వా, విశ్వ కర్మాభవత్ సంవత్సరో విశ్వకర్మైంద్ర మేవత దాత్మానం ప్రజాపతిం సంవత్సరం విశ్వకర్మాణ మాబ్రువంతీంద్ర ఏవ తదాత్మని ప్రజాపతౌ సంవత్సరే విశ్వకర్మణ్యం తతః ప్రతిష్ఠంతి య ఏవం వేద ॥

తా॥ విశ్వకర్మ ప్రజలను సృష్టించి ప్రజాపతి యయ్యెను. ఆ విశ్వకర్మయే సంవత్సర (యజ్ఞ) స్వరూపుడయ్యెను. ఐశ్వర్యరూపుడగు తననే ప్రజాపతిగను, సంవత్సరం (యజ్ఞరూపు) నిగను, చెప్పుదురు. అంతమునందు ఐశ్వర్యరూపుడును, ప్రజాపతి రూపుడును(సంవత్సరయజ్ఞ) రూపుడును, అగు విశ్వకర్మయందు (సర్వము) ప్రతిష్టించుచున్నాడు.

క్రీ. పూ. 3000 సం॥ నాటి కాత్యాయన బోధాయన అశ్వలాయన మున్నగు సూత్రములయందు రథకార బ్రాహ్మణత్వమును గుఱించి నిర్ణయింపబడిన విషయముల నెఱుగకయు, తరువాత మీమాంసాకారునకు తెలియని విషయములు, అష్టాదశ వర్ణములు నిర్ణయించిన మనువునకు తెలియని విషయములు నిన్న మొన్నటి బౌద్ధమతస్థుడై శాబ్దికస్థానమునకు వచ్చి తనకు సంబంధములేని వర్ణవిచక్షణ సంకీర్ణ సంకరాధి వివరములు,

తన్నా మకరణములు, సిద్ధాంత కౌముది తరువాత యెన్నాళ్లకోయేజాతిలోనో యే విధముగానో తన జన్మస్థానము కాలము నైతము గ్రహించలేని. యతడు నిఘంటువు వ్రాసెననుకొందము. ఇట్టి శబ్దానుశాసను లెందలు లేరు? 'రథకార ద్విజోత్తమం మున్నగు పదములెన్ని లేవు? క్రీ. శ. 1898 ఏప్రిల్ పత్రికలో మద్రాసులోని ప్రసిద్ధ పండితుడు ఎం. నారాయణ శాస్త్రిగారు (ఎం. ఏ.) "విశ్వకర్మ వంశబ్రాహ్మణులు ఋగ్వేదకాలము నుండి యున్న పూర్వపువంశమై యున్నది. వారు హిందుస్థానములో బ్రాహ్మణులకంటె పూర్వమునుండి యున్నట్లు పుష్కలమైన యుత్తమ ఆధారములు కనుపడుచున్నవి" అనినారు.

తైత్తిరీయ బ్రాహ్మణము అ 1, అ 1. అ 5 ఋభూణాం, త్వా, దేవానాం, వ్రతపతే, వ్రతేనాదధామీతి రథకారస్య, భృగు, అంగిరస, ఆదిత్య. వరుణ. ఇంద్ర, మను, ఋభు, ఇత్యాది 7 విధములుగా శ్రౌతాగ్ని మంత్రములున్నవి. పద్మసంహిత ఇది చాల పురాతనమైనది,

"శ్లో॥ ప్రసాదం ప్రవిశేచ్ఛిల్పి రథకార ద్విజోత్తమ" ఇట్లు ప్రసిద్ధి గలదు. స్కందపురాణము క్రీ॥పూ 5 వ శతాబ్ది నాటిది 6 వ అధ్యాయము

శ్లో॥ సర్వోజాతాది పంచభ్యో ముఖేభ్యః పంచనిర్మమే ।
విశ్వకర్మసుతాహ్యేతే రథకారస్తు పంచమ పాంచరాత్రమహోపనిషత్॥

క్రియాపాద, జ్ఞానస్థాపన నిధి శ్లో॥ తస్మిత్ కాలే సమాహూయ రథకార ద్విజోత్తమమ్ ॥ (44 పుట) శ్లో॥ స్థపతిః ప్రతిమాం, పశ్చా ద్రథకారా, వ్యనుజ్ఞయా మానోన్మానైః। ప్రమాణై, స్తాం ప్రతిమాం కారయేచ్ఛుభామ్॥ (57 పుట)

క్రీ. శ. 3 వ శతాబ్ది నుండి (5 వ శతాబ్ది వరకు పాలించిన) ఆంధ్ర

దేశభాగమైన, వేంగీదేశము నేలిన. శాలంకాయనభూపాలురచే నొసంగ బడిన అగ్రహారధాన వివరము.

చతుర్వేదోపాధ్యాయుడగు రథకార బ్రాహ్మణునకు వేంగీ రాజగు మహారాజశ్రీ నందివర్మ, స్కందవర్మ అగ్రహారములిచ్చిన తామ్రశాసన పత్రములు :

ఇప్పటి కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కానుకొల్లు గ్రామమున 1935 సం॥ ప్రాంతమున మట్టికొరకు కోట గోడలను త్రవ్వుచుండగా, దొరకినవి. రాగిదేకుల గుదులు రెండును శాసనములు కలిగియున్నవి. రాజముద్రికయు, కడియము (రాగితీగెతో తగిలించినవనుట) 16 తులములు బరువున్నవి, ఈ శాసనము నందివర్మ మహారాజుయొక్క దానకార్యమును చాటుచున్నది. దానము వేంగీపురి నుండి చేయబడినట్లు ఆజ్ఞాపించబడెను, బప్పభట్టారక పాదపరిగృహీతుడైన నందివర్మ మహారాజు 'పిడహ' గ్రామమును తనకు ధర్మ, ఆయు బలము, వృద్ధిపొందుటకును, బాలక మహారాజగు కుమారఖండ పోతన (స్కంద పోతన) యశము వృద్ధి పొందుటకును, ఒకానొక రథకార కులజుడైన చతుర్వేదోపాధ్యాయునికి, అగ్రహారముగా, రథకార విధాన (వాస్తుపురుషార్చనముగా) దానముచేసెను, శాసనపు తేదిని విజయనామ సంవత్సరము పుష్యమాసము. కృష్ణపక్షము దశమి అని తెలుపబడినది.

నెల పేరు శుక్ల కృష్ణ పక్షములు తిథులు తెలిపిన శాసనములు. ఋతువులు తెలిసిన శాసనముల కంటె కొంచెము తరువాతవి. కావున యీ కారణమునుబట్టి కూడ విజయదేవవర్మ (రెండవ శాసన స్కందవర్మ) కంటె మున్న (యీ మొదటి శాసనం) నందివర్మ యెక్కువ ప్రాచీనుడని అతనికి నిశ్శంకగా పూర్వుడని నిశ్చయింప వీలగుచున్నది. కానుకొల్లుకు 5-6 మైళ్ల దూరమున పడమటి దిశగా పెయ్యేరు, అను ప్రాచీన అగ్రహారము కలదు. ఒకవేళ ఆ పెయ్యేరు, ప్రాచీనపు ఈ శాసనము

లోని 'పిడహా. కావచ్చు నని ఊహింపవచ్చును. జనులనోట పిడిహా పెయ్యా, పెయ్యె అయి పెయ్యేరు అగుటకు అవకాశమున్నది. ఈ శాసనము లన్నింటిలో ప్రతిగృహీత విషయము ముందుగా మనసు కెక్కినది. అగ్రహారమును గ్రహించిన చాతువెజ్జు (చతుర్వేది) రథకార కులజుడు బ్రా॥ సూరిగుచ్చి కృష్ణమూర్తి ఎం. ఏ (మద్రాసు గవర్న మెంటు ఆర్టస్సు కాలేజి లెక్చరరు) గారి సహాయమున వేంగీప్రాకృత శాసన (4 లేఖలు) సంస్కృతమును తెలుగు లిపి నొనర్చినట్లు పరిచురించి యుండుటచే శ్రీ వారికి మా కృతజ్ఞత తెలుపుచు వాని నిట పరిచురించు చున్నాము.

ఆంధ్రము

విజయవేంగి పురమునుండి బప్పభట్టారక పాదారాధనముచే అను గ్రహింపబడిన శ్రీనందివర్మ మహారాజు వాచాయారీనిగా ఆజ్ఞాపించు చున్నాడు. 'పిడహా, గ్రామమునందు రాజాజ్ఞను యథావిధిగా పాటించు ముచ్చట ప్రముఖునకును సర్వసమగ్రులైన వియోగులందఱికిని, కులపుత్ర కులకును, భటమనుష్యులకును (కావలి భటులు) మా యాజ్ఞను తెలుప వలయును, మాకు ధర్మము. ఆయువు, బలము, వృద్ధి పొందుటకును. బాలక మహారాజు కుమారభండనికి (స్కందపోతనకు) యశము, బలము, సుఖము, వృద్ధి పొందుటకును, అభిలషించి మేము శాసనగ్రహ ణమర్హుడును. సనాతన గోత్రచరణ తపఃస్వాధ్యాయ నిరతుండును, అగు అగ్రహార పాత్రమ్యుండును, రథకార కులము పాడయిన చాతువెజ్జకు (చతుర్వేదికి) రథకార విధానముగా "పిడహా" గ్రామమును అగ్రహారముగా దానము చేసితిమి. ఆ యగ్రహారమునకు ఈ పరిహారములు కూడ యిచ్చినాము, రాజకీయోద్యోగులు చారులు మొదలైనవా రాయగ్ర హారమును చొరరాదు. ఏ రీతిగను రాజపురుషులు ఆ యగ్రహారమునందు జోక్యము కలిగించుకొనరాదు, రాజపురుషులు ఉప్పుచేసుకొనుటకై ఆ

గ్రామము నుండి చవిటిమట్టిని త్రవ్వుకొనువారు రాష్ట్రీయులు అనగా రక్షక భటశాఖ పోలీసు ఉద్యోగులు ఆ గ్రామమునకు చొరరాదు. ఆ యగ్ర హారము నుండి రాష్ట్రీయులు మొదలైన నియోగము కలవారు. రాజ్య పాలన కార్యములందు అవసరమునుబట్టి వండిన యన్నము గుడ్డలు కుండలు సైనికులకు మంచములు, మొదలైనవి తెప్పించుకొనరాదు. ఆ యగ్రహా రీకులకు కాయగూరలు విస్తళ్ళు, పుల్లలు, పూలు, పండ్లు పెరుగు పాలు నెయ్యి మొదలగు వస్తువులు రాజకీయోద్యోగులకు సాగింపను బాధ్యత లేదు. ఈ పరిహారములే కాక చిల్లర పరిహారములు కూడ అన్నింటిలో ఆ యగ్రహారమును దానము చేసితిమి, కావున యీ వృత్తాంతమును తెలిసికొని నియోగులందరు, ఆ యగ్రహారమున సర్వకర్మ పరిహారముగా కాపాడవలయును, ఎవరికైనను ఈ యాజ్ఞ నుల్లంఘించి అగ్రహారీకునకు ఎట్టి బాధను గాని, పీడను గాని కలుగజేసినచో వానిని తత్క్షణము యముడు చంపగలడు. (అనగా రాజశిక్షకు పాత్రుడగుచున్నాడు) ఇంతనొక విషయము, తా నిచ్చిన దానమునైనను పరనృపు డిచ్చిన దానములైనను, ఎవ డుద్ధరించి పాలించి రక్షింపడో వాడు జన్మజన్మములందు హాలాహలము కంటె భీకరమైన విషము త్రాగుచుండును. అనేకమంది రాజులచేత భూమి దానమీయబడినది, అనేకమంది నృపులచేత దానములు పాలింపబడినవి, వారి వారి కార్యములను బట్టి ఫలము ననుభవించుచున్నారు. విజయ రాజ్య వర్షములు 14 వ యేట వర్షర్తువు రెండవ పక్షమున ప్రథమ దివసమున ఈ దానము చేయబడినది, హస్తిస్వామి (గజ సైన్యమునకు సాహిణి కావచ్చును) ఈ శాసనమునకు అణత్తి (ఆజ్ఞప్తి) అనగా అమలులోకి తెచ్చువాడు, మఱియు కొగల మహారాజు పుత్రుడైన 'హడప్ప' శ్రేష్ఠమైన యీ దానమును కాపాడును. క్రీ. శ. 4 వ శతాబ్దమున శాలం

కాయన స్కందవర్మ మహారాజుచే రథకార చాతు వెజ్జకు (కొంపెర) కుద్రహారమను గ్రామమును దాన మీయబడినట్లు రెండవ కానుకొల్లు చామ్ర శాసనము ఈ కుద్రహార గ్రామము కానుకొల్లుకు సుమారు 10 మైళ్ళ దూరమున తూర్పు ప్రదేశమునన్న కోమర్రు గ్రామమని నిర్ణయించుచున్నారు. "కొంపెర" గ్రామమే "కుద్రహార" మనియు ఆడియే రూపాంతరమును పొంది గుడిపాడ యైనదనియు కొందఱు చెప్పు చున్నారు.

స్వస్తిశ్రీ విజయవేంగ్యా అనేక సమరముఖ విఖ్యాత కర్మ(ర్మ)ణః మహారాజశ్రీ హస్తివర్మణః ప్రపౌత్రస్య స్వప్రతాపావనీతాహిత వర్మణః మహారాజశ్రీ సందికర్మణః పౌత్రసక చతురుదధి తరంగాలింగిత యశసొ మహారాజశ్రీ హస్తివర్మణః పుత్రస్య భగవచ్ఛిత్ర రథస్వామి పాదానుధ్యాతస్య మహారాజశ్రీ స్కందవర్మణో వచనేన కుద్రహారే కొంపెర గ్రామే, యథావక్తవ్యా అస్తి అస్మాభి రస్మత్కుల యశశ్రీ వియు కల్యాణాభి వృద్ధయే ఏష గ్రామః రథకార వాస్తవ్యాయ చాతు ర్వేద్యాయ సర్వ పరిహారేణ బ్రహ్మదేయం కృత్వాదత్తః తదవగమ్య యూయం మర్యాదయసాధుప్రేమాం కర్తవ్యమివ సర్వ నియోగనియుక్తా యుక్తే కాస్మిన్ గ్రామం పరిహరద్భి ప్రవర్తమాన శ్రీ విజయరాజ్య సంవత్సరే పంచమే కార్తికమాస శుక్ల పక్ష పంచమితిపది దత్తా పట్టికా మిదంపట్టికాయాం పత్ర వసుధా వసుధా ధిపైః యస్య యస్య తదాభూమి స్తస్య తస్య ఫలమ్ ॥

ఆంధ్రము

స్వస్తిశ్రీ అనేక సమరములందు విఖ్యాతమైన వీరకృత్యములు

నెరపిన మహారాజశ్రీ హస్తివర్మకు ప్రపౌత్రుడును, తన ప్రతాపాతిశయము చేత శత్రువుల కవచములను భేధించిన శ్రీ సందివర్మ మహారాజునకు పౌత్రుడును, నాలుగు సముద్రముల తరంగములచేత ఆలింగనము చేసుకొన బడి వ్యాప్తమైన యశముగల రెండవ హస్తివర్మ మహారాజునకు పుత్రుడును, చిత్రరథస్వామి పాదములను ధ్యానము చేయువాడును, బప్ప భట్టారక పాదభక్తుడును, శాలంకాయనుడును అగు శ్రీ స్కందవర్మ మహారాజు కొప్పెర గ్రామవాస్తవ్యులైన గ్రామస్థులకు ఈ విధముగా తెలుపవలసిన దనుచున్నాడు, ఇట్లగుగాక మా కులము. యశము, సిరి, విజయము, కల్యాణము అభివృద్ధి నొందుటకొరకు ఆ గ్రామమును (కొప్పెర గ్రామమను రథకార వాస్తవ్యుడు, చతుర్వేదికి సర్వపరిహారము తోడను అనగా ఎట్టి పన్నులు బాధ్యత లేకుండచేసి, బ్రహ్మదేయముగా విడదీసి యొసగినారము. ఈ వృత్తాంతమును తెలిసికొని పూర్వ మర్యాద ననుసరించి ప్రతిగృహీతను ప్రేమతో ఆనందించెదరు గాక, మఱియు అన్ని వియోగముల వారును నియుక్తకులు, అయుక్తకులు అనగా రాజకీ యోద్యోగు లందఱును ఆ గ్రామమును తమ ఆధికారములోనుండి తీసి వేయుదురుగాక. ఈ పట్టిక ప్రవర్తమాన విజయరాజ్య సంవత్సరము ఒకటవయేట కార్తిక శుక్ల పాడ్యమినాడు ఒసగబడినది. అనేకమంది భూమీశులు అనేక విధములుగా భూమిని దానమిచ్చిరి. ఎవరేరీతిగా దాన మిచ్చిరో వారా రీతిగా అత్యంత పుణ్యఫలము ననుభవించుచున్నారు. మానవసృష్టియైన నాటినుండి నేటివరకు విశ్వబ్రాహ్మణులగు రథకార బ్రాహ్మణుల పూర్వాపరములు. బ్రాహ్మణత్వ ఋషిత్వ దేవత్వములు సమస్త శిల్పాభివృద్ధులు షణ్మత స్థాపనా చార్యత్వము రాజు సభాగౌరవము

లోకమెఱిగియున్నను కొందఱు అసూయాది దుర్గుణములలో భూతావేశమును
బోలిన సంఘాషణోత్సాహులై యున్నను సంపూర్ణ పాండిత్యము శమద
మాది సుగుణ సంపత్తి కలవారు సత్యమును గ్రహించి లోకమున కెఱుక
పఱచి ప్రజానీకమును సత్ప్రవర్తనలజేయ దలంచుచుందురు. ధర్మంచర
సత్యం వద అను వాక్యములను మఱచువారు సభాపూజ్యులు కాజాలరు.

సంపాదకుడు
విమర్శకాచార్య, శిల్పకళాకోవిద
స్వర్ణ సుబ్రహ్మణ్యకవి
ఆంధ్రశిల్పకళా పరిషదధ్యక్షుడు
ది. 20-6-79

గిరిధరశర్మీ గోత్రజులగు

బ్ర॥ శ్రీ తుమపాల సన్యాసిరాజాచార్యులు, లింగమాంబ

దంపతులు

శ్రీ

శ్రీ విశ్వకర్మ పరబ్రహ్మణేనమః

విశ్వబ్రాహ్మణులకు ప్రథమ సత్కారార్హత

క్రీ. శ. 1899 వికారి సంవత్సరమున కృష్ణాజిల్లా నూజీవీడు తాలూకా, బాహుబవేంద్రపురమను అగ్రహారములో పంచయజనాది షట్కర్మనిరతులును వేదమూర్తులును, శమదమాది సుగుణ సంపన్నులును, వయోజ్యేష్ఠులును, అగు శ్రీ బొమ్మగంటి జోగిచయనులు గారొనర్చుచున్న నాచి రేతుక్రతు సమాగత వేదవేదాంగాది సర్వశాస్త్ర పారంగతులును, కర్మ జ్యేష్ఠులును అగు మహాపండిత సమాజము వారికిని.

తద్గ్రామవాసియును, పౌరుషేయ బ్రాహ్మణును, అహభూన గోత్రోద్భవుడును, వింజవరపు శంభులింగాచార్యుల పుత్రుండును, సుబ్ర హ్మణ్యాచార్య పాకయాజిగారికిని ప్రశ్నోత్తర పూర్వకముగా జరిగిన విశ్వ బ్రాహ్మణులకు ప్రథమ సత్కారార్హతను గుఱించిన ప్రతిస్మృతి పురాణేతి హాసాది దృష్టాంతములతో విమర్శించి లోకమున కెఱుక పడు నట్లు వ్రాయించి యిప్పించిన తీర్మానమునకు సరియైన గ్రంథమును శ్రీ వింజవరపు పున్నయ్యగారు. క్రీ. శ. 1900 లలో చెన్నపట్నమునకు బోయి శ్రీ నేలటూరి రామానుజయ్యగారి విద్యాతరంగిణీ ముద్రాక్షరశాల యందు ముద్రింపించి ప్రకటించి యుండిరి. వర్తమాన 1979 సిద్ధార్థిలో పరిశీలించగా ఆ గ్రంథము లెచ్చటను కనుపించక పోషటయు, సంఘమున కత్యంతోషకారముగ గన్పట్టుచున్నందున ఎట్టులో దీనిని పునర్ముద్రణ మొనర్చ దీక్షవహించెదనని శ్రీ తుమపాల విజయశేఖరాచార్యులుగారు వన్ను గట్టిగా పట్టుపట్టినందున మూలమును భిన్నము కానీయకుండ తగిన యాధారములను గ్రంథములను గూడ చక్కగా పరిశీలించి నిర్దుష్టముగా వ్రాయబూనితిని.

సుబ్రహ్మణ్యాచార్య పాకయాజిగారి విజ్ఞాపన పత్రిక

శ్రీ మద్యజనాది షట్కర్మ నిరతులును, శ్రీ వేదమూర్తులునగు బాపూబవేంద్రుని అగ్రహారములో శ్రీ బొమ్మకంటి జోగిచయనులు గారొ నర్పు నాచిరేతుక్రతు సమాగత విద్వత్సమాజము వారికి ఏతద్ధ్రిమ నివాసియు, పౌరుషేయ బ్రాహ్మణుడును, అహభూనగోత్రుడును, వింజ వరపు శంభులింగాచార్యుల పుత్రుండును, అగు సుబ్రహ్మణ్యాచార్యులు బ్రాసుకొనిన విజ్ఞాపన పత్రిక ప్రథమమునుండి షట్కర్మాధ్యధికారములు గల మాకున్ను, వైశ్యులకున్ను, ఇప్పుడు తాంబూల, మంత్రపుష్ప, శివాభిషేక, రుద్రపాద, శతగోప, ఇత్యాదులయందు, ప్రథమ సత్కార విషయమై వివాదగ్రస్తమై యున్నది. ఇందువిషయమై జాత్యనుసారముగా సర్వకర్మలయందు ప్రవర్తింపజేయు వారలకు మీరు జాతి ధర్మ కర్మ చారులులగు వేదశాస్త్ర శ్రౌత స్మార్తాద్యనేక గ్రంధస్థమైనటువంటిన్ని, మామతానుసార గ్రంధములలో నుండునట్టి న్యాయమును చక్కగా పరిశీలన చేసి సహేతుకముగ పర్యవసానమును తెలియపరచ వేడెదను, నిత్తగించ వలెను.

సమాజము వారు చేసిన ప్రశ్నలు

1) ప్ర॥ ఇదివరలో ఈ దేశమందు ఈ పౌరుషేయ బ్రాహ్మణులకు ప్రథమ సత్కారము యే యే కాలమందు జరిగియున్నది. సావశ్యక సహితముగను జవాబు చెప్పవలసినది.

ఉత్తరము :- మాకు నూతన దేవాలయములకు శంకుస్థాపన (ఆధార న్యాసము) చేసేకాలమునను, యజ్ఞాదులయందును, యూపప్రతిష్ఠ కాలమందుననును, నూతన గృహప్రవేశ కాలమందుననును, వివాహోపనయన కాలముల యందుననును, సభల యందుననును, గంధపుష్ప తాంబూల వస్త్రా భరణములతో బ్రాహ్మణాది చతుర్వర్ణములవారును బహూకరించడము శేషమైయే యున్నదికదా ?

2) ప్ర॥ వైశ్యులకు మీకు వివాదము జరుగుటకు కారణమేమి ?

ఉ :- వారలు ఐశ్వర్యోపేతులగుట వలన ధనాది దానములచేత కొంత మంది బ్రాహ్మణులను. శివాలయములలో శివార్చకులను, విష్ణ్వాలయములలో కూడ వైష్ణవులులను, ధనాదులతో సంతుష్టి పఱచుచు, వారిచ్ఛ అభిమాన పూర్వకముగా (అనగా తెలియని ధనాశ చేతనగుట) మాకు పూర్వము నుండి యేర్పడియున్న ప్రథమ సత్కార స్థానమును దాత్ర మించుకొనుటకు శుభపు యోజనములు జరుగు సమయములయందు ప్రయత్నము చేయుచుండగా మాకును మా బంధువులకును. అప్పుడప్పుడు వారితో వివాదము జరుగుచున్నది. అందువలన పెద్దల నాశ్రయించ వలసి వచ్చినది.

3) ప్ర॥ బ్రాహ్మణాది చతుర్వర్ణములలో మీరేవర్ణ సంభూతులరు ? మీ కర్మ వేదోక్తమైనదా ? లేక పురాణోక్తమైనదా ?

ఉ॥ బ్రహ్మముఖావిర్భూతమైన బ్రాహ్మణజాతి పౌరుషేయమని నిదితమైయున్నది. పౌరుషేయులమగు మేము విశ్వబ్రాహ్మణుల మనియు రథకార బ్రాహ్మణులమనియు, లోకములో ప్రసిద్ధమై యున్నది. మేము చేయు కర్మలు వేదోక్తమైనవి. కాని పురాణోక్తములు కావు.

4) ప్ర॥ మీరు బ్రహ్మముఖము వలన పుట్టినటువంటివారు. పౌరుషేయ బ్రాహ్మణులనుటకు శ్రుతి, స్మృతి, పురాణాది సాదృశ్యము లెవ్వియైనను కలవా ?

ఉ :- మాకు శ్రుతి, స్మృతి, పురాణచోదితములగు దృష్టాంతముల పెక్కులు గలవు. అవియేవి యనగా॥ (1) శ్రుతి, యజుర్వేదే, చతుర్థాధ్యా షష్ఠప్రశ్నే, తృతీయోఽనువాకః ॥

బార్హీచీదినాం వసంతఋతూనామగ్నిర్దేవతా బ్రహ్మదర్శనం త్రిష్టుప్ఛన్దో
మఃస ఉపంచ దశవర్తని స్తుర్విర్వయాఃకృతమయానాం పురోవాతోవా

స్తోమస్య ఋషిః॥ దక్షిణాదిశాం గాయత్రీ ఋతూనామింద్రో దేవతా క్షత్రం
దర్శివిణం పంచదశస్తోమ ఋషభ ఉపంచదశవర్తని ర్దిత్యా వాడ్వాయ స్త్రైతా
యూనాం దక్షిణాద్వాతోవాతః సనాత స్య ఋషిః॥ ప్రతీచీదిశాం వర్షా
ఋతూనాంవిశ్వే దేవా దైవత్యావితో॥ దర్శివిణగ్ం సప్తదశస్తోమ స్సృఉ వే
శవిగ్ంశ వర్తనిస్త్రి వృత్సోవయోద్వాప్తరోఽ యూనాం, పశ్చాద్వాతో
వాతోఽహఋూనస్య ఋషిః॥ ఉదీచీ దిశాగ్ం శరదృతూనాం మిత్రావరుణౌ
దైవతా పృష్టందర్శివిణమేకవి గ్ంశస్తోమ ఋషిర ఉత్రిణవ వర్తనిస్తర్యా
వాడ్వాయ ఆస్రందోయూనాముత్తరాద్వాతోవాతః ప్రత్నస్య ఋషిః ॥ ఊర్ధ్వా
దిశాగ్ం హేమంతశి శిరావృతూనాం బృహస్పతిర్దేవతా వరోదర్శివిణం
త్రిణవస్తోమ స్య ఉత్క్రయస్త్రిస్తోంశశ వర్తనిః. పుష్టవాడ్వాయోఽభి భూరయూ
ణాం విష్ణోర్గాణాతోవాతః సుపర్ణస్య ఋషిః ॥ పితరః పితామహాః పరేమర్తే
నః పాంతుతేనోఽవంత్వస్మిన్ బర్హిష్యస్మిన్ క్షత్రేస్యాన్నాశిషస్యాం
పురోడాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాం॥

విద్యారణ్యభాష్యము :- హే ఇష్టకే! దిశాంమధ్యేయాప్రాచీ, సాత్వ
మసి, ఋతూనాంమధ్యే, యోవసంతః, త్వం తద్రూపాసి, దేవతానాం
మధ్యే, యోఽగ్నిః, తం తద్రూపాసి, స్వకీయత్వేన సంపాదనానాంమధ్యే
విశిష్టబ్రాహ్మణ్యరూపం, యజ్ఞినం, తద్రూపాం, త్వమసి, స్తోమానాంమధ్యే
త్రివృత్నామకః, యఃస్తోమఃవర్తా, త్వం, తద్రూపాసి। స ఉ. సోఽపి,
త్రివృత్సోమః, పంచదశవర్తనిః, పంచదశస్తోమస్య ప్రవర్తకః। బహిష్పవ
మానస్తోత్రే, త్రివృత్సోమఃప్రవర్తా, సత్యాంతతఊర్ధ్వం భావిషు ఆద్యస్తో
త్రేషు, పంచదస్తోమః ప్రవర్తంతే, తత్ప్రవర్తనరూపా త్వమసి। వయసాం

మధ్యే త్ర్యవిసార్ధ సంవత్సరరూపం, యద్ధ్వయ స్తద్రూపాత్వమసి. త్ర్య
నిశబ్దః సార్ధసంవత్సర, ముపలక్షయతి, అవిజాకాప్రాయేణ గర్భధారణ
మారభ్యషష్ఠేమాస్యేవ శిశుర్జాయతే, త్రిసంఖ్యాకాః, ఆవిజన్మకాలాః యస్య
వయసఃతతో త్ర్యవిసహిచోచ్యతే, అయానాం యుగానాం మధ్యేయతో
కృతయుగం, తద్రూపాత్వమసి, నాయూనాంమధ్యే, పురోహాతోవాయుః
తద్రూపాత్వమసి, ఋషీణాంమధ్యేపానగాఖ్యః। తద్రూపాత్వమసి, సోఒపి
మహానుభావఃII దక్షిణస్యాం దిశ్యపదేయానాం ఇష్టకానాం మంత్రమాహ ॥
దక్షిణాదిశాం సనాదనఋషిః ॥ మాన్యందినపవమానే. పంచదశస్తోమ మను
ష్టాయ తత ఊర్ధ్వంనావిషుపృష్ఠస్తోత్రేషు, సప్తదశస్తోమోఒనుష్ఠాతవ్యః.
తథా సంII౨ పంచదశస్తోమః, సప్తదశస్తోమ పర్యావర్తయతి, యా పర్యావర్తన
శక్తిః, పాత్వమసి, వయసాంచమధ్యే ద్విసంవత్సర రూపాసి, దిత్య
వాతో శబ్దేన సంవత్సరద్వయము పలక్షతే. దిత్యంపురుషంబాలం, వహతీతి
దిత్యవాట్ అన్యాదిబేదేయః కశ్చిదవాంతర జాతిరేశకః, ససంవత్సరద్వయేన
బాలంవహతీతి దిత్యవాడితి దిత్యవాట్శబ్దః సంవత్సరద్వయోపలక్షకః,
దక్షిణాత్, దక్షిణస్యాందిశి, సప్తమ్యర్థకావ్యయతో శేషంపూర్వవత్ ॥
పర్యతీచీదిశామహభూనఋషిః. తర్యోవత్సాః యస్యాసౌతర్యివత్సః, తత్సరి
మితం, యద్ధ్వయః తదూర్యిపాత్వమసి, అయానాం యుగానాం మధ్యే
ద్వాపరః, తదూర్యిపాత్వమసి, పశ్చిమవాతరూపోఒసి, అహభూనఇతికస్య
చిదృషేర్నామసతు మహాప్రభావః, త్వష్టవాణా యజ్ఞాది ప్రవర్తకః ॥
ఉదీచీ దిశాం ప్రత్నఋషిః, పుష్టశబ్దం వర్ణత్రయపోషకత్వా చ్ఛాదర్యిజాతి
మాచష్టే, ఆతఏవనాజసనేయినః, సమామనంతి, సశౌదర్యింవర్ణ మస్మృజత
పోషణమితితురీయం చతుర్థసంవత్సరం వహతీతి, తుర్యవాతో సార్ధతర్యి
వత్సరః ధర్మాన్ అస్కందయతీవ్యాస్కందః, కలియుగయూగాది ధర్మాన్,
శిథిలయతి, పర్యత్నయితి, కస్యచిదృషేర్నామ॥ ఊర్ధ్వాదిశాం సువర్ణఋషిః,
పర్చఃబలంచతుర్ష్వపి వర్ణేషు, వయోబలవాన్ తదూర్యిపం ధనంత్వమసి,
పృష్ఠే, పృష్ఠే ఛారంవహతీతి పృష్ఠవాతో స ఏవదకారాంతశబ్దే న ఉచ్యతే

వర్ష చతుష్టయకాలరూపోసి, కృతన్నిధర్మం అభిభవతీత్య భిభూః కల్యవ సానకాలః, తదూర్ధిపాత్వమసి, నానాదిక్షు సాంకరేణ్య, సంచరన్ నాయుః విష్వగ్వాతః, సుపర్ణఇతి కశ్చిదృషిః, సోఒపిమహోనుధావః ॥ పితరః పితా మహాః, పరేవరేతేనః పాంతుతేనోఒవంతస్మిన్ బ్రిహ్మన్మస్మిన్ క్షత్రేస్యా మా శిష్య స్యాం పురోధాయా మస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ం స్వాహా ॥ హేపితరః, హేపితామహాపి, హేపరే పర్పితా మహాదయః, ఆపరేధాత్రృ పుత్రాదయః, ఈదృశాః యేభవంతః, స వి వేనః అస్యాన్ పాంతు పాలయంతు, ఆవంతు, రక్షంతు, అస్మిన్ బ్రిహ్మన్ అస్యాం బ్రాహ్మణజాతౌ అస్మిన్క్షత్రే, ఆస్యాం క్షత్రియజాతౌ, అస్యామాశిషి ఏతస్యాం కామనాయాం, అస్యాం వుకోధాయాం, రాజపౌరోహిత్య, వృత్తౌ అస్మిన్కర్మణి దేవతాహ్వాన క్రియాయాం హేఇష్టకే త్యా ముపదధామి ॥

ఆంధ్రీకరిస్యామ:- ఇష్టకోపధానమందు అయిదు ఇష్టకలయందును సానగ సనాతన, ఆహభూన, పర్పిత్న, సుపర్ణ అను ఆయిదుగురు ఋషులును, ఐదుస్తలములయందును, ఆరాధించుచున్నారు. ఇందుమొదవఋషి అయిన అహభూన ఋషిని, విద్యారణ్యులవారు కశ్చిద్ఋషిః మహాపర్పిభావః, ప్రష్టవా ణాం యజ్ఞాది పర్పివక్తః, అని వార్పిసి యున్నారు. మాకు గోత్రములు వేద చోదితములై యున్నవికదా ?

బ్రహ్మండ పురాణే। స్కాందపురాణ నాగరఖండే!

శ్లో॥ బ్రాహ్మణానాకులం పూర్వం। ద్వేధావిరచితం సురైః।
ఆర్షేయం పౌరుషేయంచ జన్మ కర్మ విశేషితః (1)

ఆర్షేయంతు వసిష్టాధ్యా హ్యాముష్మిక్ మునిసత్తమాః।
పౌరుషేదు మితిఖ్యాతం, పంచగోత్రం మహత్కులం॥ (2)

(వజ్రసూచ్యుపనిషత్) - (శిల్పశాస్త్రేర్)

జన్మనాజాయతే శూద్ర। కర్మణా జాయతే ద్విజః ॥
వేదపాఠేన విపర్పిస్యా ద్బ్రిహ్మఙ్ఞానేన బార్పిహ్మణః (3)

శ్లో॥ విశ్వకర్మ కులేజాతః గర్భేబ్రాహ్మణ నిశ్చయం ।
శూద్రత్వం నా స్తితద్వంశే బ్రాహ్మణో విశ్వకర్మణః ॥
మనుర్మయ స్తథా త్వష్టా శిల్పీవిశ్వజ్ఞ ఏవచ।
పంచై తే దేవఋషయో విశ్వకర్మ ముఖోద్భవాః ॥

అనియును- ఈ విశ్వకర్మ వంశజులు పౌరుషేయము లనియును, దేవఋషులైన సానగాది పంచఋషుల గోత్రజులనియును, బ్రాహ్మణు లనియును పై శ్లోకముల వల్ల తెలియుచున్నది తద్వంశజులకు

స్కాందే నాగరఖండే ఈశ్వర ఉవాచ

శ్లో॥ ఏకః పంచాననో విశ్వ కర్మాజజ్ఞే షడాననః ।
ముఖేభ్య స్తస్య పంచభ్యః కుమారాః పంచజజ్ఞిరే।
వదనేభ్యోథ ఇత్యేషాం పంచపంచ కుమారకాః।
శతంచ వింశతిః పంచ వంశజా విశ్వకర్మణః ॥

ఇందులో మనువు సానగ గోత్రుడు మయుడు సనాతన గోత్రుడు త్వష్ట అహభూన గోత్రుడు, విశ్వజ్ఞుడు సుపర్ణ గోత్రుడు, ఈ విధమున మాకు నూట యిరువదియైదు గోత్రములు పారంపర్యముగా వచ్చుచున్నవి. ఇట్లు శ్రుతి స్మృతిపురాణసాదృశ్యములవలన ఈ విశ్వబ్రాహ్మణులు యోగ్యులనియును, వీరి గోత్రములుగా నుండు సానగాది పంచమహర్షులు మహాను భావులనియును, సర్వకర్మలకుధారభూతులనియును, సమాజమువారికి గోచర మైనది కదా? మేము బ్రహ్మముఖవిర్భూతులమయిన - బ్రాహ్మణుల మనుటలో సందియము లేదు.

(5) ప్ర॥ ఈ విశ్వబ్రాహ్మణులు ఉపనయనాది కర్మలను ఏ కాలముల యందు జరుపుకొనుచున్నారు ?

ఉ:- నాగరఖండే

శ్లో॥ విశ్వకర్మ సుతాశ్చైతే తద్వంశానాం విశేషితః ।
వర్షే గర్భాష్టమేచైవ ద్విజత్వం క్రియతే సదా ॥

కర్తవ్యంత ద్విచేషేణ హ్యాచార్యేణ సమాధినా ।
వసంతేమనువంశానాం గ్రీష్మేమయ భువాంతధా ॥
త్వష్టాజాం శరదిప్రోక్తం మతం ప్రావృషి శిల్పినాం ।
విశ్వజ్ఞానంచ శిశిరే శ్రేష్ఠం బ్రహ్మత్వ కర్మణి ॥
మాఘ ఫాల్గున వైశాఖ చైత్రజ్యేష్ఠాశ్చ శ్రావణే ।
కార్తికేమార్గశీర్షే వా హ్యుపనీత విధిక్రమః ॥

ఈ పై చెప్పబడిన శాస్త్రముల ప్రకారము మేము ఉపనయనాది బ్రాహ్మణకర్మ కలాపములను చేయుచుందుము.

(6) ప్ర॥ ఈ పాంచాలీయ బ్రాహ్మణులు విశ్వకర్మమయుడు మొదలగు మహనీయులాచరించిన యజ్ఞాది క్రతువులు ఇష్టకలు పాషాణాది నిర్మాణములను చేయుచున్నారా ?

ఉ:- తద్వంశజులమైన మాకు శిల్పశాస్త్రే నాగరఖండే

శ్లో॥ విశ్వకర్మకుల శ్రేష్ఠోధర్మజ్ఞో వేదపారగః
సాముద్రం గణితానాంచ జ్యోతిశ్శాస్త్రే స్థపై వహి ॥

లోహపాషాణ కాష్టాన మిష్టకానాంచ శర్కరే।
సుధానాం చిత్రకానాంచ విద్యాశ్చైషష్టికర్మకః ॥

సూత్ర శాస్త్ర క్రియా ప్రాజ్ఞోవాస్తు విద్యాబ్ధి పారగః ।
శైవవైష్ణవ శాక్తేయ గాణాపత్యంచ సౌరవమ్ ॥

కాపాలికంషడ్దర్శం నిర్మితం స్థాపనంతథా ।
శ్రౌతస్మార్తక్రియాప్రాజ్ఞో మంత్రతంత్రార్థ కోవిదః ॥

సంకల్పంచాను వాకంచ మార్జనంచాఘ మర్షణం ।
పంచాంగ లక్షణం స్నానం సంధ్యాది జపతర్పణమ్ ॥

పంచయజ్ఞ మహాధ్యానం। వైశ్వదే వంచసంతతమ్।
పత్నీవాక్యం సదాచారం విద్యాకుశల బుద్ధిమాన్ ॥

సర్వలక్షణ సంపన్నః సర్వావస్థా సుశోభితః
ఆరోగ్యంచ పరిమాణేన సప్తవ్యసన వర్జితః ॥

వేదకర్మ సదాచారః ఏకపత్నీపుత్రిస్తథా।
మనుసూత్రాది శాస్త్రజ్ఞో గుణవాఁసత్యవాచకః
ఏవంగుణగణైర్యుక్తః శిల్పాచార్యస్య లక్షణం ॥

పైన నుదహరింపబడిన శ్లోకోదాహరణముల పరికారము ఈ విశ్వ బ్రాహ్మణులు వేదాధ్యయనము, సాముద్రికము గణిత శాస్త్రము, జ్యోతి శ్శాస్త్రము, ఛందస్సు, లోహ పాషాణ కాష్టాదివృత్తుల యొక్క ధర్మములు చతుష్షష్టి విద్యలయొక్క రహస్యములు. వాస్తువిద్యాధ్యయనము, శైవ, వైష్ణవ శాక్తేయ గాణాపత్యసౌరబౌద్ధషడ్దర్శనాది మతములయొక్కసాంప్రదా యాదులు నిర్మించడము, శ్రౌతస్మార్తాదికర్మములయందు పరివర్తకత్వము బ్రహ్మయజ్ఞ, దేవయజ్ఞ భూతయజ్ఞ, మనుష్య యజ్ఞములు, వైశ్యదేవాది షట్కర్మలు, ఆధానాది నిరతత్వము, సత్యవాక్యము ఇత్యాదులయందు పరివర్తించు చుండవలసినదని శ్రుతిస్మృతులయందు సిద్ధాంతమై యున్నది కొన్ని స్థలములయందు కొందఱు చక్కగా ఈ కర్మలు మొదలైనవి జరుపుకొనుచున్నారు. అందఱు ఈ కర్మలు బాగుగా జరుపుకొనుటకు ఋత్విక్ సంపద తక్కువగా నుండే కారణమువల్ల లోకులకు విపులముగా కనుపించుటలేదు. ఈ హేతువును బట్టియును, మీరు విచారించకుండుట యును, కర్మలను జరుపుకొనుట కలదా ? అని చేసిన ప్రశ్న ఇతర జన మనోరంజనము కాదు. మీలో ఋత్విక్ సంపద బహుళముగా నుండినను అందఱును ఆవరింపుటయును లేదు.

(7) ప్ర॥ ఇంత ఉత్కృష్టత్వముగల మీవంశము విషయమై అమరములో అమరసింహుడుచేసిన -

శ్లో॥ రథకారస్తు మాహిష్యా. త్కరణ్యాం యస్య సంభవః ।
స్యాచ్చండాలస్తుజనితో, బ్రాహ్మణ్యాం వృషవేనయః ॥

ఈ శ్లోకమునుబట్టిచూడగా రథకారులు సాంకర్యులని తోచెడిది. దీని విషయమై సహేతుకమగు ఉత్తరమీయగలరా ?

ఉత్త॥ అమరేణక్యతేరూప్యే, నామలింగానుశాసనే, తద్వక్త్రే క్రిమి జాతంస్యా, ద్విశ్వకర్మాన్వయం పునః॥ మూలస్తంభేన గ్రంథేన, తద్వం శాదిక్రమార్జనం, కరిష్యామితి వక్తారం రక్షమాం చ జగద్గురో॥ దేవదేవ మహాదేవ, విశ్వకర్మన్ నమోఽస్తుతే, అని మూలస్తంభ పురాణ రచనకు భక్తితో పూనినాడు. శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహే శ్వరః, గురుఃసాక్షాత్పరబ్రహ్మం, తస్మై శ్రీగురవేనమః॥ వాచాతీతం, మనోఽతీతం, భావాతీతం, పరంశివం, నాదబిందు కళాతీతం, తస్మై శ్రీగురవేనమః॥ సమస్తుంగ శిరస్తుంభి, చంద్రచామరచారయోః, త్రైలోక్య నగరారంభే, మూలస్తంభాయ శంభవే॥ శ్రీమత్పరమశివునియొక్క లీలా మనోహరమగు నత్యున్నతకరమగు నట్టి మూలస్తంభ పురాణమును నుడివెదను, గాన అట్టి త్రిలోక నగరారంభమునకు మూలముగా ఛత్ర చామర కలశ స్వరూపమును పొందిన పరమాత్మైక యీశ్వరునికి నమస్కారము. శ్లో॥ న భూమిర్వచలంచైవ న తేజో నచ వాయవః, నచ బ్రహ్మా నచ విష్ణు. నచ నక్షత్ర తారకాః, సర్వాహాన్య నిరాలంబం, స్వయంభూః విశ్వ కర్మాణః॥ భూమిలేనివేళయందును,పర్వతములులేని వేళయందును, తేజస్సు లేనివేళయందును, వాయువులేని వేళయందును, ఆకాశములేనివేళయందును, బ్రహ్మలేని వేళయందును, విష్ణువులేని వేళయందును, నక్షత్రాదులు లేని వేళయందును, విశ్వకర్మ స్వయంభూరూపమై జనియించెను. ఇట్లని శ్లోకార్థ ముగొని ప్రతి. శ్లో॥ చతే బ్రహ్మాచతేవిష్ణు శ్చతే రుద్రాస్తథైవచ, తేమిళ్ళా, కర్మనామోహా, వేదవాక్యం యధాశ్రుతిః॥ బ్రహ్మదేవుడును, విష్ణువులు, ఈశ్వరుమును, విశ్వకర్మయనేపేరు వేదవాక్యమందు చెప్పి యున్నము. శ్లో॥ హేబ్రహ్మాశ్చ, హేవిష్ణుశ్చ, హేరుద్రాశ్చ, హేవిశ్వకర్మ న్నైహి, వేదేవచన నిర్ణయమ్॥ ఓయి బ్రహ్మా, ఓయి విష్ణూ, ఓయి రుద్రా, ఓయి విశ్వకర్మాయని వేదాలయందు నిర్ణయమాయెను. ఇట్లూరం

భించిన యీ మూలస్తంభపురాణము జర్మనీలో బెర్లిన్ నగరమునగల గ్రంథాలయములోగూడ నున్నది. శ్రీమత్పరశివవిశ్వకర్మలీలా వినోదంబగు మహిమతో ప్రకాశించుచున్న సమయమున చెన్నపురియందు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులుగారు 1915లో తాత్పర్యముగ్రాసి ఓసింగారవేలుమొదలి యార్‌వారి అమెరికన్ ట్రైమండ్ ప్రెస్సులో ముద్రింపించి ప్రకటించిరి.

శ్రీ బమ్మె పోతనామాత్య కవిగారు ....

"భాగవతప్రబంధమును భాసురలీల రచింపదక్షుఁడు।
ర్వ్యాగ కథాప్రసంగమునఁనాడిన వాక్కులకారణంబుగా
నాగతవక్త్రిదోషపరిహారముగా శివదీక్షతోడ నై
ఏ గమ వీరభద్ర విజయంబురచింతు జగత్ప్రసిద్ధిగన్ ॥

అని వచించి వీరభద్రవిజయమును గ్రాసిరి.

ఈ మూలస్తంభమనుగ్రంథము ; విశ్వకర్మ జగత్ సృష్టి విషయ మైనదియేకాని లోకులకు సామాన్యముగా చదువదగినంత యవసరమైనది కాకుండుటచే ఆగ్రంథములు ఎచ్చటనో ఒకానొకచోట లభించుటగాని, ఏదైన విశాలయమైన గ్రంథాలయమున్నచో అచ్చటలభించునేమో ? రథకారుడు బ్రాహ్మణుడనుటకు వ్యాకరణశక్తి "ధాతు ప్రకృతి ప్రత్యయాదీనాంశక్తి గ్రహః వ్యాకరణాద్భవతి" అను వ్యాకరణసూత్ర వాక్యమువలన ధాతు, మూల, శబ్ద, ప్రత్యయాదులనుండి వ్యాకరణశక్తి గ్రహింపవలెనని తెలియు చున్నది. "కుర్వాదిభ్యోణ్యః" అనునది పాణిని సూత్రము. 4-1-151 గణ సూత్రము. ఈ గణపాదమధ్యమందు కురు, గర్గ, మంగుష, అజమార, రథకార, వావదూక, కవి, మతి. కపింజల, ఇత్యాది 47శబ్దములు. కుర్వాది గణాంతములు, మధ్యంగతరథకార శబ్దపఠితములు. అందుచే రథకార శబ్ద మునకు బ్రాహ్మణశబ్దముయొక్కశక్తి సాపేక్షత కలుగుచున్నగుది. రథకార శబ్దపఠితమైన కుర్వాదిగణము. బ్రాహ్మణజాతి బోధకమగు ణ్య, ప్రత్య యాంత నిపతితమగుటయె యిందులకు కారణము. అనగా కురుశబ్దము,

మొదలుకొని నావదూక్యశబ్దమువఱకు, అపత్యార్థమునందు ణ్యప్రత్యయాంత నిపాదితములై బ్రాహ్మణజాతి బోధకములగును. (కుర్వాదిభ్యోణ్యః, 4-1-151) అపత్యే కౌరవ్యాః బ్రాహ్మణా, నావదూక్యాః. ఉదా॥ "క్షౌరవ్యాః" కురుకులోత్పన్న బ్రాహ్మణాః) "గార్గ్యాః" (గర్గకులోత్పన్న బ్రాహ్మణాః) "మంగుష్యాః" (మంగుకులోత్పన్న బ్రాహ్మణాః) "అజమార్యాః" (అజమరకులోత్పన్న బ్రాహ్మణాః) "రాధకార్యాః" రధకారోత్పన్న బ్రాహ్మణాః) మాత్యాః, కావ్యాః, కాపింజల్యాః, నావదూక్యాః, బ్రాహ్మణాః, ఈయుదాహృత వాక్యములవలన రధకారశబ్దము బ్రాహ్మణ పర్యాయముగ పరిగణింపబడుట నిస్సందేహము. మఱియు, పాణిని సూత్రము, శిల్పినిచాకృఞః, 6-2-76 - శిల్పివాచినిసమాసేఽణ్ణంతే పరే పూర్వమాద్యుదాత్తం, నచేదణ్ కృఞఃపరోనభవతి, తంతువాయః, శిల్పిని కిం, కాండలావః, అకృఞః కిం, కుంభకారః॥ పాణినిసూత్రం, సంజ్ఞాయాంచ 6-2-77॥ అణ్ణంతేపరే, తంతు వాయోనామకృమిః. అకృఞఇత్యేవ రథకారోనామబ్రాహ్మణః॥ పూర్వోక్తమగుఅణ్ ప్రత్యయాంతశబ్దము సంజ్ఞా వాచకమై శిల్పి వాచకమయ్యేనేని ఆద్యుదాత్తమగును. ఉదాహరణము:-

తంతువాయః (ఒకే ప్రకారము తంతురచనచేయు సాలెపురుగు.)

కృఞ్ ధాతువు, అణ్ ప్రత్యయాంతము, సంజ్ఞార్థకము, శిల్పివాచకము కానిచో ఆశబ్దమంతోదాత్తమగును. ఉదాహరణము । రథకారః. (వాజపేయాది యజ్ఞసంబంధియు, దేవసంబంధియు, ముఖ్యవిధానముగ రథాది శిల్పకర్మాచరించు రథకారసంజ్ఞకుడగు బ్రాహ్మణజాతి విశిష్టుడు.) ఇటుల 'నామ' అను అవ్యయము ప్రశ్నార్థకమగును.

కొందఱీ శబ్దము సంజ్ఞార్థకమగుటవలన బ్రాహ్మణులలో ఒకానొకడు రథకారుడని పేరుగలవాడనియు, అది జాతివాచక పర్యాయము కాదనియు చెప్పుదురు.

అటులను తగియుండదు. అంతోదాత్తమువచ్చుటకు కృఞ్ ధాతువు. అణ్ ప్రత్యయము సంజ్ఞార్థకము, శిల్పివాచకముకూడ నయియుండవలెను.

సంజ్ఞార్థకముగాక ప్రత్యేక శిల్పివాచకమయ్యెనేని ఆద్యుదాత్తమగును. ఇంక మఱియొక సందర్భముకూడ విచారించెదము. ఈపాణిని సూత్రములు, సిద్ధాంతకౌముది, స్వరప్రకరణమునందు ప్రయోగింపబడినవి. ఈస్వర ప్రకరణము వేదములో ప్రయోగించు శబ్దములయొక్క స్వరభేదముల నిర్ణయించునది. కావున ఈశబ్దములు వేదములలోనుండియే తీరవలెను. వేద భాగమునందు జాతివాచకముగాక రథకారుడను పేరుగల వాడొకడుండినటుల కనబడదు. జాతివాచకముర రథశబ్దము ప్రయోగించినపట్టుల నంత్యోదాత్తముగనే బ్రాహ్మణజాతి విశిష్టత స్వరయుక్తమైనదిగనే కానవచ్చుచున్నది.

శ్రుతి:- ఋభూణాం త్వాదేవానాం వ్రతపతే వ్రతేనాదధామీతిరథకారస్య॥

(తైత్తిరీయ బ్రాహ్మణము) ఇట్లె మఱికొన్నిచోట్ల గూడ ప్రయోగములు కలవు. ఇటుల నంత్యోదాత్తములుగ నుండుటచే బ్రాహ్మణజాతి వాచకమగుననుటకు సందేహములేదు. కావున "రథకారో నామబ్రాహ్మణః" అనునది ప్రత్యేక వ్యక్తికినుట పొసగనేరదు. వ్యాకరణ శాస్త్రముచే రథకారుడు బ్రాహ్మణజాతి విశిష్టుడగుననుట విస్పష్టమయ్యెను. రథకార బ్రాహ్మణబోధక కోశవాక్యము.

శ్లో॥ రథకారస్తక్షణీ స్యాన్మాహిష్య కరణీసుతే ।
ఇతి విశ్వామేదినీ హేమచంద్రః ॥

రథకారుడనగా తక్షుడు. తక్షుడను విశ్వకర్మయే. ఓ తక్షుడా ! (ఓ విశ్వకర్మా) నీ చయయుంచి శీఘ్రముగా నాకుప్రియమొసర్పుము: అందుచే మానవులు యజ్ఞములయందు పశువుయొక్క ఉత్తమాంగభాగమును, ఒసంగెదము. అను భారత ప్రయోగమువలన తక్షుడు విశ్వకర్మయనియు, యజ్ఞభాగార్హుడనియు అందుచే బ్రాహ్మణుడనియు తెలియుచున్నది. మఱియు. శ్రుతి ॥

తక్షన్ రథం సువృతం విచ్మనావసః తక్షన్ హరీ ఇంద్రవాహా
వృషణ్వసూ తక్షన్ పితృభ్యాం బుభవః ॥ (ఋగ్వేదం 1-7-3-2)

మఱియు క్రీ శ॥ 1751 ధాత సం॥ ర చైత్ర శు 2 గురువారమున విజయనగర సంస్థానాధీశులగు శ్రీమద్విజయ రామరాజభూమీశుని సన్నిధానమున శ్రీకృష్ణా గోదావరీమండల మధ్యవాసులును ద్వైతాద్వైత విశిష్టాద్వైతులగు వైదిక వైష్ణవ బ్రాహ్మణులగు బ్ర॥ ముగొండగ్రహారనిలయ ముక్కామల దక్షిణామూర్తి శాస్త్రి, ముక్కామల భవానీ శంకరశాస్త్రి. కదళీపురాగ్రహారనిలయ మారేమండ అచ్యుతాచార్య, కంభంమెట్టు వెంకటాచార్య, బుక్కపట్టణ అనంతాచార్య, బొబ్బిలి వేంకటకృష్ణదీక్షిత ప్రభృతులగు నేబదిమంది మహాపండితులును, శ్రీ మత్సావిత్రీపీఠాధిపతులును. తపస్సంపన్నులును, అగు బ్ర॥ కనుపర్తి బసవాచార్య స్వాములవారును, కూడి యుండిన మహాసభ యందు సర్వశాస్త్రములను, పురాణములను, శ్రుతులను స్మృతులను పరిశీలించి రథకార బ్రాహ్మణులకు విశ్వకర్మనుండి సానగాది మహర్షులకును, వారినుండి నూటయిరువదియైదు గోత్రముల వారికిని, వారి తపోవాత బుధుళ్ళకును, బ్రహ్మత్వము పారంపర్యముగా వచ్చియుండుటచే శ్రేష్ఠబ్రాహ్మణులనియును, ఆగమాదికార్యములు నిర్వహించుచుండుటచే శమదమాది గుణసంపత్తియు, బ్రాహ్మణత్వమున దశగుణము లధికముగను, త్రింశత్కోటిదేవతలకు ఆచార్యత్వముచేసి నిర్వహించుటయును, స్వతస్సిద్ధమై యుండుటచేత సామాన్యముగ చెప్పబడిన 'వసంతే బ్రాహ్మణః అను వాక్యము లెంత మాత్రము చాలవు. 'తల్లి గర్భమునుండి భూలోకమునకు వచ్చునప్పుడే బ్రహ్మచారిగ లోకమున కగుపడిన ఆంజనేయుని బ్రహ్మత్వమువలే విశ్వబ్రాహ్మణులము బ్రాహ్మణత్వ దేవత్వమునుండి వచ్చియుండుట సమస్త శాస్త్రములు నిరూపించుచున్నవి. ఈ జాతికి యే కాలమునైన అవాంతరము లున్నట్లు తెలియవు. ఈ

రథకార బ్రాహ్మణులకు మతత్రయాంతర్గత విశిష్టాచార ధర్మములును, వానిచే నియమింపబడిన బ్రాహ్మణ ధర్మములును, సిద్ధమగుటచే ఈ రథ కారాధికరణము, అను శ్రేష్ఠగ్రంథమును ఏకగ్రీవముగా ఆమోదించుడయే కాక (శ్రీ స్వామివారిని పేరూరగ్రహారములో బ్రహ్మరథారూఢుని జేసి వేదమంత్రములతో గ్రామోత్సవమును జరిపి శ్రీ స్వామివారి యాశీర్వచనము లందిరి. తరువాత శ్రీ రాజావారు సకుటుంబ సపరివారముగ శ్రీ స్వామివారి సన్నిధిలో వేయినూటపదార్లు రూప్యములును, కాశ్మీరు శాలువయును, ఫల పుష్పాది సన్మానములను స్వీకరించి యెల్లరను ఆశీర్వదించిరి. మఱియు ఉపాకర్మ ప్రకరణమునందు ఋగ్వేదులు శ్రవణ నక్షత్రమున చేయవలెను. సామవేదులు హస్తనక్షత్రమున చేయవలయును అని చెప్పుటచే సామ వేదులకు హస్తనక్షత్రమును చెప్పినంత మాత్రమున కూడ్రులు గాక బ్రాహ్మణులగుటయె యిందుల కుదాహరణము. ఆపస్తంబసూత్రముల యందు రథకారాదుల కుపనయన కాలవిశేషము నిర్ణయింపబడక పోవుట వలన ఎనిమిదవ సంవత్సరమునం దుపనయనము చేయుచెట్లు ? అట్లు కాదు వైఖానసయాజ్ఞవల్క్యాదులకు కాలవిశేషముండెనేని రథకారులకును కాలవిశేషంబుండును. అందువలన వైఖానసాదులకు అంగిరసాది ఋషి గోత్రజులకును, కాలవిశేషము లేకపోయినను, బ్రాహ్మణులగుచుండ నష్టమ పర్షమునం దుపనయనము సిద్ధము. ఇట్లయ్యెనేని యసుపపత్తి యేమియును లేదు. కావున రథకారులకును అష్టమ వర్షమునందే ఉప నయనము వేదవిహితము. ఋగ్వేదంబువలన వైశ్యుడు జన్మించె, యజుర్వేదము క్షత్రియులకు జన్మస్థానము. సామవేదము బ్రాహ్మణుల కుత్పత్తిస్థానము, అని చెప్పబడియుండెను. "బ్రాహ్మణోస్యముఖమాసీత్, అనుదానికి య్యాదివ్యతిరిక్తముగ క్రమనిరూపణము. ఇట్లు చెప్పబడిన మాత్రమున వైశ్యునకు శ్రేష్ఠత్వము కల్గునా ?

శ్రుతి॥ బుభూషాం త్వా దేవానాం వ్రతపతే వ్రతేనాదధామీతి రథకారస్య॥

అనియును. తథైవాస్మాకమపి యాజమానస్యోక్తత్వాత్. అస్మాకంబు
మిగత సంజ్ఞలెట్టి యిగ్వేదే ప్రమాణం । శ్రుతి॥ సౌధన్వానాస్సూ బుధవ
స్సూచక్షనః ॥ అనియును, నాగరఖండే.

శ్లో॥ దారుకారః స్వర్ణకారః శిలాకార స్తథైవచ ।
అయస్కారోలోహకారః పంచైతేరథకారకాః ॥

అనియును -

శ్లో॥ వచనాద్రథకారస్య॥ అని మీమాంస సూత్రము శిల్పశాస్త్రేర్ధి
శ్లో॥ స్థపతిః స్థాపకశ్చైవ ఆచార్యో విశ్వకర్మణః ।
ఆచార్యో విశ్వకర్మాచ ఆది బ్రహ్మకులోద్భవః ॥
దేవకోరథ కారాణాం విశ్వకర్మా మహాతపః॥ భారతే విరాటపర్వే॥
రథకారమిమంప్రోక్తి క్రియాయుక్తం ద్విజన్మనా ॥

అనియుమ - నాగరఖండే

శ్లో॥ మనుర్మయశ్చ త్వష్టాచ। శిల్పివిశ్వజ్ఞ ఏవచ ।
పంచైతే దేవయిషయో విశ్వకర్మ ముఖోద్భవాః ॥
అయస్కార్మమనూనాంచ మయానాందారుకర్మచ ।
త్వష్టానాంస్యాదిలోహానాం కర్తాకారస్సపండితః ॥
శిల్పినస్సర్వ శిలాభేదీ। బ్రహ్మాది సురకల్పకః ।
సైవష్టోహేమకృద్భోగీ। నానాభూషణ నైపుణః ॥
తిమిః సర్వకులశ్రేష్ఠో । నానా విద్యాగురుః ప్రభుః ।
పతానిపంచకర్మాణి। విశ్వకర్మోత్యహం ప్రభుః ॥
విధాయసైక మేకంచ సురేభ్యః ప్రదదామిచ ।
యుష్మత్పితస్య పంచస్య। కుమారః పంచజజ్ఞిరే ॥
పవనేభ్యో చపంత్యేషాం పంచపంచ కుమారకాః ।
శతంచ పితతిః పంచవంశజావిశ్వకర్మణః ॥

తద్వంశ సంభవాః సర్వే। పంచ పంచాస్య సంభవాః।
విశ్వకర్మసుతాహ్యేతే। రథకారస్తు పంచచ ॥
పైదికేనైవ మార్గేణ । తద్వంశానాం విశేషతః ॥

ఇతిస్కాందే నాగరఖండే॥ పంచమాధ్యాయే॥ రథకారాణాం । విశ్వ కర్మజత్వ ప్రతిపాదనేవచ । రథకారాణా మవాంతర జాతిత్వం నాస్తి॥

మీరు పైన చెప్పబడిన యంశములను బాగుగ విచారించిన మా వంశములు సంకరజాతులు కావనియును, బహుయోగ్యతా పాదితమైన దనియును స్పష్టమగుచున్నది.

(8) ప్ర॥ అమరములో చెప్పియున్న రథకారులము మేము కాదంటిరి గదా? వారు యెవరు యేచ్చట నున్నారు ?

ఉ:- బ్రాహ్మణ భేదములును వారి యాచారములును గూర్చి క్రీ. శ. 1901 లో పూనా సుధారక పత్రికసుండీ యనువదింపబడినది. ది, 1-1-1900 మహారాష్ట్రీ మందలి బ్రాహ్మణ జనుల భేదములు. కర్ణాటదేశము నందును, మద్రాసు ప్రాంతమునందును, అంతగాలేవు, మిక్కిలి భేదములు కలవు. వంగ, కాశ్మీరదేశములందు బ్రాహ్మణులలో అనేక భేదములు కలవు. బ్రాహ్మణుల యందందరిలోను వేషభాషల, ఆచారములు, సమానముగాలేవు, బ్రాహ్మణులయొక్క చరిత్రను ప్రకటించితిమేని దానిని చూచి యెల్లరు సంతోషపడెదరు, వంగదేశీయులు మాంసమును భక్షింతురు, గృహమునందు స్పర్శభేదము దోషములేదు. కాశ్మీర బ్రాహ్మణులు గృహములందు మహమ్మదీయులు గృహకార్యములు నిర్వర్తింతురు, పంజాబు బ్రాహ్మణులు అంగీలు తలగుడ్డలు పెట్టుకొని మంచములపై భోజనములు చేయుదురు, వారి వేషస్థితికి మహమ్మదీయుల వేషస్థితికి భేదములేదు. వారిలో కొందరు మాంసమును తిందురు కొందరు తినరు, కాశియందు శూద్రస్పర్శ దోషములేదు. ఘూర్జరులు కాపువారి యిండ్లలో జలపానమును చేసెదరు. బొంబాయియందు కొందఱు సారస్వ

ల వైశ్యుల యిండ్లలో భోజనము చేయుదురు. బెల్గాం, ధార్వాడ, మలబారు ప్రాంతములందలి బ్రాహ్మణులు స్పర్శదోషమును మిక్కిలిగా పాటింతురు, మలబారునందలి నంబూద్రీ బ్రాహ్మణులు దాక్షిణాత్యుల భోజనము చేయరు. వారికి మిశాళ జంతువులను పేరుకలదు. ఆ దేశీయ బ్రాహ్మణులు. నాయరు స్త్రీలతో రమించెదరు. రామేశ్వర సమీపమందు స్పర్శదోషములేదు. మహారాష్ట్ర మందలి విధవలు భర్తపోయిన తరువాత ఒక పదిరెండు సంవత్సరములవరకు వపనము చేసికొనరు. కొంకణస్థులు భర్తపోయిన వెంటనే వపనమును చేసికొనెదరు. మహారాష్ట్రిలలో గృహస్థులకు, భిక్షలకు భేదములేదు. భిక్షువులు (గ్రామపూజకులు) మహారాష్ట్రీయు అన్యోన్య వివాహములు చేసికొందురు. ద్రావిడాంధ్రులలో ఈ నియమములేదు, నంబూద్రీ బ్రాహ్మణులు క్షత్రియుల అన్నము తిందురు. నంబూద్రీలలో జ్యేష్ఠుడు తనభార్యతో నుండును తక్కిన సోదరులందఱు నాయరు స్త్రీలతో నుందురు. ముట్టతు, ఎళ్లెతు అను నంబూద్రీలలో భేద వారిని వారి గృహములయందు శస్త్రక్రియలు జేసెదరు. వారికిని నంబూద్రీలకును సంబంధ బాంధవ్యము లుండవు. మార్వారీ శ్రీమాలీ బ్రాహ్మణులయందు ఎవ్వరు పౌరోహిత్యము చేసెదరో వారు అట్టి సింధూరాదికార్యములందును, విధవా వివాహములను, పూర్వకాలమునుండి చేయుచున్నారు. అనిహల్వాడా పట్టణమునుండి మూలరాజు ఉపేంద్రునిచే ఉత్తర హిందూస్థానమునకు వేయిమంది బ్రాహ్మణులు పంపబడిరి. వారందఱు ఒకే గోత్రాలు. వారిని ఔదీచ్య బ్రాహ్మణు లందురు. గుజరాతులలో ఎక్కువ తెగలుండుటచే భిన్నవేదములు పఠించెదరు. వారిలో ఒకరొకరు వివాహము చేసికొందురు. ద్రావిడాంధ్రులలోను ఇట్టిభేదములు కొందరు పాటింతురు. గుజరాతీ దేశమునకు కొందఱు గౌడులు వచ్చిరి. వారు మాంసమును వర్జించి కొన్నాళ్లు గుజరాతులోనుండిరి. వారు పంచ గౌడులలో చేరినవారా? పంచ ద్రావిడులలో చేరినవారా? ఇది సందేహము - కొంకణ మహారాష్ట్రులవలెనె వృత్తి గృహములు వర్జించెదరు అట్లు గ్రహించిన వారిని బహిష్కరించెదరు. అనకావా బ్రాహ్మణులు గృహస్థుల

యిండ్లలో పౌరోహిత్యము చేసెదరు. వారు జైనులకు గురువులయ్యెదరు. పంజాబులోని గౌడ, సారస్వత బ్రాహ్మణులు. హీనజాతి స్త్రీలను వివాహం చేసికొందురు. వారే ధర్మపత్నులు. పంజాబులోని కొందఱు గౌడ బ్రాహ్మణులు విధవలను వైశ్యులవలె జూచెదరు. సింధు రాజపుత్ర దేశములోని బ్రాహ్మణులు మాలాకార (పూలదండలు అమ్మే వైశ్య జాతి) నాపితగృహములలో (మంగలిగృహములలో) భోజనముచేయుదురు.

(ఫ్) ప్ర॥ మీరు విశ్వకర్మ వంశజులనియు, వైశ్యులకన్నను అధికులమనియు, చెప్పుచున్నారు గదా ? వసంతే బ్రాహ్మణః, గ్రీష్మే రాజన్యః. శరది వైశ్యః, వర్షాసురరథకారః' ఈ ధర్మమునసుసరించి మీకు వైశ్యులకంటే వెనుక చెప్పబడి నదిగదా ? ఱిల్లుండటకు కారణమేమి ?

ఉ॥ మాకు విశ్వకర్మనుండియే ఋషిత్వము. దేవత్వములు వరుసగా వచ్చియున్నవి. మనుబ్రహ్మ వంశమువారికి వసంతర్తువు, మయ బ్రహ్మవంశమువారికి గ్రీష్మర్తువు, త్వష్టృబ్రహ్మవంశమువారికి వర్షర్తువు; శిల్పిబ్రహ్మ వంశమువారికి శరదృతువు, విశ్వజ్ఞబ్రహ్మ వంశము వారికి హేమంతశిశిరఋతువులు ముందే చెప్పబడియున్నవి. ఇందలి రహస్యమే మనగా వైశ్యునకు వర్షఋతువు చెప్పక శరదృతువునకు నెట్టివేయుట. సృష్టి స్థితి లయములకు వసంత గ్రీష్మ వర్షర్తువులెలేయై యున్నవి. కనుక జాతి మూడవదియైన వృత్తి నాలుగవదియై యున్నది వైశ్యుడు నిర్మించిన దానిని కాపాడుటకు మాత్రమే పనికి వచ్చుచున్నాడు. ఋగ్వేదము మొదటి మెట్టుగను, యజుర్వేదము, దానిపై మెట్టుగను సామవేదము దానిపై మెట్టుగను; అభివృద్ధి ధర్మములు చెప్పబడినవి గాని, వైశ్యుడే మెవడాడని, ఆయన తరువాత క్షత్రియుడని, అంతకంటే తక్కువ బ్రాహ్మణుడని లోకమున నెవరైనను చెప్పియుండిరా ? ఇకముందైనా చెప్పుదురా ? శర్మ వర్మ గుప్త దాస నామములు. నాలుగు జాతులకు నిర్ణయించబడినవి కనుక గుప్త నామార్థ మేమనగా - పాడిపంటలను పశు

సముదాయమును కాపాడుచు వానివలన రాబడిన ఆదాయమును చక్కగా వారి ప్రభుత్వము అడిగినప్పుడు యిచ్చుచుండవలెనని తెలియవలెను స్కాందపురాణ నాగరఖండమున —

శ్లో॥ దారుకారః స్వర్ణకారః శిలాకారస్తథైవచ ।
అయస్కారో లోహకారః పంచైతే రథకారకాః ॥

అనియును శిల్పశాస్త్రమున ....

శ్లో॥ స్థపతిః స్థాపకశ్చైవ ఆచార్యో విశ్వకర్మణః ।
ఆచార్యో విశ్వకర్మాచ ఆదిబ్రహ్మకులోద్భవః ॥

అనియును ....

శ్లో॥ దేవాలయకారాణాం విశ్వకర్మా మహాతపాః ।

అనియును భారతము విరాటపర్వమున ....

శ్లో॥ రథకార మిమం త్వష్ట్రి క్రియాయుక్తం ద్విజన్మనా ॥

అనియును, నాగరఖండమున —

శ్లో॥ మనుర్మయశ్చ త్వష్టాచ శిల్పీవిశ్వజ్ఞ ఏవచ ।
పంచైతే దేవఋషయో, విశ్వకర్మ ముఖోద్భవాః ॥

అయస్కారశ్చ మనూనాంచ మయానాందారు కర్మచ ।
త్వష్టాః కాంస్యాదిలోహానాం కర్తాతామ్రస్య పండితః ॥
శిల్పీనశ్చశిలాభేదీ బ్రహ్మాది సురకల్పకః ।
దైవజ్ఞోహేమకర్మాద్యైః నానాభూషణ నైపుణః ॥
ఏకః సర్వకులశ్రేష్ఠో నానా విద్యాగుణః ప్రభుః ।
ఏతాని పంచకర్మాణి విశ్వకర్మేత్యహం ప్రభుః ॥

విశ్వాయస్త్రైకమేకంచ మకరేణ ప్రదనామిచ ।
మహేశ్చక్షుస్తు పంచభ్యః కుమారాః పంచజజ్ఞిరే ॥

వదనేభ్యోభవం స్తేషాం పంచపంచకుమారకాః ॥
శతంచ వింశతిః పంచ వంశజా విశ్వకర్మణః ।
తద్వంశ సంభవాః సర్వే పంచపంచాస్య సంభవాః ॥

విశ్వకర్మసుతాహ్యేతే రథకారస్తు పంచచ ।
వైదికేనైవ మార్గేణ తద్వంశానాం విశేషతః ॥

ఇతిస్కాందే నాగరఖండే పంచమాధ్యాయే రథకారాణాం విశ్వకర్మ వంశజత్వ ప్రతిపాదనేనచ, రథకారాణా మవాంతర జాతిత్వం నా స్తి. మీరు పైన చెప్పబడిన యంశములను బాగుగా విచారించిన మా వంశము సంకరజాతి కాదనియును, బహుయోగ్యతా పాండిత్యమైన దనియును స్పష్ట మగుచున్నది.

(10) ప్ర॥ బ్రాహ్మణులు చతుర్వర్ణములవారికి సకల కర్మసంధాయ కులై యున్నారు. అటులనే మీరుండక పోవుటకు కారణ మేమి ?

ఉ॥ అష్టాదశపురాణములలో సాత్విక ,రాజస, తామస భేదములున్నవి. వానిలో సాత్విక పురాణములు ప్రబలమైనవి. కనుక రథకారులకు అను లోమ కులత్వప్రతిపాదకమగు ఆదిత్య పురాణమునకును ఇతర తామస పురాణములకును దుర్బలత్వము నిర్ణయింపబడియున్నది. దానికంటె సాత్వి కత్వముచేత విష్ణుపురాణము ప్రబలమైనదిగా నెన్నబడినది. అట్టి విష్ణు పురాణమున ప్రథమాంశషోడశాధ్యాయమున రథకారబ్రాహ్మణులకు విశ్వ కర్మవంశజత్వ ప్రతిపాదనమువలనను అవశ్యం విశ్వకర్మ సంశజప్రాప్తి అంగీకరింపదగినది. అందు వసూత్పత్తి ప్రకరణమున శ్లో॥ ప్రభాపణోఽ స్తుభార్యాయాం। వసూనాపష్టమస్యహ । విశ్వకర్మా మహాభాగో । జజ్ఞేశిల్పి ప్రజాపతిః. కర్తాశిల్పి సహస్రాణాం, త్రిదశానాం చ వర్ధకిః। భూషణా నాం చ సర్వేషాం, కర్తాశిల్పవతాంవదః । యఃసర్వాసాం విమానాని దేవతానాం చ కారహా । మనుష్యాశ్చో పజీవంతి. యస్యశిల్పం మహాత్మనః, లఘిష్టత

గతిస్త్వష్టా। పుత్రో వై విశ్వకర్మణః। త్వష్టుశ్చాప్యాత్మజః శ్రీమాన్ విశ్వరూపోమహాతపాః ॥

తామస పురాణమగు ఆదిత్యపురాణముకంటె సాత్విక పురాణమై ప్రసిద్ధిజెందిన విష్ణుపురాణ ప్రబలత్వమునే అంగీకరింపవలయును గాని, ఇతర పురాణము లాధారములు చేయరాదు. కనుక రథకారులకు విశ్వకర్మ వంశజత్వము ప్రతిపాదించుట వలన అవశ్యముగా విశ్వకర్మ వంశజులని అంగీకరింపవలయును గాని అనులోమ వంధ్యులనుట యెట్లు పొసగునో యూహింపుము. వసూత్పత్తి ప్రకరణమున వసువులలో అష్టమ వసువగు ప్రభావసుని భార్యయందు శిల్పి ప్రజాపతియగు విశ్వకర్మ జనించెను. ఆ విశ్వకర్మ వలన అనేకులగు శిల్పులుదయించిరి. ఆ విశ్వకర్మ అనంత శిల్పులకుకర్త అయ్యెను. దేవతలకు శిల్పనిర్మాతయు సమస్త భూషణముల నొసగ్చినామరు, శిల్పవరుడునయి సమస్త దేవతలకు వ్యోమయానము లొసగ్చియున్నచో? ఏ మహాత్ముని శిల్పము వలన మనుష్యులు జీవించు చున్నారో, ఆ విశ్వకర్మ ప్రజాపతికి త్వష్టప్రజాపతి పుట్టెను. ఆ త్వష్టకు మహాతపోధరుండగును. శ్రీ మంతుడును, అగు విశ్వరూపుడుదయించెను. అను ప్రమాణముచే ఆదిత్యపురాణము ప్రమాణము కాదు,

కృష్ణ యజుర్వేదము 2 కాం. 5-1

శ్రుతి ॥ విశ్వరూపో వై త్వాష్ట్ర పురోహితోదేవానామాసీత్ ॥

ఈ శ్రుతి వాక్యము ననుసరించి త్వష్టకుమారుడైన విశ్వరూపా చార్యుడే దేవతలకు పురోహితుడయ్యెనని తెలియుచున్నది కదా?

శ్రీ మద్భాగవతమున

శ్లో॥ కస్యాహోతోఽ పరిత్యక్తాఽ ఆచార్యోఽాత్మనఃసురాః।
పితరావక్ష్వ భగవాన్ శిష్యాణామక్రమంగురో ॥ 1

ఇంద్రప్రశ్నవనైశ్వర్య మదోల్లంఘిత సత్పథః।
మయదిర్వ్యసుభీరుద్భ్రిరాదిత్యైర్ వృషిభిర్న్నృప ॥ 2

విశ్వేదేవైశ్చసా ధ్యైశ్చ నాసత్యాభ్యాం పరిశ్రితః ।
సిద్ధచారణ గంధర్వై ర్మునిభి ర్బ్రహ్మవాదిభిః ॥ 3

విద్యాధరాప్సరోభిశ్చ కిన్నరైః పతగోరగైః ।
నిషేవ్యమాణోభగవాంస్తాయ మానశ్చధారత ॥ 4

ఉపగీయమానోలలిత మాస్థానాధ్యాసనాశ్రితః ।
పాండరేణాత పత్రేణ చంద్రమండల చారుణా ॥ 5

యుక్తశ్చాన్యైః పారమేష్ట్యై శ్చామర వ్యజనాదిభిః ।
విరాజమానః పౌలోమ్యా సహార్ధాసన యాభృశం ॥ 6

సయదా పరమాచార్యం దేవానా మాత్మ నశ్చహా ।
నాభ్యనందత సంప్రాప్తం ప్రత్యుత్థా నాసనాదిభిః ॥ 7

వాచస్పతిం మునివరం సురాసుర నమస్కృతం ।
నోచ్చచాలాసనా దింద్రః పశ్యన్నపి సభాగతం ॥ 8

తతోనిర్గత్య సహసా కవిరాంగిరసః ప్రభుః ।
ఆయయౌ స్వగృహం తూష్ణీం విద్వాన్ శ్రీమదవిక్రియాం ॥ 9

తస్యైవంప్రతి బుద్ధ్యేందోర్ గురుహేళన మాత్మనః ।
గర్హయామాస సదసి స్వయమాత్మాన మాత్మనా ॥ 10

అహోబత మమా నాధు కృతంవైదభర్ బుద్ధినా ।
యన్మయైశ్వర్య మత్తేన గురుః సదసికాత్కృతః ॥ 11

కోగృధ్యేత్పండితో లక్ష్మీం త్రివిష్టప పతేరపి ।
యయాహమాసురం భావం నీతోద్య విబుధేశ్వరః ॥ 12

యేపారమేష్ట్యం ధిషణ మధితిష్ఠ న్నకంచన ।
ప్రత్యుత్థి తేతి బ్రూయు ర్ధర్మంతేన విదుంపరమ్ ॥

తేషాం కుపథ దేష్టౄణాం పతతాం తమసిహ్యాధః ।
యేశ్రద్ధ్యు ర్వచ స్తేవై మజ్జంత్యశ్మ ప్లవాఇవ ॥ 14

అథాహ మమరాచార్య మగాధ ధిషణం ద్విజం ।
ప్రసాదయిష్యే నిశఠ శ్శీర్ష్ణా తచ్చరణం సస్పృశన్ ॥ 15

ఏవంచింతయత స్తస్య మఘోనో భగవాన్ గృహాత్ ।
బృహస్పతిర్గతోఽదృష్టాం గతి మాధ్యాత్మమాయయా ॥ 16

గురోర్నాధి గతస్సంజ్ఞాం పరీక్ష్య భగవాన్ స్వరాట్ ।
ధ్యాయన్ ధియాసు రైయుక్త శర్మణా అభతాత్మనః ॥ 17

తచ్ఛ్రుత్వైవ సురాః సర్వే హ్యాశ్రిత్యౌశన సమ్మతం ।
దేవాన్ ప్రత్యుద్యమం చక్రు ర్దుర్మదా ఆతతాయినః ॥ 18

తైర్విసృష్టేషుభి స్తీక్ష్ణై, ర్నిర్భిన్నాంగోరుబాహవః ।
బ్రహ్మాణం శరణం జగ్ముః సహేంద్రానత కంధరాః ॥ 19

తాం స్తథాభ్యర్దితాన్ వీక్ష్య భగవా నాత్మభూ రజః ।
కృపయాపరయాదేవా మువాచపరిసాంత్వయన్ ॥ 20

బ్రహ్మ॥ అహోబతసుర శ్రేష్ఠాః హ్యభద్రం వః కృతంమహత్ ।
బ్రహ్మిష్ఠం బ్రాహ్మణందాంత మైశ్వర్యా న్నాభినందత ॥ 21

తస్యాయమన యస్యాసీ త్పరేభ్యోవః పరాభవః ।
ప్రక్షీణేభ్యస్స్వవైరిభ్యః సమృద్ధానాంచ యత్సురాః ॥ 22

మఘవన్ ద్విషతః పశ్య ప్రక్షీణాన్ గుర్వతిక్రమాత్ ।
సంప్రత్యుపచితాన్ భూయః కావ్యమారాధ్య భక్తితః ॥ 23

ఆదదీరన్నిలయనం మమాపిభృగుదేవతాః ।
అధునాప్యైతే దైతేయాః కిముత త్రిదశేశ్వరాః ॥ 24

త్రివిష్టపం కింగణయంత్యభేద్య మంత్రాభృగూణా మనుశిక్షితార్థాః ।
నవిప్రగోవింద గవీశ్వరాణాం భవంత్యభద్రాణి నరేశ్వరాణామ్॥ 25

తద్విశ్వరూపం భవతాశుప్రం తపస్వినంత్వాష్ట్రిమథాత్మవంతమ్ ।
సభాజితోఽర్థాన్సవిదాస్యతేవో యదిక్షమధ్వంయదుతాన్య కర్మణి 26

తఏవముదితారాజన్ బ్రహ్మణా విగతజ్వరాః ।
ఋషింత్వాష్ట్రి ముపవ్రజ్య పరిష్వజ్యేదమబ్రువన్ 27

దేవాఃII వయంతేఽతిథయఃప్రాప్తాఃఆశ్రమం భద్రమస్తుతే ।
కామఃసంపద్యతాం తాత పిత్రాణాం సమయోచితఃII 28

పుత్రాణాంచ పరోధర్మఃపితృశుశ్రూషణం సతాం ।
ఆపిపుత్రవతాం బ్రహ్మన్ కిముత బ్రహ్మచారిణం II 29

ఆచార్యో బ్రహ్మణోమూర్తిఃపితామూర్తిఃప్రజాయతే ।
భ్రాతామరుత్పతేన్మూర్తి ర్మాతాసాక్షాత్క్షితేస్తనుఃII 30

దయయాభగినీమూర్తి ర్ధర్మస్యాత్మాఽతి ధిఃస్వయం ।
అగ్నేరభ్యాగతోమూర్తిఃసర్వభూతాని చాత్మనఃII 31

తస్మాత్ పిత్రాణామార్తానా మార్తిం పర పరాభవఃI
తపసాపనయం స్తాత సందేశం కర్తుమర్హసి II 32

వృణీమహేత్వోపాధ్యాయం బ్రహ్మిష్ఠం బ్రాహ్మణంగురుం ।
యథాంజసా విజేష్యామఃసపత్నాం స్తవతేజసా II 33

నగర్హయంతి హ్యర్థేషు యవిష్ఠాం భ్రుఖివందసఃI
ఛందోభ్యోన్యత్రనబ్రహ్మన్ వయోజ్యేష్ఠస్య కారణమ్II 34

శుకఃII ఇత్యర్థితఃసురగణై ఃపౌరోహిత్యే మహాతపాఃI
సవిశ్వరూపస్తానాహ ప్రహసన్ శ్లక్ష్ణయాగిరా II 35

విశ్వరూపఃవిగర్హితం ధర్మశీలై ఃబ్రహ్మవర్చఉపవ్యయం।
కథంను మద్విధోనాథో లోకేశై రభియాచితఃII 36
ప్రత్యాఖ్యాస్యతి తచ్ఛిష్య స్సఏవ స్వార్థఉచ్యతే II

అకించనానాంహి ధనం బిభోధనం తేనేహ సర్వార్థిత సాధుసత్క్రియా
కథం విగర్హ్యం సుకరోమ్యధీశ్వరాత్ పౌరోధసంహృష్యతి యేన దుర్మతిః
తథాపిన పతియాచ్ఞయాం। గురుభిః ప్రార్థితం - కియత్। భవతా
ప్రార్థితం సర్వం ప్రాప్తైర్హైశ్చసాధ్వయే॥ శ్రీ మద్భాగవతే। షష్ఠస్కంధే

సప్తమోఽధ్యాయః

రా॥ పరీక్షిన్నరేంద్రుడు శుకయోగింగని స్వామీ ! సురాచార్యుడ
సురలనేల కోపించె? అందువలన దేవతల కేమి యాపద గలిగె? ఎటిగింప
డనగా శుకయోగీంద్రుడిట్లనియె. స్వర్గమునందొక దినంబున బ్రహ్మ
మరుద్వసు రుద్ర దిత్యాశ్వినేయ గరుడ సిద్ధ సాధ్య చారణ విద్యాధ
గంధర్వాప్సరాంగనలు పరివేష్టించి కొలువ ఛత్రచామరాది రాజచిహ్న
ములందాని పరివారంబు నిలువ పౌలోమీ యుతుడగు మహేంద్రుడ
చింతామణి భద్ర సింహాసనాసీనుండై మంత్రియు బ్రహ్మణ్యుండును
ఆచార్యుండును, అగు బృహస్పతి యాసుధర్మ కరుదేరగాంచి స్వారాజ్య
వైభవంబున దేవగణ సహితుండై పీఠంబుడిగ్గి ప్రత్యుత్థానంబు చేయ
యుచానీనుండుగా ఆ దేవగురుకు నిర్జరేశ్వరుని యపార వైభవగర్వంబుచే
నున్న స్థితిని గాంచి తన యింటి కేగెను. కొంతసేపటికా యింద్రుడు తన
గర్వమును తాను తెలిసికొని నేను గొప్ప పొరబాటు చేసితిని. నాకు
సమస్త కాలములయందు సుఖశ్రేయజయాదు లొనగూర్చుచున్న గురుని
నేల తిరస్కరించితిని. పరమేశ్వరు డిచ్చిన యధికారముచే మహోన్నత
సింహాసనాధిపత్యము వహించిన నీవు ఇతరులను తక్కువగా చూడవలెనే
కాని వారికెలోటడిగి పాడవు కావగదు సుమా? అని యెన్నియో సారులు
నాకు బోధించి నాచే యిట్టి దుష్కార్యము చేయించిన దేవతల నేమని
వలయును? పేరి మాటయి నమ్మి ప్రపర్తించువారు నల్లరాతి తెప్పనీటిలో
మునిగిపోయినట్లు చెడిపోదురుసుమా! అనుకొని దేవతలను గూర్చి మన
యాచార్యుండెటువేగెనో కనుపడుటలేదు. ఇప్పుడు మనము శత్రువులచేత

ఓడింపబడి దిక్కు-లేనివారలమైతిమికదా! మనమందరము కూడి బ్రహ్మ దేవుని చెంతకేగి మన కష్టములను విన్నవించుకొని యా మహనీయుని యాజ్ఞానువర్తులమై యుందుమని యా దేవగణముతో గూడి బ్రహ్మ లోకమునకేగి యా లోకేశ్వరునితో వారి కష్టములనెల్ల చెప్పుకొని పోయిన ఆధిపత్య స్థానమెటుల స్వీకరింప దగుదుమని ఆలోచించిరి. బ్రహ్మ వారి పలుకుల నాలించి ఓ యింద్రా! నీవు నీకు విరోధులైన దానవులు. వారి గురువును తిరస్కరించకుండా భక్తిశ్రద్ధలతో వారు చెప్పినట్లు నడచుచు దిగ్విజయమును, సుఖమును, గౌరవమును పొందగలిగి యుంటిరి గదా! నీవు అటులగాక వ్యతిరేక ప్రవర్తన కలవాడవై దుష్ఫలములను ఎడతెగని విచారమును కలిగియుంటిమి. ఇప్పటికైనను తెలివి తెచ్చు కొని గురుభక్తి కార్యదీక్ష కలిగి ప్రవర్తించుచుండుము. అనగా విశ్వరూపా చార్యుని యాశ్రమమునకు జేరి యా మహాతపస్సంపన్ను ప్రార్థింపగా పౌరోహిత్యవృత్తి పాపభూయిష్టమైనది. దాని నిజ్ఞాను లెవ్వరును చేయరు. స్వర్గాధిపతతివయ్య నీవు నన్ను యాచించుటవలన మహోన్నత పదము నుండి యధఃపతితుడవగుటయు, దేవతలు లేనిపోని చాడీలు తప్పుత్రోవలు గల వాక్కులు సమయానుకూలముగా బోధించి నీ కింతటి పరాభవమును గలిగించి యే మాత్రము సహాయము చేయజాలకుంటిరి. కనుక నా శక్తి కొలది నీ సురాధిపత్యమును తప్పక యధాస్థితికి తెచ్చి నిన్ను సంతోష పఱచెదను అని వచ్చి శుక్రమంత్ర ప్రభావముచే యదృశ్యరూపమున మన్న సమస్త సాధనములు ధనరత్నాదులు సంపూర్ణముగ నింద్రుని కిచ్చి సురలందటిని సంతుష్టి పఱచెను, ఇట్టి వెన్నియో మా యధికార ప్రకారము రాజులకు గూడా పట్టాభిషేకము లొనర్చుట మున్నగున వెన్నియో చేసి యుండి నేటికిని శిల్పాచార్యుడు రాజపురోహితుడనియు "ప్రాప్తపంచాంగ భూషణుఁ" అని మంత్రపఠనా సమయమున నతని కుండదగిన యాభరణాది లాంఛనములు కలిగి ప్రకాశించుచుండుట "వాస్తుపూజన సాహిత్యం। స్వయంగృహ్ణాతి సర్వశఃఁ" అను వాక్య ప్రకారము శిల్పాచార్యుడే సమస్త శుభకార్యములు యంత్రాగపూజాస్థుడుగా నుండి లక్షణ యుక్తముగా సమస్త

భూషకాదులు మున్నగునవి చేసి యిచ్చి మానవులకు తేజస్సు నొసంగు చుండుట మీరలెఱింగియు నిట్లు ప్రవర్తించుట హాస్యాస్పదమని నిస్పష్ట ముగా చెప్పుచున్నాను.

11 ప్రశ్న విశ్వబ్రాహ్మణులకు గురుపీఠము లేమైనా గలవా ? ఉన్నచో అయా ధర్మము లేమి ?

ఉత్తరము: శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య కాళహస్తి యతీశ్వరావ తారము ప్రథమాచార్యత్వము కలది. ద్వితీయాచార్య శ్రీ రూఢాచార్య స్వామివారు, తృతీయాచార్య శ్రీ వెంకటాచార్యస్వామి, చతుర్థాచార్య శ్రీ కాలాచార్యస్వామి, పంచమాఆచార్య శ్రీ నృసింహా చార్యస్వామి, షష్టాచార్య శ్రీ పూర్వాచార్యస్వామి, సప్తమాచార్య శ్రీ కృష్ణాచార్యస్వామి అష్టమాచార్య శ్రీ బుధ్వాచార్యస్వామి, నవమా చార్యస్వామి, దశమా చార్యస్వామి గృహస్థాశ్రమమునసుండియే ఆధిపత్యమున నిర్వహించుచున్నారు కాళహస్త్యాచార్య ప్రశస్తితో పురుషోత్తమ గురువుగారుండిరి. వేంకటాచార్య నామస్వామి విఖ్యాతస్వామి. వీరు సరస్వతి, సావిత్రి, గాయత్రి యను మూడు పీఠములకు శ్రీ వీరభోజయాచార్యస్వాములవారును శ్రీ కముపర్తి వరదాచార్యులు గారును, శ్రీ వీపూరి వర వేంకటా చార్యస్వాముల వారును, అధిపతులుగా నుండి వైదిక ధర్మములు లోకమునకు గను పఱచుచు అజేమాద్యష్టసిద్ధులతో ప్రకాశించుచు ప్రపంచమును ధర్మమార్గ మున నడిపించుటకై సంచారములు చేయుచునే యున్నారు. మైసూరు రాష్ట్రమువను చామేష్ణి యను గ్రామమున పంచనంది క్షేత్రమున పాపఘ్నీపీఠాధీశ్వరుడుగా విరాజిల్లుచు దక్షిణదేశమునకు జ్ఞానోపదేశము చేయుచు ప్రకాశించుచున్న శ్రీ ఆదివిరాట్ శ్రీ వీరభోజవసంతరాయాచార్య స్వాములవారి పీఠము గురు పారంపర్యముగ నేటికిని దేదీప్యమానముగానే యున్నది. మఱియు పెద్దతిప్ప సముద్ర సంస్థానమున శ్రీ గాయత్రీ ప్రణవ పీఠాధ్యక్షులును. శ్రీ పాపఘ్ని పంచబ్రహ్మ మఠాధిపతులునుఅగు శ్రీ చింతచిడిపి విశ్వనాథ శ్రీరమణాచార్యస్వాములవారును, ఆంధ్రదేశమున

సంచరించుచు నుండిరి కదా? పూనా ప్రాంతమున అష్టసిద్ధులు పొందిన శ్రీ తుకా బ్రహ్మానందయోగీశ్వరులవారు ఛత్రపతి శివాజీకి శాశ్వత ఛత్ర పతిత్వము నిలుపదలచి నవరత్నములతో నవగ్రహాకర్షణ జపనిష్ఠప్రకార మొక అంగుళీయకమును స్వయముగా నిర్మించి శివాజీ నిండుసభయందు ఉండగా నా యుంగరమును తీసుకొని వెళ్లి శివాజీని చూచి నేనొక యుంగర మును చేసితిని దానిని నీవు ధరించుకొనుమని యిచ్చినంతనే శివాజీ దానిని చూచి అదియేమి అందముగా లేదని తిరిగి యా మహనీయుని చేతి కిచ్చి నంతలో స్వామివారికి మనస్సు విచారము కలిగి యింతటి గొప్పశక్తి గల యుంగరము నెవ్వరికిత్తును ? వారివలన దేశమునకేమి ప్రయోజనము కలుగును? నా ప్రయత్నము నా హృదయమునగల గొప్ప ఆశ వ్యర్థమై నందుకు నేనేమి చేయవలెను. అనుకొని ఆ యుంగరము నేలకేసి కొట్టి నంతలో నవగ్రహరూపములు ఒక్కపెట్టున తళుక్కున మెరసి యా రత్నములతో గూడ మాయమైపోగా వట్టి బంగారపు టుంగరమే మిగులగా సభాసదు లెవ్వరు కన్నులు మూసుకొనిపోగా దిగ్భ్రాంతిచెంది కొంతసేపటికే తెప్పరిల్లుకొనిరి. అప్పుడా శివాజి యెంతయో విచారపడి పాదాక్రాంతుడై స్వామీ! మీ మహిమ తెలియక పామరుడనై చెడిపోతిని. నా యజ్ఞాన మును క్షమించి యిప్పుడు మీ చేతిమీదుగా శ్రీ పార్వతిమహాదేవి విగ్రహ మును తయారుచేసి నా కొనంగినచో నిత్యము నిను ధ్యానించుచు అమ్మ వారిని పూజించుకొనుచుందునని ప్రార్థించినందున అటులే విగ్రహమును సువర్ణములో పోతపోసి యిచ్చి చాలావఱకు నీకు సహాయము జరుగునులే అని స్వామివారనిరట. ఈ పీఠములు కాక శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారు మన ఆంధ్రదేశములో గోపాలుడుగను, శిల్పి బ్రహ్మగను, యోగిగను. దేశసంచారిగను, సామాన్య కుటుంబిగను, వెట్టి వీరయ్యగను, ఇట్లెన్నియో రూపములు చూపి సూర్యునివలె తానొక్కడే సమస్త గురుపీఠములపై శాసనకర్తగా నేనుందునని లోకమునకు భవిష్య త్కాల జ్ఞానమును చెప్పియుండుట, అందలి యొక యక్షరమైన

పారపాటు రాకుండుట, వ్యత్యాసము జరుగకుండుట, ప్రపంచమున నిత్యము ధ్యానరూపమున వారి నామధేయముండుట, యెల్లరకు దెలిసిన విషయమే కదా? ఇంక నెందఱు మహానుభావులు ప్రకాశింతురో మనము చెప్పగలమా ?

12) ప్ర॥ అమరములో చెప్పినవాఱు మీ జాతి కాదంటిరిగదా? బయట కమ్మరి, ఇట్టి జాతులెక్కడివి ?

ఉత్తరము: ఇప్పటికి వెయ్యి సంవత్సరములక్రిందట చోళరాజులకు ఫణీంద్ర పట్టణమను పేరుగల యొక ముఖ్య పట్టణ ముండెడిది. అందు పొలస చోళుడను ఒక రాజుండెను. అచ్చటికి అమరుడు వచ్చి యెటులో రాజస్థాన పండిత స్థానమును సంపాదించ యత్నించుచుండగా రాజుకు సంతాన హీనతా దోషము తనకు చిరకాల చింతగా నుండెడిది. చివరకు తన భార్య గర్భవతియై నప్పటిమండి తనకు గురువుగా నున్న పీఠాధిపతియగు స్వామి వారి నడుగగా నీకు పురుష సంతానరేఖ లేదు సుమా! ఈ వచ్చిన గర్భ మున స్త్రీ సంతానము కలుగును. తద్ద్వారా నీ వంశము రాజ్యాభిషేకము పొందగలుగును. అందుకై విచారపడ నవసరములేదని చెప్పెను. అయినను రాజు మనస్సులో మగబిడ్డకు, ఆడబిడ్డకు భేదమున్నదిగదా ? ఎట్లయినను పురుష సంతానమునకై ఔషధసేవ చేయుదమా ? జపతపాదు లేమైన చేయింతమా? లేక షోడశ మహాదానములలో నేదియైన కల్పోక్తప్రకారము ఆచరించెదమా ? ఇంకొక భార్యయందు పురుష సంతానము కలిగినను పట్టాభిషేకార్హతకు సందేహము కలదేమో ? గురువుగారి మాటలలో ఇంకొక కానుపులోనైన పురుష సంతానమున్నట్లు మనము వినియుండలేదుగదా ? అని నానావిధములుగ ఆలోచించుచుండెను. ఇట్లు కొంతకాలము గడచినది. అప్పటికి తనభార్యకు ఆసవమాసము వచ్చినది. స్త్రీలు కూడ కొందరు పరిశీలించుచు పురుషపిండమునకు స్త్రీపిండమునకుగల భేదములను పరిశీలిం చుము ఆడుబిడ్డయే యగునని చుండిరి. ఈ సమయమును కనిపెట్టి అమరుడు తనంతట తానేవచ్చి రాజసభయందు కొంత ప్రసంగము జరిపి, రాజపరేణ్యా

మన పట్టణములో మీ సంతానమును గురించి వాదుకలు జరుగుచుండుట నేనుకూడ వింటూనే యున్నానుకాని, నిన్నటి దినమున ఒక మహానుభావుడు మన మంచినీళ్ళ బావియొద్ద గూర్చుండి చాలమందికి చేతులుచూచి జాతక ములు చెప్పుట, కొందరికి ప్రశ్నలు చెప్పుట, నేను చూచుచునే యున్నాను. నేవా మహనీయునికి నమస్కారముచేసి స్వామీ! మారాజుగారి కేసంతా నము కలుగునో ? సెలవీయుడని నంతలో ఆయన నావంకజూచి, పురుష సంతానము కలుగునుగాని వెంటనే బాలారిష్ట దోషము తగిలి జీవించుట దుర్లభమనెను. నేసటులే సమస్కరించుచు స్వామీ ! ఆ దోషమునకు పరి హారము చెప్పితిరేని మీరెట్లా చరించుడని సెలవిచ్చెదరో ఆ ప్రకారము చేయగలమని అట్లే నిలిచియుండగా అంతపని మీ రాజు చేయగలడా ? అనెను. మాకు సాధ్యమైనంతవఱకు చేయుదుము సెలవియ్యండి అంటిని అయితే మీ పట్టణమున నుత్తరపు వైపున చెఱువు త్రవ్వించి సమారాధన మొనర్చిన యెడల ఆ దోషము పరిహారమై శిశువు జీవించునుకాని తల్లి యా బిడ్డను చూడరాదు అనెను. నేను స్వామీ! తల్లి చూడకుండ బిడ్డను కనుట యెట్లు తటస్థించును అనినంతలో ఆ మహనీయుడు ఇంతమాత్రము మీకు తెలియదా? తల్లికి గంతగట్టి చుట్టుపట్లనున్న వారందఱు చక్కగా అన్నిపనులు చేయుచుందురుగదా? అనుచు ఆయన వెంటనే యెచ్చటికో వెళ్లెను. నేను ఇంకను మాట్లాడుదమనుకొంటిని గాని నాకు ఆయన వెంటనే యెచ్చటికో వెళ్లెను. నేను ఇంకను మాటలాలకించిన రాజు మనము చెఱువు త్రవ్వించలేమా? అని అమరునితో ననెను. ఏలినవారి యిష్టము అంటూ రాజుగారి ముఖ్య స్నేహితునికంటెను ముఖ్య బంధువునికంటెను. అభిమాన గౌరవములను పొందెను. రాజాజ్ఞతో చెఱువు త్రవ్వించుచు అందలి మేస్త్రితో ఒక విషయము చెప్పెను. రాజు భార్య ప్రసవించిన సమయమున మీలో ప్రసవించినవారి మగబిడ్డను మా కిచ్చి రాజుగారి అమ్మాయిని మీకిచ్చి. నీవు కోరినంత ధనమిచ్చెదను. అని ఆ మేస్త్రిని నిర్ణయించుకొని మంత్రసానిని కూడ తన కట్టడిలో నుంచుకొని చెఱువు

పూర్తిచేయుట లోపలనే రాజు భార్య ప్రసవము, ఒడ్డెవారిలో ఒక స్త్రీ ప్రసవము పురుష సంతానము కలిగి. రాజగృహమునుండి ఒడ్డెముతాలోకి రాజపుత్రి, ఒడ్డెముతాలోనుండి మగపిల్లవాడు చేరి యెవ్వరికిని తెలియ కుండా రాజుగారికి మగపిల్లవాడు పుట్టినట్లు పట్టణమెల్ల సంతోషముగా అలంకారములు చేయించిరి. ఒడ్డెవారును రాజపుత్రి మన యింటికి వస్తూ లక్ష్మీదేవిని మన ముతాలోకి తీసుకువచ్చిన దనుకొనుచు నిండుగా వైభవము జరుపుకొని యానందించిరి. అప్పటినుండి అమరుని మాటయందు రాజుకు గౌరవము కలిగియుండెను. జాతకర్మ సమయమునకు రాజగురువు నాకు కొంచెము అనారోగ్యముగా నున్నది. సమయానుకూలముగ జాతకర్మ సంతోషముగా జరిపించుచుండుడని రాజుగారికి చెప్పెను. మా గురువుగారు రాలేదని అనుచునితో రాజు చెప్పగా ఆయన చాలా గొప్పవాడు కనుక తన శాస్త్రము ప్రకారము స్త్రీ సంతానము కలుగక పోయినందున కొంచెము లజ్జగా నుండి యిట్లు రాకుండియుంటవచ్చుననెను. తరువాత అన్నప్రాశన చూడాకర్మకర్ణవేధలు జరిగినవి. రాజుగారికి మహామేరువును చూడవలెనని కోరిక కలుగగా అమరుడు అది నాకు బాగుగా తెలియదు. మీ గురువుగారి వల్ల తెలిసికొనుచమనగా రాజుగారు గురువుగారితో ప్రస్తావించిరి. ఆ మేరువుయొక్క విశేషములు అచటికి పోవుటకు వచ్చుటకు తగిన సామాగ్రి లక్షణములు. ప్రయాణారంభమునుండి తిరిగి గృహమునకు చేరునప్పటి కగు కాల నిర్ణయము మున్నగునవి యెల్ల తెలిసికొనియెను. రాజుగారు తనకు కుమారునకు పట్టము గట్టి తీర్థయాత్రసేయ నుద్దేశించి గురువుగారి సమ్మతిగా ఇది నీకు అంత్యదశగానున్నది. రాజ్యభంగము, ప్రాణభీతియు కలుగనున్నట్లు నాకు తోచుచున్నది అనెను. ఈ గురువుగారి మాటలు అమరుడుకూడ వినియుండెను గాని గురువుగారు తన స్థానమునకు వెళ్లిన తరువాత నిట్లు చెప్పెను. ఆయన చాలా పెద్దవాడు. తన మాట నెగ్గక పోయెనే అను పట్టుదలతో మాట్లాడుటయే కాని యేమియు లేదనెను. ఇట్లు ప్రయాణము నిర్ణయించిరి. రాజపుత్రునకు కిరీటము కావలెనని కోరి

నంతలో శిల్పాచార్యుడు కిరీటముచేసి యిచ్చెను, గాని ఆశీర్వచనము చేయ లేదు. వారు మహా మేరువును చూచుటకు చతుర్దశ మనువులవలె పదునలువురు ప్రయాణమై వెళ్లిరి. పట్టాభిషేకమయిన మరునాడే ఆ ఒడ్డివారి పిల్లవానికి కర్పకుడను నామధేయమును, అమరుడే నిర్ణయించినాడు కనుక శిల్పులు మాత్రము ఒడియ చోళరాజు అనిరి. అమరుడా మాటలను విని రాజా! మనకు పూర్ణశత్రువులు, మీ గురువంశమే అనగా వారు నాకేమి చేసినారనెను. పూర్వము మీ తండ్రికి పురుష సంతానప్రాప్తి లేకపోగా మన దేశము ఇతర రాజులకు చిక్కి మనము అష్టకష్టాల పాలౌదుమని యెంచి నా తెలివి ప్రకారము ఒడ్డివారి ముఠాలో ప్రసవించిన మగపిల్లవాడవైన నిన్ను తీసుకొనివచ్చి రాజ గృహములో నుంచి, రాజభవనములో జన్మించిన ఆడుబిడ్డను ఒడ్డివారి ముఠాలోకి చేర్చి యీ కథ యెవ్వరికిని తెలియనీక అనగా మీ తండ్రికి తల్లికిగూడ తెలియనీక నీకు పట్టాభిషేకము చేయించితిని. వారు ఒడ్డెరాజు ఒడ్డెరాజు అంటూ యున్నారు. అంతేగాక నీ కిరీటమున చుట్ట దానిపై తట్ట, ఆ తట్టమీద మట్టిపెళ్లలు, ముందువైపున చెలుగుడు పాఱ, దాని మధ్య గడ్డపాఱ ఇట్లు లోకమున కెఱుకపరచినారు. అందువల్ల వారు మనకు విరోధులు అని వచించెను. కర్పకుడను నామము ధరించిన ఆ ఒడ్డెరాజు మన శత్రుపులను మనమేమి చేయవలెను? అని సలహా కోరెను. అట్టి జాతిని నిర్మూలనముచేయుటయే మన పని. అని అమరుడు నిర్ణయించెను.

అమరుడు తానే రాజుగా నిలబడి విశ్వబ్రాహ్మణులను చంపించ నారంభించె - కర్పకుడను రాజు మాత్రము బాల్యావస్థలో నున్నవాడే కనుక మంత్రి యిష్టప్రకారము నడువవలసి వచ్చెను. అట్టి సమయములో దూరదేశములకు బోయినవారును సమీప గ్రామాదులనుండి మాఱు వేషములతో దిరుగుచు మాఱుపేరులు పెట్టుకొని యీ దుర్భర కాలములో యెవ్వరే విధముగా కష్టము లనుభవించిరో? ఎందఱు మరణించిరో?

మనము చెప్పవలయును. ఎట్లా అయితే నేమి విశ్వబ్రాహ్మణజాతి మాత్రము ఫణీంద్ర పట్టణములో నొక్కరును లేక యుండుటచే వీరు చేయునట్టి పంచ వృత్తులు నశించుట తోడనే వ్యవసాయమున కుపయోగించు సాధనములు గాని, గృహ నిర్మాణమునకు సాధనములు గాని ఒకటి యననేల సర్వము నశించి పాడిపంటలు, వ్యాపారములు, నానావిధ జీవనములకు ఆధారములు లేక దేశమునకు కరువు కలిగి జనులెల్లరు దేశములకు పోవుదురా? అనునంతటి దుర్భరస్థితి పట్టణమునకు కలిగినది.

వారు మేరు పర్వతమునకు వెళ్లి అచ్చటగల విశేషములనెల్ల చూచి యానందించి తిరిగి పట్టణమునకు వచ్చునప్పటికి సుమారు 7-8 సంవత్స రములు పట్టియుండవచ్చును, వారు తిరిగి వచ్చుచుండగా నచ్చటచ్చట ఫణేంద్ర పట్టణ నాశమునుగూర్చియు, ప్రజారిష్టములను గూర్చియు, రాజ వంశ చరిత్రలో గలిగిన హీనతను గుఱించియు, వినుచు పాలన చోళుడు చిన్న గురుపుత్రుడితో నిట్లనెను, స్వామీ! ఎన్నియో తరముల నుండి మీరు లోకకళ్యాణముగా గురుపీఠమున నుండి మీ యాచార్యత్వముతో లోకమును జ్ఞానమార్గమున నడిపించుచు నిత్యకళ్యాణము పచ్చని తోరణముగా ప్రకాశించునట్లు దినదినాభివృద్ధిగ దయా ధర్మసత్యములతో లోకమును కాపాడుచుంటిరి అని తెలిసియు, దుర్మార్గుడైన అమరుని నమ్మి నాకును నా దేశమునకును ధరించరాని ప్రళయమును తెచ్చుకొంటిని. అప్పుడప్పుడు మీరు చెప్పుచున్న సదాక్యములను గూడ వినజాలక పోతిని. ఇప్పుడు నాకు రక్షకులు నీ కంటే ఎవ్వరును లేరు. తగిన యాలోచనతో మన స్థానమునకు మనము చేరవలెను గదా? ఇంత విపరీతముగా గస్పట్టుచున్న అగ్నిగుండమువంటి యిచ్చోటికెట్లు వెళ్లగలము? నేనొక్కడనే పోయినను కొంపవానకు చేలనుకొందునుగాని నా వంశమునకు హీనత్వము తెచ్చుట మాకు గురుపీఠముగా నున్న మీ వంశమంతయు సహించుట, నా పరి పాలనములో నున్న జనులెల్లరును ఇట్టి ఘోరాపదతో నిత్యము దుఃఖించు చుండుట, చుట్టుపట్లనున్న రాజులెల్ల ననొక్క హీనజనునిగా నెన్నుకొనుట.

ఇవి అన్నియును సహింపజాలకున్నను మనము దేవక్షేత్రమగు మహా మేరువును చూచిన పుణ్యఫలమే మనకు తోడు గాకుండునా? అని నేను ఆత్మశుద్ధిగా నిన్నే నమ్మియున్నాను. అనగా గురువుగారిట్లనిరి. మనము వీధినాటకములను కల్పించి ఆయా గ్రామములలో వినోదములను కలిగించుచు మన యథార్థరూప మెవ్వరికిని తెలియనీక ప్రవర్తించు చుండ వలెను. అందులో రామాయణము, చోళరాజు చరిత్ర, అను నాటకములను ప్రదర్శనములు ఊరూర నెల్లరకు తెలియజేయుచు పోవుదము, తరువాత నేనే సమస్త కార్యములు చక్కగా నెఱవేర్తును, భయపడవద్దని చెప్పి నాటకములను గ్రామమధ్య ప్రదేశములయందు చూపుచు ఒక్కొక్కయూరు, మెల్లమెల్లగా నడుచుచు మేము భాగవతులము అని చెప్పుకొనుచు పట్టణ సమీపములో నున్న యొక గ్రామములో రామ నాటకమును ప్రదర్శించిరి. దానిని చూచి చుట్టుపట్ల గ్రామములవారు కూడ సంతోషించుచు మా పూరిలో నాటకము వేయించుదుము, అనుకొనుచుండగా ఫణీంద్ర పట్టణ ప్రభువుగానున్న కర్ణకుడును, మంత్రిగానున్న అమరుడును ఈ భాగవతులను మా గ్రామము రమ్మని కోరిరి. అటులే వచ్చెదమని యా పట్టణములో రామనాటకమును ప్రదర్శించి యెల్లరను సంతోషపఱిచిరి. చోళరాజు మనవాడే కదా? ఆ నాటకమును మనము వేయింతము అని యా భాగవతులను పిలిచి రామనాటకము బాగుగానేయున్నది. చోళరాజు నాటకమును వేయుడు, అనగా ఆ భాగవతులు అయ్యా! రామనాటకము చాల కాలము నాటిది. కనుక ప్రజలను మెప్పించగలిగితిమి. చోళరాజును చూచిన వారున్నారు కదా' అట్టి సమయములో అందరిని మెప్పించుటకు రాజుగారి దుస్తులు, ఆయుధములు పగ్గెరాలు చక్కగానుండవలెను. గనుక కానేపు మా యొద్దనుంచే చాలును. అనగా అటులనే యిచ్చెదమని వారొసంగిరి. చోళరాజు నాటకము మొదలుపెట్టి రాజుగారి సంతాన కథ జరిగిన కుట్ర యెంతమాత్రము తప్పకుండ గ్రామస్థులకు తెలియునట్లు ఆడు చుంటిరి. మహామేరువు నుండి గురువుగారితో కలసి చోళరాజు రావడము,

కర్పకుని తలతెగగొట్టడము, ఆప్పుడు పౌరులందఱు వారి కష్టనిష్టురములు, తీరని దుఃఖములు చెప్పకొనుట, తరువాత అమరుని కట్టివేసి చిత్రవధ చేయుట, మొదలగు విషయములు జరుగుటచే కొందఱు శిల్పవృత్తులతోను మఱికొందఱు వ్యవసాయపు కూలీలుగను, ఎట్లెట్లో బాధలు పడిరని మన మూహించవలెను, కాని అట్టివారితో విశ్వబ్రాహ్మణులకు సంబంధ ముండదు. బయట కమ్మరి మొదలగు నామములతో ఇతర కులస్థులు అనగా తురకలు మొదలగువారు కూడ కొన్ని వృత్తులతో జీవించుచుందురు. ఈ కథ ధీరజన మనోవిరాజితమను గ్రంథమునను, పరిమళ చోళచరిత్రము అను గ్రంథమునను వ్రాయబడియున్నది.

13 ప్ర॥ బ్రాహ్మణులకు విహితములైన యజనాది షట్కర్మములలో మనుస్మృతియందు "త్రీణికర్మాణి జీవికాఃఅని చెప్పబడినదికదాఃపౌరుషేయులను బ్రాహ్మణు లదేఁపకార ముండకపోవుటకు కారణమేమి?

ఉత్తరము : ఆదిపురుషుడగు విశ్వకర్మ మాకు పంచవృత్తులవల్ల జీవనమును, షట్కర్మాద్యధికారములును,

శ్లో॥ శమోదమస్తప శ్శౌచం క్షాంతిరార్జన మేవచ ।
జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మం కర్మస్వభావజమ్ ॥

అని ఆర్షేయ బ్రాహ్మణులకంటె పదికర్మ లధికముగా చూపుచు దేవా లయాది నిర్మాణములు. కామ్యకర్మలగు యజ్ఞాదులు మనుష్య జీవనాధారమును లగు వస్తువాహనాదులు, సర్వజనోపకారములగు వాపీకూపతటాకాదులు, తేజస్వీత్వమునకు సువర్ణరత్నాస్వీకాభరణాదులును, సుఖజీవనార్థం గృహా రామాదులను రచించి లోకోపకారములతో ప్రకాశించు చుండుడని హితోప దేశమొనర్చి—

శ్లో॥ పరోపకారాయ వహంతి నద్యఃపరోపకారాయ ఫలంతి వృక్షాఃపరోపకారాయ చరంతిచావఃపరోపకారార్థ మిదం శరీరమ్ ॥

అని యిట్లు ద్విజత్వము కంటె ఋషిత్వమునుగూడా యిచ్చియున్నాడు.

యజుర్వేద కాం: (3-1-9)

శ్రుతిః ॥ అంగిరస ఇమే సత్రమా సతేతేసు వర్గం లోకం। సప్రజానంతి తేభ్య ఇదం బ్రాహ్మణం బ్రూహి ॥ భాష్యం ॥

అంగిరో నామకా ఇమేమహర్షయః। సత్రమను తిష్ఠంతి తేతుస్వర్గప్రాప్తి సాధనానాంనాధానే దిష్టనామక శస్త్రాదీ నామపరిజ్ఞానాత్స్వర్గం నజానంత్య తస్తేభ్య ఇదం త్వయాధీనం శస్త్రాది ప్రతిపాదకం బ్రాహ్మణం బ్రూహి॥

అంగిరులను ఈ ఋషులు సత్రయాగమొనర్చిరి. వారల స్వర్గ ప్రాప్తికి సాధనములయిన నాధానేదిష్టములను పేరుగల శస్త్రాదుల యొక్క శిల్పములను తెలిసికొనక పోవుటవలన స్వర్గమును తెలిసికొనక పోయిరి. అందుచే వారికొఱకే నీచేచదువబడిన శస్త్రాదిశిల్పప్రతిపాదకమగు బ్రాహ్మణమును చెప్పుము. అను ఈ శ్రుత్యర్థముచే శస్త్రములు మున్నగు శిల్ప ప్రతిపాదకమగు విజ్ఞానము స్వర్గజ్ఞానము ననుసంధించునని తెలియదగును.

ఋగ్వేదము (1-42-7)

శ్రుతి॥ అస్మా ఇదుస్తోమం సంహినోమిరథం నతష్టేనతత్సినాయ। గిరశ్చ

నిర్వాహనేను వృక్తేంద్రాయ విశ్వమిన్వం మేధిరాయ॥ భాష్యం॥ స్తోతృభిః ప్రేషితాని స్తోత్రాని। రథవదింద్ర మానయంతి। అతఃకారకాప్రధేచ్ఛాకుర్వతేరథకారో రథంకరోతి. తద్వదహమింద్రాయైన సత్వన్యదేవాయ స్తోత్రం। రచయామి యత్స్తోత్రం రథవత్ సువృక్తి సు సంస్కృతమితి ॥

స్తుతి చేయు వారలచే పంపబడిన స్తోత్రములు రథమువలె నింద్రుని తెచ్చుచున్నవి. ఈ కారణము వలన రథమందిశ్చచే రథకారుడు రథమును చేయుచున్నాడు. అటులనే నేను ఇంద్రుని కొఱకే (ఇతర

దేవతల కొఱకు గాదు) స్తోత్రమును రచియించుచున్నాను. నా స్తోత్రము రథమువలె చక్కగా నడుచునదియు, చక్కగా సంస్కరించినదియు, అగును. అని యిటుల నుడువబడి యుండుటచే మంత్రకర్త తాను మంత్రమును రచియించుటలో రథమువలె ఋజువుగా నడుచునదియు చక్కగా పరిశుద్ధి చేయబడినదియు, అని చెప్పుటవలన మంత్రరచనా స్తోత్రము కంటె రథమెక్కువ పావనమైనదిగను, మంత్రరచయిత కంటె రథకారు డధిక పవిత్రత నొంది యుండువాడనియు, తెలియక మానదు.

స్కందపురాణ ప్రతిష్టాఖండములో

శ్లో॥ శిల్పినాందేవ కర్తృత్వం వంశ్యానాం విశ్వకర్మణః।
అహం విశ్వస్య కర్తాచ కర్తారోమమ శిల్పినః ॥ (1)
శిల్పి గర్భాణి లింగాని లింగగర్భాశ్చ శిల్పినః।
శిల్పిరూపంతు మద్రూపం నభేదః శ్రుణు పార్వతి ॥ (2)

ఈశ్వరుడు పార్వతితో ఇట్లు చెప్పెను. ఓ పార్వతీ! విశ్వకర్మ బ్రహ్మవంశస్థులగు శిల్పులకు దేవతల రచించుట నియమిత మయ్యెను. నే సంజ్ఞను చేయువాడను, ఆ దేవశిల్పులు నన్ను చేయువారలు. నా గర్భము నందు వారలవతరించిరి. వారి గర్భమునందు నే నవతరించుచున్నాను. అందుచే నాకును వారికిని భేదము లేదు. అని చెప్పబడియున్నది. అందువలన సామాన్య బ్రాహ్మణునికంటె శిల్పాచార్యునకు శతగుణ ధర్మములను చెప్పియున్నారు, అందువలననే

శ్లో॥ శూద్రకోటి సహస్రాణా మేకవిప్ర ప్రతిష్ఠితం।
విప్రకోటి సహస్రాణా మేకశిల్పి ప్రతిష్ఠితమే ॥

అవి ధర్మశాస్త్రములు, పురాణములు, నానాక్షేత్రమహత్తులు, నానా మహత్తర చిత్ర విచిత్ర శిల్పములు ఋజువుపఱచు చున్నవి.

14) ప్ర॥ ఆత్రేయ బ్రాహ్మణులు అగ్నిష్టోమాది కర్మలు చేయునప్పుడు విశ్వకర్మ వంశజులైన రథకార బ్రాహ్మణులను పూజించవలసినట్లు శ్రుత్యాదుల యందెచ్చటనైనా కలదా ?

ఉత్తరము :- యజ్ఞమునందలి యిష్టకోపధానమున

శ్రుతి ॥ విశ్వకర్మ ఋషిః, ప్రజాపతి గృహీతయా త్వయా వాచం గృష్ణామి ప్రజాభ్యః ॥ అనియును

శ్రుతి ॥ విశ్వకర్మా ద్విశాంపతిస్సనః పశూన్పాతు తస్మైనమః। ప్రజాపతీ రుద్రో వరుణోఒగ్నిర్ద్విశాంపతిః సనః పశూన్ పాతు సోఒస్మాన్ పాతు తస్మైనమః। ఏతావై దేవతా ఏతేషాం పశూనా మధిపతి యస్తా భ్యోవా ఏషలవృశ్చతే యత్పశుశీర్షాణ్యు పదధాతి। హిరణ్యేష్టకా ఉపద ధాత్యేతాభ్య ఏషదేవతాభ్యో నమస్కరోతి ॥ (యజుః, కాం. 5 ప్ర 5 అను 5 - మం. 1.) మఱియు తైత్తిరీయ పంచబ్రహ్మోపనిషత్ ॥ యస్మాద్ విశ్వగ్ం సమస్తం క్రియతే। స, మాం, పాతు - విశ్వస్రష్టా, విశ్వభర్తా, విశ్వశాంతికః। జీవాతాభువనానాం. సిద్ధానాం, కిన్నరాణాం, యఃపురాణశ్చ, జీమూతవర్షకః త్రాతానుమాతా, పురుషఃపరః విరాడిశ్వకర్మా, స్వరాడ్విశ్వ కర్మా, సగ్ంరాడ్విశ్వకర్మా, బ్రహ్మవిష్ణురుద్ర శతముఖాదయో దేవా జాయంతే। విశ్వేదేవావసవః పితరోగంధర్వాఇమే సర్వేలోకాశ్చేతి, విశ్వ కర్మణఃి వ్యోఃహ్నోమారుతః। మారుతాద్వైశ్వానరః, వైశ్వానరాజ్జలం, జలాద్భూమిః, భూమ్యాఔషధయః, ఔషధీభ్యోబీజాని, బీజేభ్యోఒఖిల సస్యాని, సస్యోద్భవంధాన్యం, ధాన్యేభ్యోఒన్నం భవతి, అన్నాదేవరసః। తద్రసేన జంతూనాగ్ం సర్వేషాగ్ంరేతః శుక్లశోణితరూపమేవాహ, తస్మా త్పిండాస్సముత్పన్నాఃి, సముత్పన్నాని స్థావరజంగమ రూపాణి। జాతాన్యనే కాని పిండబ్రహ్మండాని, ఇతి విశ్వకర్మణాభూతాని, విశ్వకర్మణావృద్ధాని, తేనైవాహ్రపతిష్టితాని పంచముఖేభ్యః పంచశీర్షస్యాస్యమనుః ప్రథమః,

యౌద్వితీయః తృష్టాతృతీయః. శిల్పిచతుర్థః. విశ్వజ్ఞః పంచమ ఇతిసవై వారోఽవిధీయతే, సానఃసనాతనోఽహభూనః, ప్రత్నః సువర్ణ శ్చేత్యేతేచ సద్వేగోత్రపురాణాః। ప్రాకృతేష్వాద్యాద్యా ఈశ్వరో విశ్వకర్తా ఆహుఃకశ్యపోఽత్రిస్తాష్ట్యాగ్ం సూర్యచంద్రాదయో జాయంతేగనాద్యాః కుంభిసూత్రాః, స్థలడాజఙా కీటకశ్చమర్షిథాః, ప్రకృతయః ప్రజాతావేదవిద్యాఃసాంఖ్యాదయోఽపి, కర్మజ్ఞానబోధికాః, నిగమాగమాశ్చ, సర్వం విశ్వం నిర్మితం సవిశ్వకర్మా పరబ్రహ్మేత్యుపనిషత్ అను ఏతదుపనిషత్ పఠేత్ ప్రాతరాది సమయే స సర్వపాపైః పరిముచ్యతే, తద్వివం విశ్వకర్మా కారణం పంచబ్రహ్మాధిగచ్ఛతి ॥

అంతయేల పండిత హాకమి చంద్రసూనుడగు రామచంద్ర పండితుడు రచించిన వాస్తుప్రతిష్టా సంగ్రహమను గ్రంథములో మొట్టమొదటనే యజ్ఞశాల నిర్మించుటకు కొలతలు పెట్టుటకుముందు, అంగుళ నిర్మాణ కర్తారం సూత్రధారం విశ్వకర్మాణం పూజయేత్" అని విశ్వకర్మ బ్రాహ్మణుని పూజించి యటుపిమ్మట గణాధిపతిని పూజించియున్నాడు అట్టి మహా పండితులక కె మనకు తెలియునని యనుకొనుటన్యాయమా ?

శ్లో॥ యజ్ఞకర్మణి యేవ్యగాఃి పూరుషాఃి శిల్పినస్తథా। తేషామపి విశేషేణ పూజాకార్యా యథాక్రమమ్ ॥ అని రామాయణముసందే చెప్పబడియుండెను.

15) ప్ర॥ మీరు దేవాలయములలో దేవతా ప్రతిష్ఠలు చేసేవారుగదా ? ఆలయములలోకి మీ వర్ణస్థులు వెళ్ళి అభిషేకాదులు చేయకపోవుటకు కారణమును, ఇతర వర్ణస్థులు మీకు ప్రొక్కకపోవుటకు కారణమును చెప్పవలసినది.

ఉత్తరము :- శిల్పశాస్త్రే దేవతా నిర్మాణ ప్రకరణే ॥ శ్లో॥ అనంతవేద నామాని అష్టకం శిల్పశాస్త్రయోఃి వాస్తుద్వాదశ నామాని శాస్త్రం షట్కంచ నామకమ్ ॥ అష్టాదశ పురాణాని। అష్టవింశతిభాగమాఃి పంచసూత్రీ ప్రమాణేన నిర్మితాఃి విశ్వకర్మణఃి ॥ వేదములు, శాస్త్రములు, ఆగమములు

పురాణములు, మొదలయిన వన్నియును విశ్వకర్మ ప్రోక్తములయి యున్నవి. మయమతాగమముయొక్క ప్రమాణము శ్లో॥ మానసారంతు గార్గేయం దీప్తంమారీచ మత్రియం వైఖాన స్సర్వశా స్త్రేషు సారంమయ మతాగమమ్ ॥ ఈ మొదలైనవి సూత్రగ్రంథములును, మయమతాగమ గ్రంథమునకు ముఖ్యములై యున్నవి. ఈ విశ్వకర్మయొక్క సంతతీ యులు. ఉపనయనము మొదలుకొని దేవనిర్మాణాది వృత్తులు, వేదా భ్యాసము లోకకర్మ వృత్తులు, గురువుల వలన నేర్చుకొనేకర్మలలో ప్రద క్షిణ మంత్రముయొక్క సూత్రము ॥ ప్రాణానాయమ్య । సంకల్ప్య ॥ గోత్రస్య - నామధేయస్య- (గృహస్థుడైనచో మమధర్మపత్నీ సమేతస్య) క్షేమస్థైర్య విజయాయురోగ్యై శ్వర్యాభివృద్ధ్యర్థం. ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషఫలావాప్త్యర్థం, బ్రహ్మాదిత్రయస్త్రింశత్కోటి దేవతా ఉత్పత్యధికార సిద్ధ్యర్థ్యం, శంకుస్థాపన, గర్భాలయ, ముకనాసి, కాంతరాళ, మధ్యరంగమహాధిష్ఠాన మండప, ముఖమండప, ఆర్థమండప, యాగ మండప, యానమండప, సభామండప, నృత్యమండప, కళ్యాణమండప, కోట, దుర్గ, గోపుర, ప్రాకారాది సమస్తమండప, అంకురారోపణ, జలాధి వాస, పంచగవ్యాధివాస, క్షీరాధివాస, ధాన్యాధివాస, వాస్తుహోమ, బలి శాంతిహోమ, మూర్తిహోమ, అంగవైకల్య దేహశుద్ధి, గర్భవిన్యాస, రత్నస్థాపన, పీఠారోహణాష్టబంధన, పంచసూక్తాభిషేక, ధ్యాన, నేత్రోన్మీ లన, మంత్రపుష్పాది కలశస్థాపన భేరీమృదంగ పటహధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠాపన, వివాహోత్సవ, వసంతోత్సవాదిసిద్ధ్యర్థం, అని శిల్పా చార్యులు సంకల్పములు యావత్తు చేయవలసినవాడై యున్నది. మయ మతాగమే, శిల్పశా స్త్రే, శ్లో॥ అంకురార్పణ పూర్వంతు । జలవాసం ద్వితీయకం। తృతీయం పంచగవ్యంచ। క్షీరవాసం చతుర్థకమ్॥ పంచమం వాస్తుహోమంచ, బలిహోమంచషష్ఠకం। సప్తమంమూర్తిహోమంచ। అష్ట మందేహశుద్ధిభిః ॥ నవమంగర్భవిన్యాసం। దశమంరత్నవిన్యసేత్। ఏకా దశంతునయసం। ద్వాదశంచాష్టబంధనం ॥ అభిషేకంత్ర యోదశం। ధ్యానమే

పంచతుర్దశమ్ము పంచదశం నేత్రమోక్షం। మంత్రపుష్పంతు షోడశం ॥ ఏతే షోడశవాసంచ। కర్తవ్యం శిల్పికోత్తమైః। యథాదాతృ నమస్కారం। ఆశీర్వాదంచ శిల్పినః ॥ అని చెప్పబడియున్నది కనుక ఈ మొదలయిన షోడశవాసములచేత విగ్రహములకు అంకురారోపణ మొదలుకొని దృష్టి మొదలయిన కళాప్రతిష్ఠవరకు శిల్పాచార్యులు చేయవలసినది. ధర్మకర్త శిల్పాచార్యుని తరువాత దేవతలకు నమస్కారములుచేసి ఆశీర్వాదమును పొందవలసియున్నది. వృషోత్సర్జనమునకు గణపతిపూజ, మన్యుకర్మ హోమమును, మంటపారాధన, యూపప్రతిష్ఠ కాలమందు వాస్తుపూజయును, విశ్వబ్రాహ్మణులకు వస్త్రాభరణాదులిచ్చిన తరువాత యజమాని నాశీర్వదించి పిమ్మట వృషభమునకు ముద్రవేయవలయును, ఇది విధియై యున్నది. శిల్పశాస్త్రే.

శ్లో॥ మాతా శిల్పీ పితాశాస్త్రం, అరూపం రూపమానసం।
యథా పిండోద్భవస్తైవ తథా పుత్రవిధి క్రమాత్ ॥
సరస్వతీ విలాస సామగ్రీంచే।

శ్లో॥ శిలామృణ్మాయ చారూణాం ప్రతిమానాం విశేషతః।
కర్మాతా ప్రథమం పూజ్యః। ఆచార్యస్తుతథాపరే ॥
పటానాం తంతుకార్యత్వం కారణత్వం విశేషతః।
నిమిత్తం కారణంచేతి। ప్రాధాన్యం విశ్వకర్మణః ॥
సదాదాసో యథాపూజ్యో। ఆచార్యస్తు యథాభవేత్।
సదాపూజ్యస్తు కర్తాచ। సర్వస్మృతిషు సమ్మతమ్ ॥

తా॥ విగ్రహములకు శిల్పకారుడు తల్లియనియును, శాస్త్రము తండ్రి యనియును రూపములేని దారుపాషాణాదులు లోహాదులకు రూపములను కల్పించి వానికి ప్రాణ ప్రతిష్ఠ, షోడశ కళాన్యాసములు చేయవలసిన విధియైయున్నది, అందు ప్రాణప్రతిష్ఠ మంత్రము. ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణ మిహనోధేహి భోగంజ్యోక్పశ్యేమ సూర్యముచ్చ

రంత మనుమతే మృడ్ధ్యానస్యాస్తి. అమృత్వం వైపార్శ్వికా అమృతమూపః. ప్రాణానేవ యథాస్థానము పహ్వాయత్తే ॥ అస్త్ర మంత్రముచేత ప్రాణప్రతిష్ట చేయవలసిన దనియును తదనంతర్యం నమక చమక పురుష సూక్తములచేత అభిషేకము చేయవలసిసదన్నియున్ను. భస్మగంధాక్షత పుష్పధూప దీప నైవేద్య తాంబూల మంత్రపుష్పాది షోడశోపచారములు శిల్పాచార్యులు చేయవలసినదై యున్నది. త్వష్టృవచనం ॥ శిల్పశాస్త్రే ॥

శ్లో॥ ఆచార్య ఇతి సంపూజ్యాం నిర్మాణం శిల్పశాస్త్రయోః ।
ఆకారో ఆగమంచైవ చాచార్యో శాస్త్రకోవిదః ।
ఈకారో దేవతోత్పత్తి రాచార్యో విశ్వకర్మణః ॥

॥ బ్రిహ్మాండ పురాణము

తా॥ వేదాగమశాస్త్ర ప్రకారము దేవనిర్మాణములు చేయువారని యును, ఆచార్య నామము మొదలగు ధర్మములు కలవారని చెప్పబడి యున్నవి.

శ్లో॥ స్థపతిః స్థాపకశ్చైవ ఆచార్యో విశ్వకర్మణః ।
ఆచార్యో విశ్వకర్మాచ । ఆదిబ్రహ్మ కులోద్భవః ॥
దేశికోరక్షకర్తాచ । జపమాలా కమండలుం ।
కూర్మపీఠం శిరచ్ఛత్రం । యోగపట్టైరలంకృతమ్ ।
బ్రహ్మ విష్ణు శివోరూపం । కర్ణకుండల భూషణం ।
నిత్యస్నానంచ కర్తవ్యం । నిత్యయజ్ఞం విధీయతే ॥
తర్పణం జపహోమాదీన్ । కారయే ద్విశ్వకర్మణః ॥

ఈ శ్లోకార్థ ప్రకారము స్థపతి, స్థాపకములు రెండును నిర్మించేవారి యందును, ప్రాణప్రతిష్ఠ -జీవకళాన్యాసములు చేసేవారనియును, మతోద్ధార కులై యున్నారని చెప్పియున్నది. శిల్పశాస్త్రే మయమతాగమే ॥

శ్లో॥ గర్భమందిర మాశ్రిత్య । శిల్పి అర్చక ఏవచ ।
యతీనాం త పసీనాంచ । హ్యర్థమండప సేవితం।
రాజవైశ్య కులేజాతం। నృత్యమంటప సేవితం ।
సర్వేషాం చై వభక్తానాం। గోపురాంతం విధీయతే ॥

తా॥ గర్భాలయములో శిల్పాచార్యులును అర్చకుడు ఉందురు. అర్థమండపములో పన్యాసులును, మహాయోగులును ఉందురు. మిగిలిన వారు రాజులు, వైశ్యులు న్యత్యమండపమున నుందురు. మిగిలిన భక్తాదు లచటనుండి గోపురము వరకు నిండియుందురు.

శ్లో॥ రథపాదతలంచై వ ప్రథమే శిల్పకారకః ।
ద్విశిల్పి దేవయానేచ । అతఊర్ధ్వం నిరాశ్రయం ॥
యతిభిర్మునిభిః శిల్పి, యాజకశ్చార్చక స్తథా ॥

ఈ శ్లోకార్థ ప్రకారము రథాది మొదలు దేవతా స్థానము వఱకు శిల్పిబ్రాహ్మణు లుండవలసిన దనియును, తరువాత యతీశ్వరులు, మునులు, యాజకులు, అర్చకులు, ఉండవలెనని చెప్పియున్నది. అయితే దేవుని కుడిపార్శ్వమున కుక్కుటాసనముతో అర్చకుడుండవలెను. కాబట్టి సానగాది పంచర్షి సంతతి పరంపర దేవాగమనములకు ఆవాహన మంత్ర ములు కలవారై యున్నారు. దేవదర్శనమునకు చతుర్వర్ణములవారు వెళ్ళి నప్పుడు ప్రదక్షిణస్తోత్రము, యానికానిచపాపాని, జన్మాంతర కృతానిచ, తానితాని వినశ్యంతి, ప్రదక్షిణ పదేపదే, పాపోఽహంపాప కర్మాహం, పాపాత్మాపాప సంభవః। త్రాహిమాం కృపయాదేవ, శరణాగతవత్సల ! అన్యధాశరణంనాస్తి త్వమేవశరణంమమ, తస్మాత్ కారుణ్యభావేన, రక్షరక్ష, మహేశ్వర,! అని స్తోత్రముచేసి స్వామి సన్నిధికి వెళ్ళవల యును, శిల్పశాస్త్రి।

శ్లో॥ నమస్కారాస్త్రం యంకుర్యాత్ సచ్ఛక్తో దేవసన్నిధౌ ।
శిల్పినంధర్మకర్తారం। దేవంతే హితృయంగతాః ॥

తా॥ భక్తుడు దేవాలయము లోనికివెళ్ళి దేవునకు నమస్కారములు ముమ్మారు చేయవలెను. అందలి మొదటి నమస్కారము శిల్పాచార్యునకును, రెండవ ననుస్కారము ధర్మకర్తలకును, మూడవ నమస్కారము దేవునకు చెందును. ఇని చెప్పబడి యుండుటచేత శిల్పాచార్యునకు మొదటును, తరువాత దేవరూపమునుకోరి చేయించిన ధర్మకును, పుణ్యఫలములు లభించుచున్నవి. మూడవ నమస్కారము మోక్షమిచ్చుచున్నది.

పంచరాత్ర మహోపనిషత్, క్రియాపాద కూటస్థాపన విధి. 44, పుటలో తస్మిన్‌కాలే సమాహూయ, రథకారద్విజోత్తమమ్ ॥ అని చెప్పబడియున్నది, అందువలన ద్విజోత్తముడైనగాని శిల్పాచార్యుడు కాజాలడని యర్థమగుచున్నది. "ప్రేషయేత్తోషయేచ్చాపి. యజమానోధనైర్బ్రుశమ్" యజమానుడా రథకార బ్రాహ్మణోత్తముని ధనవస్త్రభూష కాదులచే సంతోషపఱచ వలెననుచున్నాడు. మఱియు పద్మసంహిత, క్రియాపాదపరిశిష్ట క్రమమున "ప్రాసాదం ప్రవిశేచ్ఛిల్పి, రథకార ద్విజోత్తమః" అనియే చెప్పుచున్నాడు. సమస్త శుభకార్యములయందు విశ్వకర్మ వంశీయ బ్రాహ్మణులు ముందుగానే పూజింపబడుచున్నారు. వివాహ సమయమున విశ్వకర్మ వంశీయ బ్రాహ్మణుచే మాంగల్యమును రచించి "త్వష్టాసహస్రిమా యూగ్ంషి, దీర్ఘమాయుః కృణోతుపామ్ ॥ (ఏకాగ్ని కాండ మంత్రిపర్శ్నె - అష్టమఖండే) అని యాశీర్వదించిన తరువాతగదా పురోహితుని యాశీర్వాదము పెద్దల యాశీర్వచనములు జరుగుట, ఒక్కొక్క మూర్ఖుడు దేవాలయములో నుండియును దేవునకు నమస్కారము చేయ దలచడు అంతమాత్రమున దేవుని దేవత్వము తగ్గుచున్నదా ? పరిమళ పుష్పము నొకానొకడు వాసన చూడనందున ఆ పుష్పమునకు గౌరవ భంగము కలుగుచున్నదా ?

16) పరి॥ దేవాలయములలో వెలనాటి పూజారులు, హరిద్వాజులు, తంబళ్లు గురుకులులు, పాంచరాత్రులు, వైఖానసులు మొదలగువారు అర్చకత్వము చేయుచున్నారుగదా ? అటులనే మీవారెచ్చటనైన

కలరా ? మీరు శివాలయములలోకి వెళ్ళి అభిషేకాదులు చేయుట కలదా ?

ఉత్తరము :- మా మతములో పెద్దవారలు అర్చకత్వ విషయమై చేయగూడదనియును, శివనిర్మాల్యము వగైరాలు భుజించ గూడదనియును, కట్టుబాటు చేసినందున ఎచ్చటను మాకులజులు అర్చకత్వము చేయుటలేదు. కాని శివాలయములు స్వయముగా నిర్మించియు. కొన్ని తావుల పార్వతి అమ్మవారి విగ్రహములను నిర్మించి స్వయముగా ప్రతిష్ఠించి ప్రతిసంవత్సరము శివపార్వతులకు కల్యాణములను వైభవముగా చేయుచుండుట కలదు. కొన్ని ప్రదేశములయందు అంజనేయాలయములు సృజించి ప్రతిష్ఠించి దేవునకు యూనాములిచ్చి యుంచుటయు కలదు. స్వయముగా అర్చకత్వమును చేసికొనుటకు నమ్మతించి యుండలేదు. శివప్రతిష్ఠయందు నమక చమకములు పురుష సూక్తము, విశ్వకర్మ సూక్తము, మొదలగు వేద మంత్రములతో అభిషేకములు చేయుచున్న మేము ప్రత్యేకముగా గుడికి వెళ్ళి. అర్చకుడు జీవించు పనికి అడ్డుకల్పించుట మాకు న్యాయముకాదు, మహాక్షేత్రములను కాశీవిశ్వేశ్వర లింగమును, శ్రీశైల మహాక్షేత్రమున మల్లికార్జున లింగమును, అలంపూరిలో నవబ్రహ్మ లింగములను, కోటప్ప కొండయందలి బాలకోటేశ్వర లింగమును, వృద్ధకోటేశ్వర లింగమును, పక్రమముగా అభిషేకముచేసి పూజించుచునే యున్నాము. తెలియక ఒక్కొక్కచోట అర్చకులు తగాదాలుపెట్టి తత్ఫలితము లనుభవించి యున్నారు. చెన్నపట్టణము హైకోర్టు క్రిమినల్ రూలింగ్. క్రీ. శ. 1885 సం. నెం. 421-422 ప్లు-

విశ్వబ్రాహ్మణులు పవిత్రమైన హిందూదేవాలయముల గర్భము లోనికైనను వెళ్లుటకు, పూజించుటకు, రుద్రాభిషేకము చేయుటకు హక్కు కలదు. కృష్ణాజిల్లా. అసిస్టెంటు మేజస్ట్రీటుకోర్టు ది. 29-మే-1894 సం. నెం 8 పు శివకోటి వీరభద్రుడు అను విశ్వబ్రాహ్మణుడు మహాశివరాత్రి దినమున కాశీవిశ్వేశ్వర దేవాలయమున ప్రవేశించి లింగాభిషేకము

చేయుటచే లింగము అపవిత్రము కాబడినదని, ఫిర్యాదు తేబడుటచే అది క్రిమినల్ ప్రొసీజరు కోర్టు - నె 258 సెక్షను ప్రకారము కొట్టివేయబడినది కృష్ణాజిల్లా మేజిస్ట్రేటుచే యివ్వబడిన తీర్పు -

విశ్వబ్రాహ్మణులను అభిషేకము చేయనియ్య వచ్చును. ఈ నమూనాయే కృష్ణాజిల్లా జిల్లా మేజస్ట్రేటుచే 1894 సం॥ జులై 6 వ తారీఖున దృఢపఱుపబడినది,

17) ప్ర॥ ఈ పౌరుషేయ బ్రాహ్మణులకు లోగడ శుభకార్యములయందు బాజారీ వైభవములను జరుపుకోనీయ్యకుండా కొన్ని గ్రామములయందు ఆటంకపరచుటకు కారణమేమి ?

ఉత్తరము :- క్రీ. శ. 1145 ప్రాంతమున గజపతి రాజుల వంశములో గణపతిరాయలు పరిపాలించుచుండగా విశ్వబ్రాహ్మణులకు బహుకాలమునుండి కరిణీకములును షరాబువృత్తియును, ఉండెడిది. అట్టి షరాబువృత్తి యనగా ప్రభుత్వమునకు అవసరమైన నాణెములను ముద్ర వేయుట, మొదలగు కార్యములు శిల్పులవల్లనే జరుగుచుండెడిది. 'టంకశాల, అనుపేరుతో నాణెములను తయారుచేయు శాలయొకటి యుండెడిది. ఆశాలలో పనిచేయు వారలను టంకశాలవారని పిలుచుచుండెడివారు. అంతేకాక షరాబు యీనాములు, వడ్రంగపు యీనాములు, కమ్మరపు యీనాములు, మొదలగునవి విశ్వబ్రాహ్మణుల కుండెడివి. వీరు పంచ వృత్తులతో గొప్పగౌరవముతోను, వైభవముతోను, ఉండుటచూచి సహింప లేక గోపరాజు రామన్న యనుమంత్రి యిట్టి స్థానమును మనమెట్లు సంపాదించగలము ? అను దురుద్దేశముతో నుండగా ఒక సమయమున అనగా శాలివాహనశకము 1067. రక్తాక్షి సం. భాద్రపద బహుళ అమావాస్య యందు సూర్యగ్రహణము వచ్చినది. అట్టి సమయముతో సముద్ర స్నానము చేయునప్పుడు వైదికులు మంత్రములు చదివి కొంత ధనము దానరూపముగా సంపాదించుకొనుటకు ఆటంకము కల్పించి మీకందరికి రాజుగారిచేత భూదానములు యిప్పించెదను, కనుక మీరెవ్వరు సముద్ర

నమీపమునకు రావలదని వారలను మోసగించి రాజుగారివెంట తానుక్కడే యుండి స్నానము చేయునప్పుడు మంత్రము చెప్పేవారెవరు లేరుగదా ? అని రాజుగారడిగిన తోడనే మంత్రమును నేను చెప్పుచున్నానుగదా స్నానము చేయండి. అనుచు రాజుగారిచేత స్నానము చేయించెను. దానము పట్టవయ్యా ! అని రాజుగారడుగగా, మీ యనుగ్రహము వలన మంత్రిత్వము చేయుచుంటినిగదా ? నాకేమి దానము కావలయును. అంతగా మీరు యీయదలచుకున్నచో యేడుగడియలు మీ ప్రభుత్వముద్ర యొసగిరేని సంతోషించెదను అనగా అటులనే యిచ్చెదను దానము పట్టుమని జలధార వదలెను. ఆ ముద్రిక నేను కావలసి నప్పుడడుగుదును ఇప్పుడేమి తొందర లేదు లెండి! అని చుట్టుపట్ల గ్రామాదులనేగాక వారి ప్రభుత్వములోనున్న గ్రామము లన్నియును తిరిగి చూచుచు గ్రామమునకొక కరణీకపు దరఖాస్తు చొప్పున తనకు తోచిన దరఖాస్తులు పూర్తిచేసి అపయన్నియు నియోగులకే కాని యితర శాఖవారి నెవ్వరికిని లేకుండా మొత్తము కట్టకట్టి దగ్గర పెట్టు కొని విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని యొద్దకు వచ్చినట్లొక సమయమున రాజసభయందా రాజుగారిని ముద్రయుంగరమడిగెను. రాజుగారు మాట తప్పకుండ యేడుగడియలు ముద్ర నుపయోగించుకొనుమని యిచ్చి యెదురుగా గూర్చుండెను. రానున్న మంత్రిగారు తన తెలివిని యెంత తప్పుడుగా నుపయోగించుకొనవలెనో అంత తప్పుడుగా ఏడు గడియలలో ఆఱువేల కరణీకపు దరఖాస్తులపై ముద్రలు కొట్టెను. రాజుగారిచ్చిన కాలము సరిపోగానే చేయిపట్టుకొని తన యుంగరమును తీసికొనెను. ఒక్కపెట్టున విశ్వబ్రాహ్మణ కుటుంబములను ఆఱువేల సంఖ్యను చ్యుతి పూరితముగా చేసెను. తన జాతికి సంతోషము పైభవము. అధికార బలమును కలిగించెను. అంతటితో ఊరకొనక విశ్వబ్రాహ్మణులు రాజుగారి యొద్దకు మరల మా స్థానములు కొన్నియైన మా కిప్పుడని కోరుదురేమో అని యా కాలమున వ్యవసాయము వృత్తిగా చేసుకొనక చూదేపతలుగా ప్రకాశించుచున్న యా నూతన కరణముల ఆశ్రయించి పని పాటలు వారి

యనుమతిలో చేయుచునుండు కొన్ని బీద కుటుంబముల వారిని ఆ కరణములు వారి గుప్పిటలో నుంచుకొని యెవ్వరిని యే విధముగా కష్ట పెట్టవలెయునో ఆ విధముగా జరుపులకు తగిన సిబ్బందినిగా కుదుర్చుకొని విశ్వబ్రాహ్మణులను పుణకార్యాదులు జరుపు సమయముల యందు ఆటంకములు కలిగించుచుండిరి. కొని కమ్మవారు, రెడ్లు, క్షత్రియులు, యాదవులు, జంగమువారు, లింగబలిజవారు, మహమ్మదీయులు, సాతానులు చేతివృత్తులతో జీవించువారు. ఉన్నత జాతులవారు ఇట్టి తుంటరిపనులకు వచ్చియుండలేదు. అట్టి యల్లరినే మంత్రియూనాడు సమ్మెయని లోకవాడుక యైనది మంత్రి యనగా మన గోపరాజు రామన్నగారే ఆ మహనీయు డెంత చక్కగా శ్లోకములు కుదిర్చినాడో చూడుడు

శ్లో॥ శ్రీమాన్ గణపతిర్భూపో గజపత్యన్వయోద్భవః ।
అస్తి భూమండలంతస్య బహ వస్సంతి మంత్రిణః ॥

తేషాం శ్రేష్ఠతరోఽమాత్యః యాజ్ఞవల్క్యోత్తమో ద్విజః ।
గోపరాజాన్వయోఽ మాత్యో రామాధ్యోగణకాగ్రణీః ॥

గోత్రశాస్త్రాంబరేందూనాం సంఖ్యాబ్దే శాలివాహనే ।
శుదిరోద్గారి వర్షేచ భాద్రపేకృష్ణపక్షే చదర్శేచోపరాగకే ।
గణకానాంచ హితార్థాయ రాజద్వాన మమగ్రహీత్ ॥

ఇట్లు శ్లోకములు బ్రాయించి శాసనములు రాగి రేకుమీద కొట్టించి నాడు. ఈ మంత్రివర్యుడు చేసిన మహాకార్యమును విశ్వబ్రాహ్మణులు తెలిసికొని రాజుగారి దగ్గరకువెళ్లి ప్రభూ ! మా ఉద్యోగములు దానములు చేసితిరి గదా? మాకు జీవనార్థము యీనామములనైనా యిప్పించి మమ్మల కాపాడుటకై ప్రార్థించు చున్నామనగా నేను తెలియక పొరపాటుపడి యున్నాను. అతనిని మీయెడ్డకే పంపెదను మీరు జాగ్రతగా నుండుడని సలహా యిచ్చెను. రాజుగారు ముద్రయుంగరమును విరుగగొట్టి దీనిని బాగుచేయించుకొని రమ్మని రామప్రధాని చేతికియ్యగానే ఆయనకు దారి

తోచక యింటికిబోయి దీర్ఘాలోచనలోబడి అన్నపానీయములను సైతము
ముట్టకచేయక విచారసాగరమున మునిగి యుండుట తన పుత్రిక తెలుసుకొని
నాయనా; యేమియుపద్రవము వచ్చినది? ఇంతగా విచారపడుచున్నావనెను.
అతడు "అమ్మా! నాకు సాధ్యము కాని పనిని రాజుగారు నాకు ఒప్పగించి
నారు. విశ్వబ్రాహ్మణుల కరిణీకము లన్నియు ఒక్కపెట్టున తీసివేసి
నియోగి బ్రాహ్మణులకే యిప్పించినందున చేను వారి చెంతకు బోవుటకు
నాకు ముఖము చెల్లదాయె! ఇంకొక చోటికి వెళ్ళి చేయించే పని కాదాయె!
ఏమి తోచకున్నది" అనెను. అప్పుడు కుమార్తె నాన్నా నీవు చింత
పెట్టుకొని కృశించవద్దు. నీ ప్రాణ సంరక్షణకు నేను ఆలోచించి యీ పని
పూర్తిచేయించి తెచ్చెదను" అని చెప్పి విరిగిపోయిన ముద్రాంగుళీయమును
తీసికొని యొకానొక విశ్వబ్రాహ్మణ యువకునితో స్నేహము కుదుర్చు
కొని నీవు నాకీ సహాయము చేయక తప్పదు. ఇక్కడగాని యింకొక ప్రదే
శమునకు పోయిగాని దీనిని బాగుచేయించుకొని తెచ్చేపని మనయిద్దరికి
తప్పనిపని, నేను నిన్నువదలిపెట్టను ఎంత కష్టమైనాసరే, ఎంత ఖర్చయినా
సరే మనమిద్దరము యేకదీక్షగా దీనిని చేయవలసినదే. నేను నీవెంటనుండు
దాననేకాని యింతకు మారుపలేదు. అని యొక్కటే పట్టుపట్టి యా యువ
కునిచేత యేవేళటప్పుడో యేస్థానమునకో యేవిధముగానో యెవ్వరికిని
దెలియకుండా ఉంగరమును బాగుచేయించి తండ్రిచ్చి అతనిని సంతోష
పెట్టెను. అతడా ముద్రాంగుళీయమును దీసికొనివెళ్ళి రాజుగారికిచ్చెను,
రాజుగారా యుంగరమునుచూచి తనమనస్సులో యీద్రోహి విశ్వబ్రాహ్మణ
సంఘమును అష్టకష్టములపాలు చేయుచున్నాడే. ఆ సంఘమునకు మనము
ఘాదానాదులిచ్చినను వారికి పూర్వస్థితి రాజాలదు. మనవంశములో నేనే
వారి క్షేమమునకు భంగము కలిగించి దానిని సరిదిద్దలేక పోతినిగదా ? అను
ఆలోచనతోనుండెను. విశ్వబ్రాహ్మణులు రాజసభకు వెళ్ళినంతనే రాజావారు
వారిని మీరు కట్టుబాయిలేని సంఘముగానున్నారు. నేను నాశక్తికొలది నాపొర
పాటును దిద్దుకొనుటకు యత్నించెదనని వారిని పంపివేసిరి, ఈమంత్రిగారు

కరణములను పిలిచి మీరు మీ గ్రామముల యందుగల విశ్వబ్రాహ్మణులు బొజ్జారులో జరుపుకొను మహోత్సవాదుల నడ్డగించు ప్రయత్నములు జరుపుచుండుడు, అట్లు జరుపకున్నచో వారు రాజుగారియొద్దకు మరల మరల వచ్చి పీడించినచో మీ కరణీకములు పోయేగతి పట్టునేమో ? అని గట్టిగా చెప్పెను. కొంతకాలము గడచినంతలో రామన్న మంత్రిగారి కుమార్తెకు సంతానము వృద్ధియగుచున్నది. అప్పుడు మరల మంత్రిగారు కరణములను రప్పించి, మీకు నేను యెంతో ప్రయత్నముచేసి కరణీకముల నిప్పించినది మీకు తెలియునుగదా ? తరువాత రాజావారు నాచేతికి ముద్ర యుంగరము విరిగిపోయినది దీనిని బాగుచేయించుకొని రమ్మని నాకొనగి నంతలో నేనేమి చేయజాలకపోగా మన అమ్మాయి ఆ యుంగరము బాగు చేయించి నాకిచ్చెను నేను రాజసభలోనుండి నేటికిని మీ క్షేమములనే కోరు చున్నాను గదా ? ఇప్పుడీమెకు పురుష సంతానము వృద్ధియగుచున్నది. కనుక యీ కుటుంబమునకు విప్రవినోదులను పేరుపెట్టి వీరికి మీరందఱును తగినరీతిగా కట్నములని కానుకలని యేదోయొక రూపముతో ఈమె వంశ పారంపర్యమును మీరును శాశ్వతముగా పోషించుచుండుడు సుమా ! ఇందుకు దప్పితమేని మనము మనకు సహాయముచేసి కరిణీకములను నిల్పిన విశ్వాసమును నిలుపుకొనని విశ్వాస ద్రోహులమౌదుమసుమా ! అనిచెప్పి కరణములను తనకట్టడిలో నుండునట్లుచేసి పంపెను. ఆసంతతియే విప్రవినోదులు. వీరు వైదికుల యిండ్లకుగాని, వేఱొక శాఖవారి యొద్దకుగాని పోరు.

18) ప్ర॥ ఈ పౌరుషేయ బ్రాహ్మణులందఱు ఒకటేకదా ? మీవారికో కొంతమంది మీయిండ్లలో భోజనము చేయకపోవడము సకును. (కంసాల యింటి పెండ్లియిల్లంతా పాయిలు) అను సామెత కును. సహేతుకమగు ఉత్తరమీయ వలసినది ?

ఉత్తరము :- ఈ పౌరుషేయ బ్రాహ్మణులలో శైవాదిషణ్మతము వేర్పడియున్నది. ఈకారణము వలన ఒకరియింటిలో ఒకరు

భుజించుటకు మతశాస్త్రము లంగీకరించి యుండలేదు. ఎవరి మతములో వారు భుజించుచునే యున్నారు. సామెత విషయమై మావారు చాలశిష్టులను ఆ హితాగ్నులును, వైశ్యదేవపరులును, దేవతార్చన శివపూజా ధురంధరులును, అగుటవలన నాంది అగ్నిహోత్రగృహములలో భుజించుటకు యిష్టపడక వేరే స్వయంపాకములు చేసికొని భుజించుచున్నారు. బంధుబృందములు మిక్కుటముగావచ్చి స్వయంపాకములు చేసికొని పృథక్‌గా భోజనము చేయడమును చూచి లోకులు సామెతను కలుగజేసినారు. నాంది మొదలయినవి లేని కాలములలో వేరు పాకములు చేసికొనక యేకముగా భోజనము చేయడము మామూలై యున్నది.

19) ప్ర॥ ఈ పౌరుషేయ బ్రాహ్మణులకు శైవాది షణ్మతములు యెవరి వల్లనుండి రావడినవి ?

ఉత్తరము :- విశ్వకర్మ పరమేశ్వరుని వలన నుత్పన్నమైన పంచబ్రహ్మలలో మొదటివాడయిన మనుబ్రహ్మయే "శివుడని చెప్పబడి బహుశాస్త్రసకు సద్యోజాతాది పంచముఖములున్నట్లు శైవమతమే ముందుగా నేర్పడినది. గాయత్రీ మహామంత్రమునను ఓం తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్" అని యెల్లరును నిశ్చయించి యుండుటచే శివరూపమునకు ప్రతిగా లింగరూపములను కల్పించి దేవదానవ మానవాదులు నానావిధ లింగములను పూజించి వారివారి పదవులను స్థిరపరచుకొని శాశ్వత వైభవము లనుభవించుచున్నట్లు శివపురాణము వలను, అపరాణిక వ్యవస్థయును గ్రంథరాజమునను చెప్పబడి యుండుటచేత నిన్నమొన్న యెవ్వరివలననో వచ్చినది కాదని మనమూహింపవలెను. మధ్యకాలములో ఒకొక్క మతము మొలకయెత్తి క్రమముగా షణ్మత ములగుటయేకాక యీనాటికి నానా మతములున్నవని చెప్పుకొనవలసి వచ్చినది. శైవమునందును "ఓం దేవీం వాచమజనయంత దేవా స్తాం విశ్వరూపాః పశవోవదంతి, సానోమంద్రేషు మూర్జందుహానా. ధేనుర్వాగస్మాను పప్రథ్యైసు ॥ యశ్శివో నామరూపాభ్యాం, యాదేవీ

సర్వమంగళా । తయోః సంస్మరణాత్పుంసాం, సర్వతో జయమంగళమ్ ॥
అని ప్రారంభించబడినదిగదా ? బిల్హణకవి "మార్గః శాంకర ఏవ" అని చెప్పియుండెను. కాళిదాస మహాకవియును

శ్లో॥ వాగర్థావి వసంపృక్తౌ, వాగర్థ ప్రతిపత్తయే,
జగతః పితరౌవందే, పార్వతీ పరమేశ్వరౌ ॥

అనియే చెప్పియున్నాడు.

ఈ మధ్యకాలములో జైనబౌద్ధమతములు వృద్ధిపై నాస్తికత్వమును వృద్ధిచేయ జూనినను శంకరాచార్యుడు కుమారిల భట్టుగారి శిష్యులై అద్వైతవాదమున గెలుపొందుచు ఉత్తరదేశమునకుబోగా అచట విశ్వకర్మ బ్రాహ్మణవంశమున జనించిన విశ్వరూపుడను శిల్పియు. మహాపండితుడును కలడని తెలిసికొని యచటికేగెను. అతడు కొన్ని మండన గ్రంథములు రచించుటచే మండనాచార్యుడను ప్రసిద్ధి కలిగెను. ఆ మండనాచార్యునితో సంభాషించి యెంతయో శ్రమపడి కడకు మండనాచార్యుని మెప్పించి యా మహనీయుని తన సరస్వతీ పీఠమున కధీశ్వరుని చేసి తన జీవితమల్ప కాలమని తెలిసికొనిన మహనీయుడగుటచే తాను హిమాలయప్రాంతమున కేగి తపోనిష్ఠతో నుండెనని, శంకర విజయాది గ్రంథములు చెప్పుచున్నవి. ఆ శంకర పీఠమునకు మొదటివానినిగా జేయునప్పుడు మండనాచార్యునకు సురేశ్వరాచార్యుడను నామకరణమొనర్చియుండెను. ఆయన ఒకానొకచోట సంభాషించు కాలమున

శ్లో॥ ఆచార్యో శంకరోనామ విశ్వరూపోన సంశయః ।
విప్రకుల గురుర్దీక్ష విశ్వకర్మేతి బ్రాహ్మణః ॥

అని వచించినట్లు లోకప్రసిద్ధి కలదు ! తిలక మహాశయుడు భారతీయ సామ్రాజ్యము అను గ్రంథమును వ్రాయుచు అందు శంకర పీఠమునకు మొదటి గురువు మండనుడనియు, సురేశ్వరుడనియు రెండు పేరులు కనుపించుచున్నవి. అందు ముందెవ్వరు తరువాతి వారెవ్వరు ?

అను సందేహము కల్గుచున్నది అని ప్రాసియుండెను. కాని యా మహా సీయునకు "విశ్వరూప, మండనాచార్య, సురేశ్వరాచార్య, అను మూడు నామధేయము లొక్కనివే! అని తెలియకుండెను. మండనాచార్యుడు సురేశ్వరాచార్య నామధేయమునే లోకమున విస్తరింపజేసి కంచిలో శ్రీ కామాక్షిదేవి ఆలయములో నొకవైపున సమాధి యయ్యెను. ఎందువల్ల ననగా సన్యాసి యుండవలసిన యా దేవి యాలయములో తాను పూజా విధానాదులు జరుపకూడదు. ఎందువల్లననగా గృహస్థ ధర్మములను వీడ లేదు కనుక శాస్త్రాధికారమున కిష్టపడక యటుల కొంతకాలముచేసి విశ్వకర్మీయ బ్రాహ్మణులకే పీఠము స్వాధీన మొనర్చెను. అటుల ఒక్కొక్కరు పీఠాధిపత్యము చేసిరి కాని యే దేశమునుండి యెవ్వరిని తీసి కొనివచ్చి యీ యధికారమిచ్చుచు వచ్చిరో మనకు తెలియదుగాని కొన్ని నామధేయములు మాత్రము విశ్వబ్రాహ్మణులకుతప్ప యితరుల యందుండ వివి యా దేవియాలయ పరిపాలకుల జాబితాలో తెలిసికొనవచ్చును!

వేమనయోగి శక్తితోడ వచ్చె
శంకరాచార్యుండు విశ్వకర్మతోడ వెలయబోరె।
కడకు విశ్వకర్మ ఘనుడని మెచ్చెరా।
విశ్వదాభిరామ వినురవేమ ॥

అని చెప్పియున్నాడు.

20) ప్ర॥ మీ పౌరుషేయ బ్రాహ్మణులలో శైవమతస్థులు, స్మార్తులు ఉన్నారు గదా? మాలో నుండు శైవమతస్థులకు స్మార్తులకు మీకు దృష్టిగోచర భోజనము భోజన ప్రతిభోజనాదులు లేకుండుటకు కారణమేమి?

ఉత్తరము॥ మీలోనుండు స్మార్తులు శైవమతస్థులైన ఆరాధ్యులు వసిష్ఠాది ఋషుల యొక్క సంతతియైన ఆర్షేయ బ్రాహ్మణులనియును మాలోనుండు వాతలు. విశ్వబ్రహ్మవల్ల నుండి పుట్టిన పౌరుషేయ బ్రాహ్మణునియును

రెండువిధములుగా ఏర్పడియున్నది. ఈ ఆర్షేయ పౌరుషేయ బ్రాహ్మణులు ఏకముగా భోజనము చేయుటకు మతశాస్త్రములలో చెప్పియుండలేదు. పెద్ద వారి కాలమునుండి కూడ భోజనము యేకముగా చేయడము లేదు.

21 ప్ర॥ మీలో శైవమతస్థులు కొంతమందియున్నారుగదా: వారు వైశ్వ దేవాది కర్మలుచేయవచ్చునా ?

ఉత్తరము ॥ శాతాతపస్మృతౌ

శ్లో॥ శైవాదిషణ్మ తానాంతు । మతాచారం పృధక్ పృధక్
కులాచారంభవేదేకో వేదమార్గేక శాసనాత్ ॥

తా॥ షణ్మతములకు మతాచారములు భిన్నములైనవిగాని, కులాచార మొక్కటియై యున్నది, అయినను వైశ్యదేవాది కార్యములు మధ్య. వైష్ణవుల వలెనే మతగ్రంథములలో కించిద్భేదము చెప్పబడియున్నది. శైవ పంచకాంతర్భూతశంకర సంహితాయాం॥

శ్లో॥ తతో మధ్యాహ్న సమయే । కుర్వీతైనం శివార్చనం ।
శివాగ్నికార్యం కుర్వీత । బలికర్మ సమన్వితమ్ ॥
వైశ్యదేవం మహాభాగం । నాందీ కాంతర్గత పృథక్ ॥
తతోగృహ ద్వారమపేత్యమర్త్యః। కాంక్షేత గోదోహన మాత్ర మాత్రా ।
దేశాంత రాదాగత మన్నకామం । లింగార్చనంచాతిథి మీశ్వరస్య॥

తా॥ గృహస్థు లింగాంగిని పూజయనగా శ్లో॥ అర్చనా దర్పణా త్తంతు ॥ అనిచెప్పియున్నది. లింగశరీరి మధ్యాహ్న కాలమందు లింగా ర్పణ చేసికొని తర్వాత ధార్యాగ్నియందు వైశ్వదేవము జరిగించవలసినదని చెప్పియున్నది. వైశ్వదేవం నిమిత్తం లింగార్పణకు పూర్వమందే బాండస్థ ప్రసాదమును పాత్రాంతరమందు ద్విభాగించి శివపూజాంగ భూతమైన అర్పణకుగాను ముందుగా తన విస్తరి యందుంచుకొని నివేదన జరిగించి తద్భిన్నపాత్రస్థ ప్రసాదమును వైశ్వదేవాది కార్యములకు వినియోగపఱచ వలయును. ఇటుల జరిగించినయడల లింగశేష. వైశ్వదేవశేషములు సంభ

వించుచున్నవి. తద్వారా ఆత్మసంస్కారాన్న శుద్ధులు. పంచసూనాని వృత్తి కలుగుచున్నదని చెప్పియున్నది. శంకర సంహితాయాం,

శ్లో॥ స్వజాతి విహితం ధర్మం కుర్వంతి పూజయంతియే ।
భక్త్యా శ్రీకంఠమనిశం । తేవై మాహేశ్వరాః స్మృతాః ॥

తా॥ స్వజాతికర్మచేసి తదుపరి శివపూజ చేయవలయునని చెప్పి యున్నది. ఇందువలన స్వజాతి కర్మ వదలగూడదనియు చెప్పియున్నది. ఇంక ననేక శ్రుతిస్మృతులు కలిగియున్నవి కాబట్టి శైవులు వైశ్వ దేవాది కర్మలు నిరాటంకముగా చేయవచ్చునని సిద్ధాంతమైయున్నది.

22) ప్ర॥ బ్రాహ్మణానామార్త్విజ్యం॥ అను శ్రౌత సూత్రప్రకారము మీ అగ్నిష్టోమాది కర్మలుచేయునప్పుడు బ్రహ్మోదన పురోడాశం మొదలయినవియును, శుభాశుభకర్మలయందు పితృకర్మల యందు యెవరివల్ల జరిగించుకొనుచున్నారు ?

ఉ॥ మాలోనే ఆధ్వర్యులను యేర్పరచుకొని సకలకర్మల ప్రవర్తనలు జరిగించుకొనుచున్నాము.

23) ప్ర॥ అన్యేషు బ్రాహ్మణ గృహములయందు అంత్యజాతులుతప్ప యితర వర్ణస్థులు భోజనాదు లొనరించు చున్నారుగదా ? అటులనే మీగృహములలో జరిగించక పోవుటకు కారణమేమి ?

ఉ॥ మా గృహములలో కొందఱుబ్రాహ్మణులు భుజించుచునే యున్నారు. వారెవరనగా 1. చాకలులు, 2. లంబాడీలు. 3. ఎఱుకలవాండ్లు 4. పరికలవాండ్లు, 5. పెద్దేటి గొల్లలు, 6. ఆరెకులస్థులు. 7. చెంచువాండ్లు 8. దొమ్మరివాండ్లు, 9. తురకలు, 10. మాచేకులు, 11. బండవాండ్లు, 12. రుంజులు, 13. ఆదిమనసులు, 14. కోమటి మనసులు మొదలగువారు భోజనము చేయుచున్నారు.

24) ప్ర॥ అంతకంటె పై అధిక్యులైన కమ్మ రెడ్డి కులస్థులు, భుజించక పోవడమునకు కారణము ?

ఉ॥ మీ ఆర్వేయ బ్రాహ్మణ గృహములలో 1. బొండిలీలు 2. సాతానులు. 3. దేవాంగులు, 4. జంగాలు, 5. గాజులవర్ణస్థులు, 5. లింగ బలిజలు, 7. రసపుత్రులు, 8. పనసలు. 9. రుంజలు మొదలగువారేకారణ మువలన భుజించుటలేదో అదియే మాగృహములలోను కమ్మ, రెడ్డి కుల ములు భుజించకుండుటకు కారణము. అంతకంచె వేఱు హేతువేమి కన బడుటలేదు. అధియునుగాక క్షత్రియులకు తరువాతదగు వైశ్యవర్ణము క్షత్రియులయిండ్లలో భోజనముచేయుటలేదు. మూడో వర్ణస్థులైన వైశ్యుల యిండ్లలో దేవాంగులు, జంగాలు, లింగబలిజలు, గాజుల బలిజలు భుజిం చుటలేదు. శివార్చకులు. తంబళ్ళు వీరిగృహములలో మూడో వర్ణస్థులైన వైశ్యులు భుజించుటలేదు. ఈ విషయములను బాగుగా ఆలోచించినమెడల బ్రాహ్మణ్యమున కులోపముండదనేసంగతి సహసడు లెఱుగగలరు.

25) ప్ర॥ మీకు షట్కర్మాధికారములు ఎవరివలన వచ్చినవి?

ఉ॥ విశ్వకర్మ పరమేశ్వరునివలన ముందు ఆయిదు కొమ్మలుగాను తరువాత ఒక్కొక్క కొమ్మకు అయిదు అయిదు చొప్పున శాఖలువృద్ధియై అదియే విశ్వకర్మవంశవృక్షంబైనది. నిన్నమొన్న పుట్టినవారికి కొందఱు పెద్దలు ఆలోచించి పెట్టినకర్మలుకావు. విశ్వకర్మయగు వటవృక్షబీజమే మహావృక్షమై అందఱికిని షట్కర్మలేక్ష్యమచమాది దశగుణములును వృద్ధియై లోకము విస్తరించుచున్న సమయములో సప్తర్షులు జనించిరి. విశ్వకర్మ ద్వితీయపుత్రుడగు మయబ్రహ్మ తామ్రపర్ణి నదీతీరమున యజ్ఞ మొనరించుచుండ వసిష్ఠాది సప్తర్షులు మయబ్రహ్మ సమీపమునకుచేరి మాకు యజనాది షట్కర్మల కధికారమీయుడని ప్రార్థించిరి. ఆయన వీరు కోరిన యధికారములద్వారా లోకమునకు కీడు కల్గుచున్నదని యాలోచించి వెంటనే శాపమొసంగెను. తరువాత వారు చేయునదేమియులేక పరాత్పరు డగు విశ్వకర్మపాదాక్రాంతులై యా దేవదేవుని యనుగ్రహమువలన శాప విముక్తులై యద్దేవదేవు నెల్లప్పుడు ప్రార్థించుచు ధ్యానించుచు పవిత్రు లైనట్లు వైవస్వతపురాణము కృష్ణ భీమ సంవాదరూపమున తెలియబడు చున్నది.

వైవస్వత పురాణము కృష్ణ భీమ సంవాదము

శ్లో॥ తామ్రపర్ణీ నదీతీరే పుణ్యక్షేత్రే శుభావహే ।
యజ్ఞస్తత్ర క్రియతే తత్ర । మయేన సుమహాత్మనా ॥

తా॥ శుభమునుయిచ్చే పుణ్యక్షేత్రమయిన తామ్రపర్ణీ నదీతీరమందు మహాత్ముడైనటువంటి మయునిచే యజ్ఞము చేయబడుచున్నది.

శ్లో॥ యజ్ఞే ప్రవర్తమానేతు మునయః సప్తభారత ।
యజ్ఞస్య విఘ్నకర్తారో తత్రయాంతి స్వదుర్మనాః ॥

తా॥ ఓయి భీముడా ! యజ్ఞము చేయబడుచుండగా యేడుగురు మునీశ్వరులు యజ్ఞమునకు విఘ్నము చేయదలచినవారై ఆ యజ్ఞముచేయు ప్రదేశమునకు దుర్బుద్ధి కలవారై వెళ్లిరి.

శ్లో॥ యాతాసమీప ఋషయో యజమానస్య పర్వణి ।
తత స్తే కుటిలాత్మానో యాచయామాసురగ్రతః ॥

తా॥ యజమానుడైన మయుని యొక్క సమీపమును గూర్చి పర్వమందు ఋషీశ్వరులు వెళ్లిరి. తరువాత కుటిల స్వభావము గలవారలై ముందుగా మయుని యాచించిరి. ఋషయ ఊచుః

శ్లో॥ మయవేదవిదాం శ్రేష్ఠ! కార్యార్థం వయమాగతాః ।
తస్యా స్త్వం సంప్రదానస్య నిశ్చయం కురు సువ్రత ॥

తా॥ వేదవేత్తలలో శ్రేష్ఠుడవైన యోమయుడా ! మేము కార్యార్థులమై వచ్చినారము. యోగ్యమైన వ్రతము కలిగిన యోమయుడా! ఆ యివ్వబడుటకు నిశ్చయించవలసినది. మయ ఉవాచ

శ్లో॥ ఋషయః స్వాగతంవోఽస్తు కిమాగమన కారణం ।
వావధిక్షప్రదేయావా నిశ్శంకం కథ్యతామిహ ॥

తా॥ ఋషీశ్వరులారా! మీకు గమనమగుగాక ! మీరు వచ్చిన కారణమేమి? వావదిక్షయియ్యవలెనా? శంకలేకుండ చెప్పబడుగాక!

శ్లో॥ యది వాకించి దస్యస్తి అన్యత్కార్యం మహర్షయః ।
నిస్సంశయంప్రదాస్యామి కథ్యతాంశీఘ్రమేవహి ॥

తా॥ అటుగాకున్న యితరమైన కార్యమేమైనగలదా ? సంశయము లేకుండా యిచ్చెదను! ఋషీశ్వరులారా! శీఘ్రముగా చెప్పవలసినది.

శ్లో॥ శ్రుత్వా తం వచనంతేవై ఋషయః పూర్ణమానసః ।
అబ్రువన్ క్రూరకర్మాణో వాక్యం వాక్యవిదాంవరాః ॥

తా॥ ఆ ఋషులు మయునియొక్క వాక్యములను విని సంపూర్ణమైన మనస్సు గలవారగుచు వాక్యజ్ఞులతో శ్రేష్ములయినను క్రూరకర్మలు కలవారై ఒక వాక్యమును పలికిరి.

శ్లో॥ అస్మాకందీయతాంశీఘ్రం భవతోయజ్ఞశీలతా ।
యజనం యాజనం చైవా ధ్యయనా ధ్యాపకేతథా ॥
దానప్రతిగృహీతృత్వే షట్కర్మాని సురోత్తమ ॥

తా॥ మీయొక్క యజ్ఞశీలతయును, యజనయాజ నాధ్యయ నాధ్యాపక దాన ప్రతి గృహీతృత్వములను ఆఱింటిని దేవతలలో శ్రేష్ఠుడవగు ఓ మయుడా! మాకు శీఘ్రముగా ఇయ్యవలసినది.

శ్లో॥ ఇత్యుక్తస్సమయస్తైస్తు, శ్రుత్వాతన్మునిభాషితం ।
దాస్యామితివ చోక్త్వాథనానృతంచోచ్యతేమయా ॥

తా॥ పూర్వోక్త ప్రకారముగా ఋషులచేత మయుడు చెప్పబడిన వాడై వారి వాక్యములనువిని నాచేత అబద్ధము చెప్పబడదు కనుక మీకు యిచ్చెదను అనెను

శ్లో॥ తస్మాద్దాస్యామి భవతా మీప్సితం తు గ్రహిష్యథ ॥

తా॥ కనుక మీరు కోరినది యిచ్చుచున్నాను గ్రహింపుడు

శ్లో॥ ఇత్యుక్త్వా సదదౌతేషాం షట్కర్మాణి స్వయంవిభుః ॥

తా॥ ఈ లాగున చెప్పి ఆ ఋషులకు సర్వవ్యాపకుడైన ఆ మయుడు షట్కర్మలనిచ్చెను.

శ్లో॥ తేగృహీత్వాతుఋషయో షట్కర్మాణీ తథామయాత్ ।
సంతుష్టమనసఃసర్వే స్వాశ్రమాన్ జగ్మురాదరాత్ ॥

తా॥ ఆ ఋషులు మయునివల్ల మండి షట్కర్మలు గ్రహించి సంతుష్టాంతరంగులై తమ ఆశ్రమములను గూర్చి వెళ్లిరి.

శ్లో॥ తతోఽపశ్యో యోగదృష్ట్యా దృష్ట్వాతాన్ కుటిలాగతాన్
కోపేన మహతా విష్ణో, శశాపఋషి సత్తమాన్ ॥

తా॥ తరువాత ఆ మయుడు యోగదృష్టిచేత కుటిలముగా వచ్చిన వారినిగా చూచి అధికమైన కోపము గలవాడై శపించెను.

శ్లో॥ విఫలం భవతామేతత్ బ్రాహ్మణ్యం మమశాపతః ॥

తా॥ ఓ ఋషీశ్వరులారా ! మీకు నా వల్ల యీయబడిన ఈ బ్రాహ్మణ్యము నా యొక్క శాపమువల్ల నుండి వ్యర్థమైనదియగుగాక!

శ్లో॥ శాపేన దగ్ధా యూ యంచ। న పూజ్యా భవథధ్రువం ॥

తా॥ మీరును నా శాపముచేత దగ్ధులై నిశ్చయముగా పూజ్యులు కాకుండు అగుదురు.

శ్లో। ఇత్యుక్త్వాతేక్రోధతా ప్రమాక్షిః । సలిలం విసస్రర్జ హ ॥

తా॥ ఈ ప్రకారముగాచెప్పి కోపముచేత యెఱ్ఱనైన నేత్రములు కలవాడగు శాపోదకమును వదలిపెట్టెను.

శ్లో॥ తత్తైవ శాపేన పీడితాఋషిసత్తమాఃఽ ।
దుఃఖితాస్తుసమాగమ్య బ్రహ్మాణమిదమబ్రువన్ ॥

తా॥ తరువాత మయునిచే నివ్వబడిన శాపముచేత సప్తర్షులు పీడింప బడినవారై బ్రహ్మయొద్దకుజేరి బ్రహ్మనుగూర్చి యీ చెప్పబోవు రీతిగా పలికిరి. ఏమనగా -

శ్లో॥ బ్రహ్మన్ మయస్యశాపేన పీడితావయమాగతాః ।
అస్మాకంవోఽభయందేవో దాతుమర్హసి సువ్రతః॥

తా॥ ఈ శ్రుతి రాజ్యాభిషేకమునందు శిల్పాచార్యుడు చెప్పునది. ప్రజాపతి అనగా(విశ్వకర్మ)-విశ్వకర్మాభవత్ప్రజాపతిః. విశ్వకర్మా మహాభాగ-స్తస్యాంజజ్ఞే ప్రజాపతిః॥ ఇత్యాదులవలన మహానుభావుడగు విశ్వకర్మ తనయూహా కౌశలమువలన సవిస్తరమైన యీభూమిని బలమైనదానినిగా జేసెనో, ఎట్టిక్రియా కౌశలముచేత ఆకాశమును అంతట చంద్రుడు. నక్షత్రములు మున్నగువానిచేచక్కని-రూపము గలదానినిగ జేసెనో, మఱియు నెట్టి కళానైపుణ్యముచేత సమస్త పదార్థములు పలుకుజడి కలదగుటచే అనేక రూపములైన వాక్కును సంపాదించెనో. అట్టి కళాకౌశలజాలముచే ఆనేర్పరితనముతో కూడినబలముచేత, ఓ అగ్నీ! ఈరాజును ఈలోకమున సమృద్ధివంతునిగా జేయుము. అట్టి సామర్థ్యముతో సమకూర్చుము. అని చెప్పుటచే శిల్పము భూలోక ద్యులోకములను, బలవంతముగను, తేజ

స్వాంతముగను జేసి రూపక్రియా వాక్యముల నుచ్చరించుచు భాషను గూడ కల్పించునదియై కన్పట్టు చున్నది. భాగవత స్కం. 6 అ. 12 —

శ్లో॥ ఋగ్యజుస్సామాథర్వాఖ్యాన్ వేదాన్ పూర్వాదిభిర్ముఖైః ।
శస్త్ర విద్యాం స్తుతిస్తోమం ప్రాయశ్చిత్తం వ్యధాత్క్రమాత్ ॥ 37

ఆయుర్వేదం ధనుర్వేదం గాంధర్వం వేదమాత్మభూః ।
స్థాపత్యం చాసృజద్వేదం క్రమాతో పూర్వాదిభిర్ముఖైః ॥

ఆయుర్వేదశ్చికిత్సాశాస్త్రం, ఋగ్వేదస్యోపవేదః, ధనుర్వేదో యుద్ధ శాస్త్రమే, యజుర్వేదస్యోపవేదః, గాంధర్వవేదః సంగీతశాస్త్రం, సామవేద స్యోపవేదః, స్థాపత్యవేదో విశ్వకర్మాది శిల్పశాస్త్రం, అథర్వ వేదస్యోప వేదః (చరణవ్యూహే చతుర్థఖండః) భారతము అనుశాసనపర్వము; ఆ రీ

శ్లో॥ ఆగ్నేయస్త్వంగి రాశ్రీమాన్ కవిర్బ్రాహ్మ మహాయశాః ।
భార్గవాంగిర సౌలోకే లోకసంతాన లక్షణా ॥

రా॥ సర్వప్రజా సంతానమునకు కారణభూతులగువారు భృగువు, ఆంగీరసులు అగుదురు. ఆ ఆంగీరసులలో భరద్వాజాంగీరసులు, గౌతమాంగీ రసులు, భృగ్వంగీరసులు, అథర్వాంగీరసులు. ఇట్లు శాఖలుగా అభివృద్ధి చెందియున్నారు. భారతమునఅందరు కౌరవులే అయినను పాండవులు అనుశాఖవరెననుట.

శిల్పశాస్త్ర కర్తలు

మత్స్యపురాణం. అధ్యాయం 250

శ్లో॥ భృగుర తిర్వసిష్టశ్చ విశ్వకర్మామయస్తథా ।
నారదో నగ్నజిచ్చైవ విశాలాక్షః పురందరః॥
బ్రహ్మకుమారో నందీశః శౌనకోగర్గ ఏవచ
వాసుదేవోనిరుద్ధశ్చ తథాశుక్రః బృహస్పతిః ॥
అష్టాదశైతే విఖ్యాతా శిల్పశాస్త్రోపదేశకాః ॥

తా॥ భృగువు, ఆత్రి, వశిష్టుడు విశ్వకర్మ, మయుడు, నారదుడు, శగ్నజిత్తు, విశాలాక్షుడు, పురందరుడు, బ్రహ్మ కుమారుడు, నందీశ్వరుడు, శౌనకుడు, గర్గుడు, వాసుదేవుడు, అనిరుద్ధుడు, శుక్రుడు, బృహస్పతి, అంగిరసునికుమారుడు, వీరు పదునెనమండ్రు శిల్పశాస్త్రోపదేశకులుగా నొప్పుచున్నారు.

అంగీరసుల శిల్పులే

శ్రుతి॥ అథ యదాగ్నిజానా గవిష్ఠా సరత్సరణ్యుః । కారవేజరణ్యుః। విప్రః ప్రేష్ఠః సహ్యేషాం బభూవ పరాచవక్ష దుతపర్ష దేనాన్॥

యజు కాం. 3 ప్ర 1 అ. 9 శ్రుతి

అంగిరస ఇమేసత్రమాసతే తేసువర్గంలోకం । న ప్రజానం తితేభ్య ఇదం బ్రాహ్మణం బ్రూహి॥

భాష్యం ॥ హేరాజానౌ, రాజమానౌ, మిత్రావరుణౌ, అథ అధునా, సత్రసమాప్తౌ యద్యస్మాకం గవిష్ఠా గవామేషణాం, సత్యాం సరణ్యుః, సరణశీలే యః సరత్గచ్ఛతి కిం కుర్వన్ కారవే కర్మకుర్వతే ఆంగిరసాంగణాయ జిరణ్యుః, స్తుతి మిచ్ఛన్ తస్మాత్ సవిప్రో నాధానేదిష్ఠః ఏషాం మంగిరసాం ప్రేష్ఠః ప్రియతమో బభూవ ॥ అంగిరోనామకా ఇమేమహర్షయః సత్రమనుతిష్ఠంతి తేతుస్వర్గప్రాప్తి సాధనానాం, నాధానేదిష్ఠ నామక శస్త్రాదీనా, మపరిజ్ఞానాత్ స్వర్గం నజానన్తి అతస్తేభ్య ఇదం, త్వయాధీనం శస్త్రాది ప్రతిపాదకం బ్రాహ్మం బ్రూహి ॥

విశ్వకర్మ వంశీయులగు జొంగిడా బ్రాహ్మణులను నిందించినందుకు శిక్ష.

1928 సం॥ క్రిమినల్ కేసు నెం. 120 రు ఢిల్లీ ఫస్టుక్లాస్ ఆనరరీ మేజస్ట్రేటు అగు

ఆర్. యన్. యల్, గోపాల్‌దాసు బి. ఏ. గారి తీర్పు.

ఫిర్యాది - గంగాసాహే కుమారుడు ముద్దాయి-హనుమాన్‌దత్తజోషి

దీనదయాల్‌శర్మ - కార్యదర్శి మార్వారిబ్రాహ్మణ సంపాదకుడు

జాంగిడాబ్రాహ్మణ మహాసభ-ఢిల్లీ ప్రకాశకుడు - కలకత్తా

తీర్పు వివరము

మహాభారతములో జంగల్ దేశమను ప్రదేశమున్నది. బ్రాహ్మణులలో వివిధములైన శాఖానామములు వారివారి జన్మస్థానములను బట్టి యేర్పడ్డవని ప్రతివాదిసాక్షులే ఒప్పుకొనిరి. అందుచే జంగల్ దేశములోని బ్రాహ్మణులను జంగల్ బ్రాహ్మణులనుట సమంజసమైనది. భితానీవాస్తవ్యుడైన పండిత సీతారాం 'ల' అనునది 'డ' అగునని 'జంగల్' అను మాటును 'జంగిడ్' అని మార్చవచ్చుననెను. ఈయభిప్రాయమునే పండిత పరశురామశాస్త్రి 'బ్రాహ్మణ వంశేతి వృత్తమ్' అను తన గ్రంథములో సూచించియున్నాడు. హిందూదేశములో 46 గురు గొప్ప పండితులచే జాంగిడులు బ్రాహ్మణులని ఒప్పుకొనుచు దస్కతులు చేసిన పత్రము ప్రతివాదిచే మోసపూరితమైనదని యెదుర్కొనబడెను. కాని అతడు మోసమని నిరూపించలేదు. దస్కతులుచేసిన పండితులలో ఒకరగు పాంచరన్ భట్టాచార్యులు ఆపత్రమును చదివియు తనమనస్సును దానిలోని విషయములందు లగ్నపరచక యితరపండితులు దస్కతులు చేసినారని తానుగూడ దస్కతుచేసితినని కాశీలో విచారణచేయగా వాఙ్మూలమిచ్చెను, దీనిపల్ల ఆపత్రము మోసముతో తేబడినది కాదని అర్థమగుచున్నది. కాశీలో దస్కతుదారులమీద ఏదైన మోసము చేయబడిన దానిని కనుగొనుటకు ఒకసంఘము నిర్మింపబడినది. కాశీలో 8 మంది దస్కతుదారు లున్నప్పటికి ఒక్కడును నిర్ధారణపరచుటకు ముందుకు రాలేదు.

మఱియు ఈపత్రముయొక్క ఉద్దేశమునే బలపరచుచున్న దాదాపు 450 సంవత్సరముల క్రిందటిది భాలోలో లోఫికాలమునాటిదైన మఱియొక శాసనము ఇందులోని భారతమహా ధర్మమండలి అను పేరుగల కాశీలోని

పండితబృందముచే జాంగిడులు ఉత్తమకులము వారనియు, జాంగిదవంశము లలో సతి (సహగమనము) వాడుకగా నుండెననియు తెలుపబడియున్నది. సతి (సహగమనము) శూద్రులలో లేదు. అందుచే జాంగిడులు నిజముగా ఉత్తమకులజులనియు, ద్విజాతులలో ఒకరనియు తెలియుచున్నది. ఇటీవల 40 సంవత్సరములక్రిందటి వ్రాతపత్రములలో జాంగిడ బ్రాహ్మణుడని చెప్పబడినది. 40 సంవత్సరముల క్రిందటకూడ జాంగిడులు బ్రాహ్మణులమని వాడించుచున్నట్లు కనబడును. మరియు బికనీరు సంస్థానములో ఈయబడిన తీర్పొకటి కలదు. జాంగిడులు వృత్తిచే భేటీలని పిలువబడిరి కాని వారు బ్రాహ్మణులేయనియు, బ్రాహ్మణుల కియ్యబడిన గౌరవ మునే వీరికికూడ యియ్యబడెననియు ఆతీర్పునందు విశదమగుచున్నది. కాశీ విశ్వవిద్యాలయమునకు ప్రిన్సిపాలును, గొప్పసంస్కృతపండితుడును, చాలగు వేదములను అనువదించిన టి, హెచ్. గ్రిఫిత్ ఆపరనామధేయుడగు "అంగ్రసిజాంగిడ" అను సమాపమును ఆంగీరస నీవు జాంగిడుడవని జూపి దించెను. జాంగిడ ఆంగీరబుషియొక్క మరియొకపేరని తెల్లమగుచున్నది. మరియు ఆంగీరబుషిసంతతి మారుపేరు. 'జాంగిడ' పెట్టుకొనియుండుటయును మిక్కిలి వాస్తవమై యుండును.

నేను అందుచే బ్రాహ్మణజాతి అని నమ్ముచున్నాను. ఈ వారి కొంతకాలము మరుగునబడి యుండవచ్చును. వారి వృత్తినిబట్టి జనులు వారిని భేటీలని పిలువవచ్చును. అపదము వృత్తిని సూచించును. కాని కులమును సూచించదు. ఈకేసును తీర్మానించుటకు జాంగిడులు బ్రాహ్మణులా ! అను విషయమును యిచివరకే చూపినాను. ఇప్పుడు మిష్టాయి మేమనగా ముద్దాయి తన వ్యాసములలో చూపిన వాదములు న్యాయమైనవా తములా ? అనునది. అట్టివ్రాత ప్రజోపయోగమునకో ? లేక యిట్టి బ్రాహ్మణుల ఉపయోగమునకో ? ప్రతివాదియే నిరూపింపవలసియున్నది. బ్రాహ్మణులలో 'అంతర్భాఖా వివాహములు గావించు నలవాటులేదు. ఏ అయినచో ఒకడు వండిన అన్నమును మరియొకడు తీసికొనడు. ప్రతివాది

సాక్షుల జాంగికులచే వండబడిన అన్నమును (పక్కాని) తిందుమని ఒప్పు కొనిరి, అప్పుడు జాంగికులు బ్రాహ్మణులేకారని ప్రచురించుటలో యేమి న్యాయమున్నది. ద్వేషభావముతో జాంగిడులను వాదిని; జాంగిడమహాసభ, ఢిల్లి ప్రజాదృష్టిలో నీచముగా కనుపటుచుటకు సమకట్టిన పెక్కుసార్లు ప్రకటించిన ముద్దాయియొక్క యీవాదమువల్ల బ్రాహ్మణజాతి యేలాభ మును పొందును? 'శూద్ర' అను పదమును వ్యాసములో అసూయాభావ ముతో ప్రయోగింపబడినది. ఇది న్యాయముకాదు. ముద్దాయికి రు. 200-00 జరిమానాగాని, రెండు మాసములు శిక్షగాని విధింపబడినది.

విశ్వకర్మ సూక్తమ్

యజుర్వేద 4. కాం. 6 ప్ర 2, అ, 1 సగ్ంహిత ॥

య ఇమావిశ్వాభువనాని జుహ్వదృషిర్హోతా నిష సాదపితానః। స ఆశి షా ద్రవిణమిచ్ఛమానః పరమచ్ఛదో వర ఆవివేశ। విశ్వకర్మామనసా యద్విహాయాధాతా విధాతా పరమో తసన్దృక్। తేషామిష్టా నిసేమిషా మదం తియత్రి సప్తర్షీన్ పరఏకమాహుః యోనః పితా జనితాయో విధాతాయోనః సతో అభ్యాసజ్జజానః॥ 1

యోదేవానాం నామధా ఏక ఏవ తగ్ం సంప్రశ్నం భువనా యం త్యన్యా । త ఆయజన్త ద్రవిణ గ్ం సమస్మా ఋషయః పూర్వేజరితారో నభూనా। అసూర్తాసూర్తా రజసో విమానే యేభూతాని సమకృణ్వన్నిమాని నతంవిదాథయ ఇదం జజానా న్యద్ యుష్మాక మంతరం భవాతి నీహారేణ ప్రావృతా జల్ప్యాచాసు తృప ఉక్థశా సచ్చరంతి పరో దివా పరవినా॥2

పృథివ్యా ప్రోదైవేభి రసురైర్గుహ్యత్.క ంసిద్గర్భంప్రథమం దధ్ర ఆపో యత్ర దేవాః సమగచ్ఛంత విశ్వే తమిద్గర్భంప్రథమం దధ్ర ఆపో యత్రదేవాః సమగచ్ఛంత విశ్వే । ఆజస్యనాభా వధ్యేకమర్పితం యస్మిన్నిదం విశ్వం భువన మధిశ్రితం విశ్వకర్మన్హవిషా జనిష్టదేవ ఆదిద్గంధర్వో అభవద్ద్వితీయః । తృతీయః పితా జనితౌషధీనాం ॥ 3

అపాంగర్భం వ్యదధాత్ పురుత్రా చక్షుషః పితా మనసాహిధీరో ఘృతమేనే ఆజనన్నస్య మానే యదేదంత్తా అదదృగ్ం హంత్తపూర్వ ఆదిద్ద్యావా పృథివీ ఆప్రధేతాం విశ్వతచక్షురుత విశ్వతోముఖోవి శ్వతో హస్త ఉతవిశ్వతస్పాత్ । సంబాహుభ్యాం నమతి సంపతత్రైర్ద్యావాపృథివీ జనయన్దేవ ఏకః । కిగ్ంస్విదాసీ దధిష్ఠానమారంభణంకత మత్స్విత్కి మాసీత్ యదీభూమిం జనయన్ ॥ 4

విశ్వకర్మా విద్యామౌర్ణో న్మహి నా విశ్వచక్షుః। కిగ్ంస్విద్వనం క ఉసవృక్ష ఆసీత్ యతోద్యావా పృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా ప్రచ్ఛతేదు తద్యదధ్యతిష్ఠద్భువనాని ధారయన్ ।యాతే ధామాని పరమాణి యా వమా యా మధ్యమా విశ్వకర్మన్నుతేమా శిక్షసఖిభ్యోహ్వి విష్పధావ:, స్వయం యజస్వ తనువం జుషాణం । వాచస్పతిం విశ్వకర్మాణ మూతయే ॥ 5

మనోయు జ ఁ నాజే అద్యాహువేమ । ననోనే దిష్టాహవనానిజోషతే
విశ్వశంభూ రవసే స్తోమకర్మ।విశ్వకర్మన్హవిషావావృధ్నానఃస్వయం
యజస్వ తను వంజుస్తాణఃఁ । ముహ్యంత్వన్యే అభితఃసపత్నా ఇహాస్మా
కంమఘవాసూరిరస్తు । విశ్వకర్మన్హవిషా వర్ధనేనత్రా తార మిందర్ి కృ
ణోర వధ్యగ । తస్మైవిశఃసమన మంతఫ్రూర్వే ర యమ్ముగ్రో విహ
వ్యోయధాసత్ఁస ముద్రాయ వయునాయసింధూనా ంపతయేనమఃఁ । నదీనా
గ్ం సర్వాసాం పిత్రే జుహ్వతా విశ్వ కర్మణే విశ్వాహా మర్త్యగ్ం హ్వ
విఃఁ (6)

తాఁ ఏ పరమేశ్వరుడగు విశ్వకర్మ ప్రళయ కాలమువందు ఈ
అనంతములగు బ్రహ్మాండములను తన యందాహుతి చేసికొనినట్లు హరించి
అతీంద్రియదర్శియై (జితేంద్రియుడై) మాకు తండ్రియై తాను నిలిచి
యుండెనో అట్టి పరమేశ్వరుండగు విశ్వకర్మ ఆశీర్వాద రూపముచే (విస్తార
మైన ప్రజోత్పత్తి యగు గాక! అను వాక్యములచే) జగద్రూపమైన ధన
భోగము నపేక్షించినవాడై స్వకీయశరీర మధ్యగత పుండరీక స్థానమునందు
జీవస్వరూపుడై ప్రవేశించెను. ఆ విశ్వకర్మ (సమస్తమగు సృష్టి స్థితి,
సంహార రూపములయిన కర్మలుగల) పరమేశ్వరుడు తనకు సంకల్పాదులే
సాధనములు కనుక మనస్సంకల్ప మాత్రముచే ప్రపంచమును సంహరించెను
ఆ ప్రపంచములను, క్రమ్మఱ సృజించుటకును పోషించుటకును కర్తయయి
అందఱికంటె అధికుడై సర్వజ్ఞుడయ్యెను. ఏ పరమేశ్వర తత్వమందు
మరీచ్యత్రి ముఖాది సప్తర్షులు ఏకీభావులని వేదాంతపారగులు చెప్పుదురో
అట్టి విశ్వకర్మ ఆ మరీచి ప్రభృతి మహర్షులకు కోరికలు ఇచ్చా
మాత్రముగా సంపాదించెను. ఎవ్వడు తానొక్కడై (ఇంద్ర మిత్ర
వరుణాది) సమస్త దేవతా నామములను ధరించెనో? అట్టి పరమేశ్వరుడగు

విశ్వకర్మను సమస్త భవనములు ప్రశ్నించునట్లు ప్రళయకాలమును దొంచు చున్నవి, ప్రళయ కాలమునందన్ని లోకములు విశ్వకర్మయందు లేన మగుచున్నవి) ముందు ఉత్పాదింపబడిన విశ్వకర్మలగు ఏ బ్రహ్మలు ఘన రూపమైన భోగ్య సముదాయమును చక్కగా పెంపొందించిరో అతీంద్రియ ద్రష్టలును. సర్వజ్ఞులును, అగు నా ఋషులు స్వకీయమైన మహత్వము చేత ఒకప్పుడును ఈశ్వరులుగాక రంజనాత్మకమైన తమ తమ కర్మలచే ప్రేరేపింపబడు ఈ సమస్త భూతములను ప్రాణయుక్తములగు వానినిగా ఉత్పాదింపజేసిరి, ఏ విశ్వకర్మ ఈ జగత్తును సృష్టించెనో? అట్టి విశ్వ కర్మను, అతనిచే సృజింపబడిన ఓ జీవులారా! మీరును మేమును తెలిసికొన లేకున్నాము. ప్రత్యయ రూపమైన విశ్వకర్మ పరమేశ్వర తత్వము, లేదన గూడదు. సర్వవేదాంత వేద్యమైన ఈశ్వర తత్వమున్నది. జీవస్వరూపమైన ఆ తత్వమేల? తెలిసికొన కున్నా మనిన జీవులందఱు మంచువంటి యజ్ఞానముచేత కప్పబడినవారలు. మంచు యెప్పుడును దృష్టిని మిక్కిలిగా నిరోధింప జాలదు. బోధమాత్ర సమీపస్థితి లభించిన అంతయు వెలువడును. సర్వజీవులును అజ్ఞానముచే కప్పబడినవారే కాక. (నేను దేవుడను నేను మనుష్యుడిను ఈ క్షేత్రమునా యది. ఈధమునా యది) అను అబద్ధము లాడుచున్నారు. ఏ ప్రకారము చేతనైన ప్రాణము లను తృప్తి పొందించుచున్నారు. స్వర్గాపేక్షచే యజ్ఞాద్యుక్త కర్మలను చేయుచు సంచరించుచున్నారు. (ఐహికాముష్మిక భోగగర్వితులై మెలగు చున్నారు) అందుచే మిథ్యాజ్ఞాన పరాధీనులగు మీకు యథార్థ తత్వజ్ఞానము లేదు. ఏ పరతత్వము గుహవంటి హృదయ పుండరీకమునందుగూఢమైనదో ఆ తత్వము స్వర్లోకమునకంటెను భూమికంటెను దూరమునసున్న విలక్షణ మైనది మఱియు దేవతల చేతను దానవుల చేతను పొందబడక దూరమున నుండునది. (గురుశాస్త్ర విముఖులకు పొందశక్యము గానిది) ఏ గర్భము నందు సమస్త దేవతలు గూడ ప్రవర్తించిరో? ఆ కంప్యోన్నామక గర్భమును, ఉదకములు ముందుగా ధరించినవి ఏ గర్భమునందీ సమస్త మగు ప్రపంచ మాశ్రయించి యున్నదో? ఏకమగు ఆ బీజము జన్మ

రహితమగు పరమేశ్వర తత్వము యొక్క నాభియందు స్థాపింపబడినది. ఆ బీజము వలన విశ్వకర్మ బ్రహ్మయై పుట్టెను. తరువాత రెండవవాడు గంధర్వుడయ్యెను. మూడవవాడు ఓషధీపాలకుడగు సోముడు పుట్టెను. తరువాత పరమేశ్వరుడు బ్రహ్మాండమంతయు వేఱు వేఱుగ సృష్టించెను. చక్షురాది ప్రాణ సముదాయమునకు ఉత్పాదకుడు ధీరుడు అగు ఆ విశ్వకర్మ మన సంకల్ప మాత్రముచే ప్రాణి కుపయోగపడు సాధనములగు స్వర్గ మర్త్య లోకములకు ఒకడాని కొకటి యనురాగముగ వర్తించునట్లు సృష్టించెను. ఎప్పుడు ప్రథమోత్పన్నములై చేష్టావంతములైన చరాది ప్రాణములు ధృఢవంతము లైనవో? వాని వెంటనే స్వర్లోకభూలోకములు విస్తరించినవయ్యెను. సర్వత్ర నేత్రములు గలిగినట్టియు, సర్వముఖములు గలిగినట్టియు, అంతటను బాహువులు కలిగినట్టియు, అంతటను పాదములు కలిగినట్టియు స్వయంప్రకాశుడు, అద్వితీయుడు అగు విశ్వకర్మ స్వర్గ మర్త్య లోకములను సృజించుచు నిమిత్త కారణమునై న ధర్మా ధర్మము లను బాహువులచే పతనశీలము లగు నుపాదాన కారణములతో జగత్తును స్వాధీన పరచుకొనుచున్నాడు. సర్వద్రష్టయగు విశ్వకర్మ స్వర్లోక భూ లోకములను సృష్టించు చున్నవాడగునేని ఆ విశ్వకర్మకు నివాసమేమి? ఉపాదాన కారణమేమి? అను ప్రశ్నము నందు ఈశ్వరుడు నిరపేక్షుడగుట వలన మఱియొక వస్తువు వలన సృష్టించినవాడు కానేరడు. ఇక నేమనిన తన మహిమచే తనే భూమిని, స్వర్గమును కల్పించును. (ఈ పరమేశ్వరుడు యోచింప శక్యము గానివాడు) అతని సాధనములకు వన మెక్కడ? దాని వేరేమి? అక్కడ నున్న శ్రేష్ఠమైన వృక్షమేమి? స్వర్లోక మర్త్యలోకము లెట్లు చేయబడినవి? అను ప్రశ్నలకు ఓ విద్వాంసులారా! మీ మనస్సుతో విచారించి యడిగితిరేని (ఆ విశ్వకర్మ) సమస్త భువనములను ధరించు చున్నవాడై యే స్థానము నధిష్ఠించెనో? అదియే స్థానము. (అన్నిటికి ఆధారభూతుడగు విరాట్పురుషుడు. సంకల్ప మాత్రము చేతనే సమస్త బ్రహ్మాండములను సృజించుచున్నాడు, అని భావము) ఓ విశ్వకర్మా! నీ సంబంధములై న స్థానములలో యేవి యుత్కృష్టములో? ఏవి

ధ్యమములో ? ఏవి యధమములో ఈ మూడు స్థానములను నీ ప్రియుల కొఅకు హవిర్ధాన విషయమై ఉపదేశించుము. స్వధోపలక్షితము లగు హవిర్లక్షణములుగల యో విశ్వకర్మ ! యజమానుని శరీరమును పొందినవాడవై స్వయముగా యజ్ఞములు చేయుము (నీ యనుగ్రహమును విడిచి యెవడు యజ్ఞము చేయగలడు?) ఆ పరమేశ్వరుడు మా సమీప మందున్న హవిస్సులను స్వీకరించు చున్నవాడును, సమస్త ప్రపంచము నకు సుఖము నిచ్చువాడును, మమ్మ రక్షించుట కొఅకు యోగ్యమైన వ్యవహారములు గలవాడును, అగును. కనుకనే మంత్ర రూపములగు వాక్కులకు ప్రభువగువాడును (బృహస్పతి యగువాడును) మా మనస్సు లతో గూడుకొనినవాడు, అగు నా పరమేశ్వరుడగు విశ్వకర్మను యజ్ఞము నందు రక్షణ కొరకు ధ్యానరూపముగా పిలుచుచున్నాము. ఓ విశ్వకర్మ ! ఆజ్యాది హవిస్సుచే మిక్కిలి వృద్ధిని పొందుచున్నవాడవై స్వయముగా యజ్ఞమును చేయుము. మా కంటె ఇతరులైన శత్రువులంతటను భ్రాంతిన పొందుదురు చాక! యజ్ఞములకు చేయువాడును, విద్వాంసుడును, అగు పుత్రుడు గలుగుగాక! ఓ విశ్వకర్మ ! హవిస్సుచే వృద్ధి పొందిన వాడవై నీవీ యజమానుని అన్యులకు రక్షకునిగాను, పరమైశ్వర్య యుక్తునిగాను, ఏవనిచేతను నవధింప శక్యముగాని వానిగను, చేయుము. ఆ యజమానుని కొరకు పూర్వప్రజలు స్వాధీన మగుదురు గాక ! ఋ యజమానుడు తపశక్తి గలవాడును, వివిధయాగ యోగ్యుడు ఏట్లగునో అట్లు చేయుము. సముద్ర స్వరూపుడును, కాంతుడును (ప్రకాశుడు) ప్రవహించుచున్న సమస్త నదులకు నాయకుడు ఉత్పాదకుడు అగు విశ్వకర్మ కొరకు నమస్కారము. ఆ విశ్వకర్మ కొఅకు సమస్త దిసములు అక్షయముగా ఆజ్యాదిహవిస్సులు హోమము చేయుమాగాక !

ఇట్లనుటచే పరమేశ్వరుడగు విశ్వకర్మయే జగత్సృష్టి స్థితిలయ ములకు కారణభూతుడై యజ్ఞకర్తయు, యజ్ఞభోక్తయు తానయై వెలయు చున్నటుల స్పష్టమగుచున్నది.

శ్రుతి॥ విశ్వకర్మా దిశాంపతిస్సనఃపశూన్పాతు సోఽస్మాన్ పాతు తస్మైనమఃప్రజాపతీరుద్రో వరుణోఽగ్నిర్దిశాం పతిస్సనఃపశూన్ పాతు సోఽస్మాన్ పాతు తస్మైనమఃII (యజు కాం 5 ప్ర 5 అ 5)

తా॥ సమస్త దిక్కులకు అధిపతియైన విశ్వకర్మ పరమేశ్వరుడు మమ్మ రక్షించుగాక ! మా పశువులను కాపాడు గాక ! మఱియు ప్రజా పతియును, రుద్రుడును, వరుణుడును, అగ్నియును వీరందఱును మమ్మ లను మా పశువులను కాపాడుదురు గాక! మఱియు శ్వేతాశ్వతరోపనిషత్! శ్రుతి॥ ఏషదేనో విశ్వకర్మా సదా జనానాం హృదయే సన్నివిష్టఃI

హృదామనీషా మనసాభిక్లప్తో య ఏతద్విదు రమృతా స్తే భవంతి ॥

అని విశ్వకర్మ మహత్వమును తెలియజేయుచున్నది.

విశ్వక ర్మోప నిషత్

శ్రీ గురుభ్యోనమఃI హరిఃఓం! సహనావవతు సహనౌభునక్తు సహవీర్యం కరవామహైI తేజస్వినా వధీత మస్తు మా విద్విషావహైఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిఃII ఓం విశ్వకర్మా దిశాంపతిస్సనఃపశూన్ పాతు సోఽస్మాన్పాతు తస్మై నమఃI ప్రజాపతీరుద్రో వరుణోఽగ్నిర్ దిశాంపతిస్సనఃపశూన్పాతు సోఽస్మాపాతు తస్మైనమఃIఅథ పురుషో హవై విశ్వకర్మణోఽకామయత ప్రజాన్సృజేయేతిI విశ్వకర్మణఃప్రాణో జాయతే I మనస్వేంద్రియాణిచ I ఖం వా యుర్జ్యోతిరాపఃపృథివీ విశ్వస్యధారిణీI విశ్వకర్మణో బ్రహ్మాజాయతేI విశ్వకర్మణో రుద్రోజాయతే విశ్వకర్మణో నారాయణోజాయతేI విశ్వకర్మణఃప్రజాపతయఃప్రజాయంతే

విశ్వకర్మణో ద్వాదశాదిత్యా రుద్రావసవ స్సర్వేదేవతా స్సర్వేఋషయ స్స
ర్వాణి ఛందాగ్ంసి సర్వాణి భూతాని వా । సముత్పద్యంతే విశ్వకర్మణి ప్ర
వర్ధంతే విశ్వకర్మణి ప్రవీయ్యంతే। ఓం అధనిత్యోదేవ ఏకో విశ్వకర్మాఽ
దే వానాం నామధా ఏకఏవ విశ్వకర్మా। ద్వి రాడ్విశ్వకర్మాస్వరాడిశ్వక
ర్మా। సమ్రా డ్విశ్వకర్మాఆధరుద్రో విశ్వకర్మా। బ్రహ్మా విశ్వకర్మా
శివశ్చవిశ్వకర్మావిష్ణుశ్చ విశ్వకర్మాశక్రశ్చ విశ్వకర్మా। డ్యావాపృ
థి వ్యాచ విశ్వకర్మా। కాలశ్చ విశ్వకర్మా। దిశశ్చ విశ్వకర్మా ।ఊర్ధ్వశ్చ
తశ్చ విశ్వకర్మా అగ్నిశ్చ విశ్వకర్మా ।ఊర్ధ్వశ్చ విశ్వకర్మా। అధశ్చ
విశ్వకర్మా । అవాంతరంచవిశ్వకర్మాఅంతర్బహిశ్చవిశ్వకర్మా। విశ్వ
కర్మణోనిరాకృతిః। విశ్వకర్మణ ఏవేదగ్ం సర్వంయద్భూతం యచ్చభ
వ్యం । నిష్కళంకో నిరంజనో నిర్వికల్పో నిరాఖ్యాత శ్శుద్ధా ద్వాంద్వైకో
విశ్వకర్మా । సద్వితీయోఽస్తికశ్చిత్। య ఏవంవేద । స విశ్వకర్మాఽవేద
వ తి సవిశ్వకర్మారేఽభవ తి । ఓమిత్యగ్రేబ్రహవేత్ స మఇతిపశ్చాత్
విశ్వకర్మణ ఇత్యుపరిష్టాత్। ఓ మిత్యేకాక్షరం। సమ ఇతిద్వేఅక్షరే। విశ్వ
కర్మణ ఇతిపంచాక్షరాణి । ఓం విశ్వకర్మణ ఇతి షడక్షరాణి । ఓం నమో
విశ్వకర్మణ ఇత్యష్టాక్షరపదం । యోహవై విశ్వకర్మణ ఇత్యేతాక్షరంపద
మధ్యేతి । ఆనుపబ్రువన్ త్సర్వమాయురే తి । విందతే ప్రాజాత్యా
రాయస్పోషం గాపత్యం । తతోఽమృతత్వ మశ్నుతే । తతోఽమృతమి
శ్నుతయ్యతి। యఏవంవేద । ప్రత్యగానందం బ్రహ్మపురుషం ప్రణవ స్వ
రూపం । అకారఉకారో మకారఇతి । తానేకధా సమధరత్ తదేతదోమ్ఇతి ॥

యముక్త్వా ముచ్యతే యోగీజన్మ సంసారబంధనాత్। ఓం నమో విశ్వ
కర్మణ ఇతిమంత్రోపాసకః సాయుజ్యం గమిష్యతి। తదిదంపరం
పుండరీకం విజ్ఞానఘనం। తస్మాత్తదిదంతావన్మాత్రం। బ్రహ్మణ్యో
విశ్వకర్మేమ్। సర్వభూతస్థమేకం విశ్వకర్మాణం। కారణరూప మకారపర
విశ్వబ్రాహ్మణ్యం। పదంవిష్ణ్వాఖ్యమితి తేఽసి విశ్వకర్మణ్యోపనిషదం।
యోహవై విశ్వకర్మణ్యోపనిషదమధీతే। సర్వేభ్యోపాపేభ్యో విముక్తో
భవతి। స సర్వేభ్యో విముక్తః సర్వాన్ కామానవాప్నోతి। బ్రహ్మ
త్వంచ గచ్ఛతి। ఇత్యుపనిషత్। ఓం సహనావవతు .... వహై॥

మత్తకోకిలావృత్త విశ్వకర్మాష్టకమ్

శ్రీకరార్చిత సత్య శాశ్వతలోక నిర్మితనిర్జరా।
పాకశాసన పద్మజాది సురాసురార్చిత భాస్కరా।
ఏకమేవహి బ్రహ్మమూర్తి పినాకసంస్థిత శంకరా।
లోకవర్జిత బంధునామక విశ్వకర్మజగత్ప్రభో॥ 1

సర్వనాయక సర్వదాయక సర్వసాక్షి మహేశ్వరా।
సర్వరాజిత సర్వపూజిత సర్వకార్యధురంధరా।
సర్వశిక్షక సర్వభక్షక సర్వరక్షక శ్రీకరా।
సర్వసద్గుణ సర్వనామక విశ్వకర్మజగత్ప్రభో॥ 2

స్వర్ణరూప సువర్ణలోక సుపర్వకాంతి మనోహరా।
వర్ణరాజిత వర్ణవర్జిత వర్ణరాజవిభాకరా।
వర్ణవాచక వర్ణసంభవ వర్ణవేదజటాధరా।
వర్ణవర్ణాతీత వర్ణన విశ్వకర్మజగత్ప్రభో॥ 3

మంత్రనిగ్రహ మంత్రసంగ్రహ మంత్రమాయజ సంహరా।
మంత్రచేతన మంత్రనూతన మంత్రసంశయ శేఖరా।

మంత్రరాజిత మంత్రపూజిత మంత్రవేద విశారదా ।
మంత్రబంధుర మంత్రనామక విశ్వకర్మజగత్ప్రభో ॥ 4

హారఘోర విదారదూర విచారనిస్వన మంజులా ।
ధీరవార్ధిగభీర మోహవిదూర చిన్మయచిత్కళా ।
సూరిసారవిహారకల్ప విచారకారణ సత్ఫలా ।
మేరునిర్మిత మేఘువాహన విశ్వకర్మజగత్ప్రభో ॥ 5

విశ్వచారణ విశ్వపూరణ విశ్వధారణ నిశ్చయా ।
విశ్వభూషణ విశ్వపోషణ విశ్వపోషణ చిన్మయా ।
విశ్వతారణ విశ్వకారణ విశ్వధారణలీలయా ।
విశ్వహారణ విశ్వనామక విశ్వకర్మజగత్ప్రభో ॥ 6

మంగళాకర మంగళాధర మంగళాసన పంచకా ।
మంగళస్థిత మంగళప్రద మంగళాంగవిరాజితా ।
మంగళాయత ఇష్టదాయక మంగళాకరనామకా ।
మంగళాయ తతుంగనామక విశ్వకర్మజగత్ప్రభో ॥ 7

కల్పపావన కల్పజీవన కల్పభావ నమోస్తుతే ।
కల్పపాలన కల్పఖేలన కల్పజాంగ నమోస్తుతే ।
కల్పనాకృత కల్పసంయుత కల్పకల్ప నమోస్తుతే ।
కల్పకాండవ కల్పనామక విశ్వకర్మజగత్ప్రభో ॥ 8

—0—

సమాజమువారి యేకగ్రీవానుమతిన వయోజ్యేష్ఠులును, కర్మజ్యేష్ఠులును, విద్యాధికులును, వేదవేదాంగ సకలధర్మ ప్రవర్తకులును, అగు గోదావరిజిల్లా యేలూరుతాలూకా చేటపర్తిగ్రామ కాపురస్థులగు బ్రహ్మశ్రీ గుండు సుబ్రహ్మణ్యాచయనులుగారు ఈక్రింది ఉదహరించిన ప్రకారము తీర్మానించిన వివరము.

"సత్యంబ్రూయాత్, ప్రియంబ్రూయాత్, నబ్రూయాత్, సత్యమపియమ్"

అర్జీదారు	ప్రతివాదులు
బాహుబలేంద్రుని అగ్రిహారము	బాహుబలేంద్రుని అగ్రిహారము
పౌరుషేయ బ్రాహ్మణుడు	శ్రీవైశ్యసంఘమువారు
అహోబిల గోత్రము	అందలి కలసి
వింజవరపు శంభులింగాచార్యులుగారి	అగ్రితాంబూలాపేక్షకులు
పుత్రుడు సుబ్రహ్మణ్యాచార్యులు	
(పాకయాజి)	
క్రీ. శ. 1899	బ్రహ్మశ్రీ బొమ్మకంటి జోగిచయనులుగా
వికారి సం,	రొనర్చు నాచికేతు క్రతుసమాగత సభామండపము

సభాతీర్మానము

(1) విశ్వకర్మను గూర్చి ఋగ్వేదాష్టమాష్టక తృతీయాధ్యాయాంతమున ద్వితీయ, తృతీయ మంత్రపర్యంతము, కృష్ణ యజుర్వేద తైత్తిరీయ సంహితయందు చతుర్థకాండ షష్ఠప్రపాఠక ద్వితీయానువాకము సందలి మంత్రములును,

ప్రతి ॥ య ఇమాంవిశ్వాభువనా నిజుహ్వ దృష్టిర్హోతా నిషసాద పితానః ॥

అనే ప్రారంభించిన మంత్రము లన్నియును ఆయన పరాత్వరత్వమును చెప్పుచున్నవి.

(2) యజుర్వేదము 5 వ కాండము, 5 వ ప్రపాఠకము, 5 వ అనువాకమున

ప్రతి॥ విశ్వకర్మాదిశాం పత్తిస్పనః ప్రకూవ్ పాతు సోస్మాన్పాతు తస్మై నమః ॥ అను మంత్రమున జగద్రక్షకత్వము కనుపడుచున్నది.

(3) శ్వేతాశ్వతరోపనిషత్ 4 వ అధ్యాయము

శ్రుతి॥ ఏషదేవో విశ్వకర్మా మహాత్మా। సదాజనానాం హృదయేసన్నివిష్టః
హృదామనీషా మనసాభిక్లృప్తోయ ఏతద్విదు రమృతా స్తే భవంతి ॥
అను ఉపనిషద్వాక్యములలో సర్వజగ దంతర్యామి యగు పరబ్రహ్మత్వము గోచరించుచున్నది.

(4) నిరుక్తము ఉత్తరషట్కము 10వ అధ్యాయము 3 వ పాదము 25 వ ఋక్

ఋగ్వేదము 8 వ అష్టకము 3-16-2 (విశ్వకర్మ సూక్తఋక్.)

విశ్వకర్మా విమనా అద్విహాయా ధాతా విధాతా పరమోత సందృక్। తేషా మిష్టాని సమిషా మదంతి యత్ర సప్తర్షీన్ పర ఏక మాహుః ॥

తా॥ విశ్వకర్మ అన్నిచోటులను అప్రతిహతమైన ప్రజ్ఞ గలవాడును సర్వస్రష్ట సర్వద్రష్ట సర్వవ్యాపక శక్తులతో సప్తర్షులకు సమస్తమైన కోరికల నెరవేర్చువాడనియును తెలియుచున్నది.

(5) యజుర్వేదము 3 వ అధ్యాయము 4 ప్ర 7 వ అనువాకము

శ్రుతి॥ ప్రజాపతి ర్విశ్వకర్మా మనోగంధర్వ స్తస్య ఋక్సా మాన్య ప్సరసో వహ్నయః ॥

భాష్యము॥ ప్రజానాం పాలకః ప్రజాపతిః, విశ్వం కర్మకరణీయం యస్యా సౌవిశ్వకర్మా తాదృశో మనోనామకః కశ్చిద్గంధర్వః తస్యచఋక్సా మదేవతాచార్యాః, తాశ్చసౌందర్యం వహంతీతి, వహ్నయఇత్యుచ్యంతే॥ తైత్తిరీయ బ్రాహ్మణ ద్వితీయాష్టకమునను. శ్రుతి॥ ప్రజాపతి ర్విశ్వకర్మా అని యున్నది.

(6) పురాణములలోను-వాయుపురాణము ఉత్తరభాగము 22 వ అధ్యాయము

శ్లో॥ బృహస్పతేఽస్తు భగినీ, వరస్త్రీబ్రహ్మచారిణీ,
యోగసిద్ధాజగత్కృత్స్నా, మసక్తాచరతేసదా. (15)

పర్భాసస్యతు సాధార్యా, వసూనామష్టయస్యతు,
విశ్వకర్మాస్తుతస్తస్యాం, జాతః శిల్పి ప్రజాపతిః. (16)
త్వష్టావిరాజో రూపాణాం, ధర్మపౌత్రీ ఉదారధీః,
కర్తాశిల్ప సహస్రాణాం, త్రిదశానాం చవాస్తుకృత్. (17)

యః సర్వేషాం విమానాని, దేవతానాం చకారహ.
మానుషాశ్చోప జీవంతి, యస్యశిల్పం మహాత్మనః. (18)

దేవాచార్యస్య మహతో, ధీమతో విశ్వకర్మణః,
విశ్వకర్మాత్మజశ్చైవ, విశ్వకర్మమనుపిసుతః. (19)

సరేణు రితివిఖ్యాతా, స్వసా తస్య యవీయసీ,
త్వాష్ట్రీసాసవితుర్భార్యా, పునఃసంజ్ఞేతి విశ్రుతా. (20)

తా॥ బృహస్పతియొక్క తోబుట్టువగు యోగసిద్ధయను నామెను, వసువులలో ఎనిమిదవవాడగు పర్భాసునకిచ్చి వివాహము చేసిరి. ఆమెకు శిల్ప ప్రజాపతియగు విశ్వకర్మ కుమారుడుగా బుట్టెను. అతడు సృష్టికర్త, శిల్పనిర్మాణములో నగ్రిగణ్యుడు, దేవయానములు, దేవతాగృహములు మున్నగు లోకోపకార కార్యము లనంతముగ చేయువాడయ్యెను. ఇంతేకాక దేవతల కెల్లరకు ఆచార్యుడాయెను. ఆవిశ్వకర్మకు త్వష్టృవిశ్వకర్మయు-మనువు-అను నిరువురు సుతులు కలిగిరి. అందు త్వష్టయొక్క పుత్రిక సంజ్ఞ యను నామె సూర్యునకు భార్యయయ్యెను. ఆమె కుమారుడు యముడను పేరుగల ధర్మడు జనించెను. త్వష్టృ విశ్వకర్మకు చెల్లెలగు సరేణువను నామెయును శక్తి సంపన్నురాలయ్యెను. అనియున్నది. కనుక బృహస్పతినికూడ తీసివేయునంతటి పైత్యాధిక్యము చెల్లునా ?

7) మహాభారతము ఉద్యోగపర్వము -

శ్లో॥ త్వష్టాప్రజాపతీహ్యాసీ ద్దేవశ్రేష్ఠో మహాతపాః ॥

8) మత్స్యపురాణము 5 వ అధ్యాయము -

శ్లో॥ విశ్వకర్మా ప్రభాసస్య, పుత్రఃశిల్పి ప్రజాపతిః ॥
ప్రాసాదభవనోద్యాన ప్రతిమా భూషణాదిషు.
తడాగారామ కూపేషు సుతఃసోఒమరవర్ధకీ ॥

అని ప్రసిద్ధి యుండెనుగదా: విశ్వకర్మ ప్రజాపతిత్వము నిత్యమైయున్నది.

9) శ్రీమద్భాగవతము 8 వ స్కంధము 15వ అధ్యాయము -

శ్లో॥ భూషణాని విచిత్రాని. విశ్వకర్మ ప్రజాపతిః,
హారం సరస్వతీపద్మ మజోనాగాశ్చ కుండలే ॥

విశ్వకర్మ ప్రజాపతియనియే వర్ణించినాడు.

10) మహాభారతము-ఆదిపర్వము-62 వ అధ్యాయము -

శ్లో॥ ప్రభావనోఒమ్త భార్యాయాం, వసూనామష్టమస్యహ,
విశ్వకర్మామహాభాగ, జజ్ఞేశిల్పి ప్రజాపతిః ॥
మనుష్యాశ్చోపజీపంతి, యస్యశిల్పం మహాత్మనః,
పూజయంతిచ యంనిత్యం, విశ్వకర్మాణమవ్యయమ్ ॥

నిత్య పూజితుడని యుండెను.

11) స్కందపురాణము, కాశీఖండము-76 వ అధ్యాయము -

శ్లో॥ విశ్వకర్మా భవత్పూర్వం బ్రహ్మణస్త్వ పరాతనుః,
త్వష్టుఃప్రజాపతేః పుత్రోఃి, నిపుణఃి సత్వకర్వసు ॥

విశ్వకర్మ సమస్త కార్యములలో నేర్పరి యనుచున్నాడు.

12) లింగపురాణము 72వ అధ్యాయము -

శ్లో॥ అధరుద్రస్య దేవస్య నిర్మితో విశ్వకర్మణా,
సర్వలోక మయోదివ్యో రధోయత్నేన సాదరమ్ ॥

అని విశ్వకర్మ శిష్యునకు రథమును చేసియిచ్చినట్లగపడు చున్నది.

13) శివపురాణము 23వ అధ్యాయము -

శ్లో॥ సర్వదేవమయం దివ్యం రథం పరమశోభనమ్.
రచయామాస విశ్వార్థం విశ్వకర్మా స్వయంతథా ॥
25) సర్వభూతమయశ్చైవ సౌవర్ణం సర్వసమ్మతమ్ ॥
రథాంగం దక్షిణం సూర్యం వామాంగం సోమఏవచ ॥

26) ఇందు విశ్వకర్మయొక్క రథనిర్మాణము వివరింపబడినది.

14) ఋక్ ఆ 1, అ 2, వ 31 మం. 16 శ్రుతి

శక్వరింద్రః పోపృధద్బ్రహ్మగాయనాన దద్భిః శాశ్వ నుద్భర్ధనాని । సనో
హిరణ్యరథం దంసనా వాన్సనః సవితా సనయే సనోదాత్ ॥

భాష్యం॥ తుష్టేనేంద్రేణదత్తం హిరణ్యరథం అనయాపశ్రితి టగాశ్రిహ ।
ఇందును రథవర్ణన మున్నది.

15) స్కాందపురాణ నాగరఖండ విశ్వకర్మోపాఖ్యానము 6వ అధ్యాయము.

శ్లో॥ విశ్వకర్మ సుతాహ్యేతే రథకారస్తు పంచచ ।
పాషాణచారుకం టంకం సౌవర్ణం దశకంతథా ।
కాష్టంచ నవలోహాని రథకృద్భ్యో దదౌవిభుః ।
రథకారాస్తథాచక్రుః పంచకృత్యాణి సర్వదా ॥

అని రథకారశబ్ద ముపయోగించబడినది.

మఱియు రథకారాధి కరణము అను గ్రంథమున 35 వ సభ్యుడు అనకాపల్లి గ్రామవాసి శ్రీవీరవల్లి శ్రీనివాసాచార్యులుగారు స్కాందపురాణ నాగరఖండ పంచమాధ్యాయ శ్లోకబలమధికమగుట చేతను, సృష్ట్యాదినుండి విశ్వకర్మపరంపరగా వచ్చుచున్న రథకారశబ్దమును తొలిసిపుచ్చుటకు వీలు

కాదనియును, నిన్న మొన్నటి అమరుకు సంకరజాతి కిట్టిపేరుపెట్టుట తెలివి మాలిన పనియనియును, రథకార బ్రాహ్మణశబ్దము సిద్ధాంతకౌముదికంత పూర్వమునుండి యుండుటచేతనే అంగీకరింపబడినదనియు, నిర్ణయించి యుండిరి. ఆరధకారాధికరణమునందే ముంగొడగ్రిహారనిలయ శ్రీముక్కా మల భవానీశంకరశాస్త్రిగారు బ్రహ్మవైవర్త పురాణమును వరాహపురాణ మును శిల్పశాస్త్రములను శిల్పలక్షణములను బహువిధాగమములను, ఋగ్వే దాది శ్రుతులను, జ్ఞప్తిచేయుచు విశ్వకర్మయ బ్రాహ్మణుల శ్రేష్ఠత్వ రథ కార బ్రాహ్మణపదమును కదలింప దగినవి కాదని ధ్రువపరచిరి.

16) సుబ్రహ్మణ్యాచార్యులు ఈసమాజముతో విజ్ఞాపనము చేసికొన్నది దేని విషయమై ?

పౌరుషేయ బ్రాహ్మణులము, ప్రథమవర్ణమైన మాకు పూర్వము నుండియున్న శ్రేష్ఠతను విచారించక లోకులు మూడవ వర్ణమువారగు వైశ్యులను మాకంటెముందు సత్కరించడమునకు ప్రయత్నించుటము చాల అన్యాయము కాబట్టి సమస్తము తెలిసిన మీరలు మీ శాస్త్రపరిశీలన పూర్వ కముగా న్యాయమును కలుగజేసి అట్టి ధర్మములను లోకమున కెఱుకపఱి చెదరు గాక. మీ సర్వశాస్త్రపారంగ తత్వమును లోకము సంతోషించి మీ తీర్మానము ప్రకారము ప్రవర్తించుచుందురుగాక యని ప్రార్థన.

(17) క్రీ. శ. 1751 విజయనగర మహారాజావారి పండిత మహా సభలో రథకారాధి కరణసందలి 41 వ సభ్యుడు శ్రీ లింగంగుంట రామ శాస్త్రిగారు చెప్పిన వైవస్వత పురాణములో భీమ కృష్ణ సంవాదములో

శ్లో॥ సూత్రధారావజహరీ త్రిపురారిర్మహానటః ।
తస్యాంసభాయా మధిపో విశ్వకర్మగురుర్మతేః ॥

రామపాద రజ స్పర్శా దహల్యాభూన్మహాసతీ ।
విశ్వకర్మావ మర్శాత్త చ్ఛిలాదైవత్వ మాగతా ॥

శివస్య ఫాలనేత్రాగ్ని శ్శాపొగౌతమ సన్మనేః ।
వ్యర్థతాంయాతి నోవైతి విశ్వకర్మ విరోధవాక్ ॥

విష్ణోశ్చక్రం వజ్రివజ్రం బ్రహ్మాస్త్రం కాలదండకః।
కదాచిద్విఫలంవా స్యా న్న విరోధాహిశిల్పినః ॥

సర్వంజగదిదం పూర్వం సపురగ్రామపత్తనం ।
నిర్మితం శిల్పినావిశ్వ కర్మణా కరుణాత్మనా ॥

దేవతానాం మనుష్యాణాం యక్షాణాం రక్షసామపి ।
సాధనైః పురనిర్మాణం నిర్మాయ విధినాసహ ॥

విశ్వకర్మా సుశిల్పజ్ఞః పురాభూ ద్విశ్రుత స్తథా ।
తస్మా జ్జగదిదం పమ్యక్ విభాసేన ప్రతిష్ఠితమ్ ॥

యోవిశ్వకర్మా శిల్పజ్ఞః ప్రబభౌతస్య పత్కులాత్ ।
సంభూత స్తద్వతేవాద్య రథకారఇతిశ్రుతిః ॥

సౌధన్వారథకారశ్చ వేదేషుపరినిష్ఠితః ।
తస్యయజ్ఞాధికారిత్వం తత్తై్రవవిధిచోదితమ్ ॥

విశ్వకర్మ బ్రహ్మకులా జ్జాతత్వా త్తస్యవైదికం ।
కర్మైవ రథకారస్య వేదమార్గేణ చోదితమ్ ॥

ప్రోక్తం నిఘంట్వంతరేషు సంకరోరథకారకః ।
ఇతిత్రయీపరిచితి విహానోఽమరసింహకృత్ ॥

వర్షాసురథకారస్య యజ్ఞోవై ప్రతిపాదితః ।
ఋగ్వేదేన వతస్యాద్య యజ్ఞకర్మత్వమీడితమ్ ॥

వైదికాచారనిరతో రథకారోవినిశ్చయః ।
విశేషతోవిధానాచ్చ వేదేనిస్సంశయోభువి ॥

ఆజ్ఞానా త్వక్ష్యతే లోక స్తత్త్వం కేనాపి వేదితం।
గతానుగవికోలోకో వలోకఃపారమార్థికః ॥

బృహస్పతేఽస్తుభగినీ యోగసిద్ధిరితిస్మృతా
తస్యాఃప్రభావసుర్భర్తా సాలతిఃస్యాద్బృహస్పతేస్తథా ॥
పుత్రఃస్యాద్విశ్వకర్మేతి యోగసిద్ధేఃప్రభావసోః ।
దేవానాంశిల్పకారస్య త్వష్టాభూద్విశ్వకర్మణఃll
త్వష్టపుత్రోవిశ్వరూపఃత్రిదశానాం పురోహితఃl
ముఖవచ్చాపిదేవానాం రథకారాభవంతియేll
తేసర్వే శిల్పినఃపుత్రాఃవిశ్వకర్మప్రజాపతేః ॥
ముఖమోరథకారాశ్చ సోధన్వాన ఇతిక్రమాత్ ॥
ముఖమోదారుకారాశ్చ కాంస్యకారాస్తథైవచ ।
అయస్కారాఃస్వర్ణకారాఃశిలాకారాశ్చపంచధా ॥
భవంతి జాతయోహ్యేతా పంచానాం యాగసత్క్రియాఃl
విహితంవిప్రవన్నిత్యం ముగ్వేదబ్రాహ్మణేవచ ॥

తా॥ ఒకప్పుడు బ్రహ్మ విష్ణులు సూత్రధారులుగను, శంకరుడు ముహాసటుడుగను, ఏర్పడిన సభకు ఆధిపతియును, గురువు విశ్వకర్మ యుండెను. రామపాద రజఃస్పర్శవలన మహాశిల అహల్యా రూపము గొందెను. అయ్యది విశ్వకర్మ స్పర్శవలన దేవత్వమును పొందెను. అనగా గౌతముడు తనభార్యను శిలారూపము గమ్మని శపించెను విశ్వకర్మ మాహాత్మ్యమువలన అది దేవత్వమొందుటచే గౌతమశాపము వ్యర్థమైన దని యెఱుంగదగినది. శివుని ఫాలనేత్రాగ్నియు, గౌతమునియొక్క శాపమును, వ్యర్థమగును. విశ్వకర్మ విరోధకార్యము వ్యర్థముకానేరదు. మఱియు విష్ణుచక్రము, ఇంద్రుని వజ్రాయుధము, బ్రహ్మదండము, యమని దండము, ఇవి యొకానొకప్పుడు విఫలమగును గాని శిల్పి ప్రజాపతి విరోధం బెప్పుడును సఫలంబు గానేరదు. పూర్వమండీ జగమంతయు పట్టణ ములుగను గ్రామములుగను, దయార్ద్రహృదయుడై విశ్వకర్మ నిర్మించెను. విశ్వకర్మ బ్రహ్మతోగూడినవాడై దేవతలకును, మనుష్యులకును

మనుష్యులకును, రాక్షసులకును, ఆయాసాధనములతో పురనిర్మాణం బుల నొనర్చెను, విశ్వకర్మ సమస్త శిల్పముల నెఱిగినవాడై యుండెను. ఆవిశ్వకర్మవలననే చతుర్ముఖుండు జగంబును చక్కగ నేర్పరచెను, ఏ విశ్వకర్మ శిల్పంబులను దెలసి విధాతకు సాయంబొనరించి సకలలోక పూజ్యుండై ప్రసిద్ధిచెందెనో ? ఆవిశ్వకర్మ వంశమునందు జన్మించి యా మహనీయునివలె సమస్త శిల్పములందు సమానులై రథకారబ్రాహ్మణులు లోకవ్యాప్తి చెందిరి. తద్వంశజనితులగుటజేసియే యిప్పటివారును రథకార బ్రాహ్మణులైరి. సౌధన్యులు, ఋభువులు, సూరచక్షులు మొదలగువారు వేదప్రసిద్ధిగల రథకారబ్రాహ్మణులు వారలకు యజ్ఞాధికారంబు వేదంబుల యందు సిద్ధాంతమై యున్నది. ఇట్లుండ రథకారబ్రాహ్మణులు సంకరులని అమరుండు తజ్జాతివిరోధుంచై తననిఘంటువునందు వ్రాయుటవలన అతని వేదవేదాంత పాండిత్యము బ్రద్దలయ్యెను. కాని అందువలని ఏతద్బ్రాహ్మ ణుల వైదికాధికారమున కేకొఱంతయు వాటిల్లదు వేదవిధు లెఱుంగని వా రెట్లు వచించినను దానివలన హానికలుగ నేరదు. వేదవేత్తలట్లు పలుకుటకు పూనరు. "వర్షాను రథకారః" అని రథకారబ్రాహ్మణుల కాధానవిధి వేదము నందే ప్రతిపాదింపబడి యున్నది. "ఋభూణాంత్వా దేవానాం వ్రతపతేనా దధామీతి రథకారస్య" అను దానిని ఋగ్వేదమున విశ్వకర్మ వంశపారం పర్యమును చూపుచుండుటచేతనే వారివైదికత్వము స్థిరమై యొప్పుచున్నది. త్వష్టదేవ పురోహితుడు ఆత్వష్టకుమారుడు విశ్వరూపుడు దేవపురోహితుడు అయి యుండగా జ్ఞానహాన్యా దొకానొకకు వచించినంతనే అది ప్రపంచ మంతటను వ్యాపింపగలుగునా: యజ్ఞమునందలి హవిర్భాగమును ఇంద్రుడే తఱుచుగను వేఱొక సామాన్య దేవశిల్పికికూడ హవ్యమును సంపూర్ణశ్రద్ధ భక్తులతో నిచ్చెను, మఱియు బృహస్పతికి తోబుట్టువగు యోగసిద్ధి. ఆమె భర్త విభావసుడు. ఆమె కుమారుడు విశ్వకర్మ బృహస్పతికి మేనల్లుడు. అతడు దేవతలకు శిల్పాచార్యుడై ప్రకాశించెను. ఆవిశ్వకర్మ ప్రజాపతి యయ్యెను. అతని పుత్రుడు త్వష్ట. ఆత్వష్టకు సుతుడు విశ్వరూపుడు వీరలు వంశపారంపర్యముగ పంచశిల్పవృత్తులను చేయ నారంభించిరి, విశ్వరూపా

చార్యుడును దేవగురువై యుండెను, ఋభువులు మొదలగు వారలెల్లరును విశ్వకర్మ సంతతియే అయియున్నారు. వేదమంత్రములలో యజుర్వేద బ్రాహ్మణమునందు "అంగిరసాంత్వా దేవానాం భృగూణాం త్వా దేవానాం" అనునట్లు "ఋభూణాం త్వా దేవానాం" అను మంత్రమున ఋభుబ్రాహ్మణులైన వీరందఱికిని యజ్ఞాదిసత్క్రియాధికారము వేదచోదితంబని సిద్ధాంతము. విశ్వకర్మ పరమేశ్వరుని ఆదిపురుషునిగా సర్వశక్తులు కలవానిగా నిరూపించినారు.

18) రథకారాధి కరణమున 44 వ సఫ్యుడు. అనకాపల్లి గ్రామ నిలయుడు. శ్రీవీరవల్లి శ్రీనివాసాచార్యులుగారు "అథరథకార బ్రాహ్మణానాం వైశ్వకర్మ శబ్దవ్యుత్పత్తి పూర్వకం వ్యాఖ్యాస్యామః, తద్యథా వైఖానసాదీనాం విఖనసాపత్యత్వేన వైఖానసత్వం, యథాయాజ్ఞవల్క్యస్యాపత్యత్వేన యాజ్ఞవల్క్యత్వం, ఏవమేవ రథకారబ్రాహ్మణాదీనామః విశ్వకర్మాపత్యత్వేన వైశ్వకర్మత్వం కించ. యథాయాజ్ఞవల్క్యాదీనామృషిత్వేన ప్రసిద్ధినామానో విఖనసాచయః, ఏవం రథకారాది పంచానామపి ఋషిత్వేన ప్రసిద్ధివిశ్వకర్మనామచ.

తా॥ పిమ్మట రథకారబ్రాహ్మణులయొక్క వైశ్వకర్మశబ్దవ్యుత్పత్తిని సదృష్టాంతముగ వచించెదము. వైఖానసాదులు విఖనస సంప్రదాయమగుటంజేసి వైఖానసులగుబయు. యాజ్ఞవల్క్యాదులు యాజ్ఞవల్క్యసంతానంబగుటవలన యాజ్ఞవల్క్యులనియు చెప్పుటవలన రథకారులును విశ్వకర్మసంతానంబగుటంజేసియే వైశ్వకర్మణులని ప్రసిద్ధము, మఱియు వైఖానసాదులకు ప్రసిద్ధినామంబు కలిగినటుల రథకారబ్రాహ్మణు లేగురికిని ఋషియగుటవలన విశ్వకర్మయును ప్రసిద్ధినామంబుగలవాడు. అనగా వృత్తిపర్యాయముగ రథకారులగు నీబ్రాహ్మణ పంచకమునకు విశ్వకర్మ మూలపురుషుడని యెరుగదగినది. జగత్ప్రశస్తియగు విశ్వకర్మ వంశమువార పంచవృత్తులు శాశ్వతమై యుండగా ఏరేణువుమాదిరిగనోయున్న అమరుని చెప్పుకొనుట యెట్లున్నదనగా. గంధకమునకు పార్వతి నామమున్నంత

మాత్రముకున అది పార్వతీదేవి యగునా? పార్వతీదేవిని తీసికొనివచ్చి గంధ కముననతో పొట్టుట వెల్లునా? సంకీర్ణ సంకర జాతులకును, రథకారశబ్దము నకును సంబంధమేమి కలదని సిద్ధాంతకౌముదియందు శ్రీభట్టోజీ దీక్షితులు మహాపండితులు "రథకారో నామ బ్రాహ్మణః" ఇచట నామ అనుశబ్దము అవ్యయము. "హిమాలయోనామ నగాధిరాజః" అనగా హిమమునకు నివాసమై ప్రసిద్ధికెక్కిన పర్వతరాజమను యర్థము. ఉదాహరణమున "తంతువాయోనామ క్రిమిః" అనగా జాతియందు పురుగు తన వ్యాపారము తంతువాయని క్రమమును తెల్పుచున్నది, కనుక "తంతువాయోనామ క్రిమిః' అని మహాపండితులు నిర్ణయించినారు, లోకవ్యవహారములో "మన్మథనామ సంవత్సరం" అనుట అనవసరమేకదా? మన్మథ సంవత్సర మనిన చాలదా? అనగా శాశ్వతప్రసిద్ధి కలదని గౌరవవాక్యము. వేదములు పురాణములు వ్యాకరణము కర్మములు ఎన్నియో కనుపించుచుండగా బౌద్ధ మతస్థుడయ్యు బుద్ధిబలమును తగ్గించుకొనిన అమరుని శబ్దనిర్ణయమే వీధికి వచ్చి పెద్దలలో దూషింపజేసినది.

ఇట్టిస్థితిలో విజ్ఞానేశ్వరుడు తన జాతివివేకమను గ్రంథమున 'తస్య ఉపనయనాది సర్వం కార్యంవచనాత్' అనియు, అతడే మరల బృహజ్జాతి వివేకమున "నైవోపనయ నంతస్య శూద్రధర్మాబహిష్కృతః" అనియు బుద్ధిపై పుల లంపములు తిని తప్పురికార్డు సృష్టించుచు వచ్చుచున్న యది కాలవతె వ్రాసినందున అవిజ్ఞానము-వినతజ్ఞానమైనదని తెలియబడుచున్నది కనుక విశ్వబ్రాహ్మణులు బ్రహ్మ ముఖోద్భవులనుటకు పుష్కలమైన వేదపురాణేతిహాసాదుల వలన తెలియుచున్నది, కనుక సమస్త విధులును బ్రాహ్మణధర్మ్యముగనే వచ్చుచున్నవి.

19) పిదప రథకారబ్రాహ్మణులనియు, విశ్వబ్రాహ్మణులనియు, పాంచాలబ్రాహ్మణులనియు, ఐదువృత్తులుండుటచే ఒక్కొక్కరు ఒక్కొక్క

వృత్తినే ఆచరించుచున్నందున కమ్మరము, కంచరము-వడ్రము-కాసెము-స్వర్ణకారకము మున్నగుఉపనామములు కలిగినను ఈఅన్నిటికిని మూలము విశ్వబ్రాహ్మణపదమే! ఈవిశ్వబ్రాహ్మణ వాక్యముమధ్యమపదలోప సమాసములతో చేరినది. శాకపార్థివవత్. ''శాకప్రియపార్థివః'' అనురీతిగా (విశ్వకర్మ బ్రాహ్మణులను అర్థముగలది) సంస్కృతములో ఇట్టిపదములనేకములు కలవు. 'కాళిదాస' నామములను దిద్దింపగలమా? 'త్రియంబకం యజామహే' అను మంత్రమును సవరించగలమా ?

20) వీరిపంచవృత్తులు పంచబ్రహ్మల నాటినుండియును కలవు.

21) వీరికి దేవాలయాది ప్రతిష్ఠలయందును, యజ్ఞాదులలోను, ఇష్టకోపధానమందును, ఇతరమైన యేకార్యముల యందయినను, రాజ్యపరిపాలనా పట్టాభిషేకమందును, సత్కరింపవలసినట్లు శాస్త్రములు చెప్పుచున్నవి,

22) వాస్తుపూజయందు శ్లో॥ వాస్తుపూజా విహీనశ్చ సూత్రధారైర్వినాయది, సప్తజన్మభవేత్కుష్ఠీ సకర్తానరకం వ్రజేత్॥ అనియును

శ్లో॥ యఃపూజయేద్వాస్తు మనేనభక్త్యా, నతస్యదుఃఖం భవనీహకించిత్,
జీవత్యసౌ వర్ష శతంసుఖేన, స్వర్గేనర సిష్ఠతి కల్పమేతమ్॥ అనియును

శ్లో॥ వాస్తుపూజన సాహిత్యం స్వయంగృహ్ణాతి సర్వశః॥ అనియును మత్స్య పురాణమున చెప్పబడియున్నది.

''యజ్ఞకర్మణి యేవ్యగ్రాః పూరుషాం శిల్పినస్తథా,
తేషామపి విశేషేణ పూజా కార్యా యధా క్రమమ్॥

అని రామాయణమునందును విశ్వబ్రాహ్మణులకు విశేషగౌరవము చెప్పబడియున్నది,

ప్రాచీన రధకారాధికరణమున 46వ సభ్యుడు కారంచేటి అర్కాచయసు లుగారి వ్యాఖ్యానము,

[illegible]) ఏతికి యున్నవి సమస్త కార్యములకు ఆధారాధికారము వర్షర్తు
వు [illegible] చెప్పబడియున్నది. అనగా వసంతర్తువుకాక శ్లో॥ శమోదమ స్తపశ్శౌ
చం, [illegible]వమేవచ, జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం, బ్రాహ్మకర్మ స్వభా
వజమ్॥ అని బ్రాహ్మణులలో వందలు వేలుగల లోకోపకారశక్తు లుత్పన్న
[illegible] శిల్పియగుచున్నాడు. సామాన్యోక్తి శ్లో॥ క్షుద్రకోటి సహస్రాణా
మే[illegible] ప్రతిష్ఠితం, విప్రకోటిసహస్రాణా మేకశిల్పి ప్రతిష్ఠితమ్॥ అను
టలో మన మూహింపదగిన యంశము ఒక్క మహానుభావుడైన శిల్పి వేల
[illegible]బ్రాహ్మణులు పూజాపురస్కారములు చేయించుచుండుట లక్షలకొలది
[illegible] మహాక్షేత్రముగా తలంచి యెంతటి శ్రమయైన సహించి
[illegible]మైన వ్యయముచేసి భక్తితో సేవించుచున్నారుగదా! సిద్ధాంత
[illegible] శిల్పి నానావిధములైన రూపములను
[illegible] నామకరణము చేయుచున్నాడు. ఆశిల్పాచార్యుని
[illegible] లోకమున నుండవలెనుగాని ఇతరులెవ్వరయిన ఆపేరును
[illegible] శివుడు, విష్ణువు, కుమారస్వామి, నందీశ్వరుడు,
[illegible] చేయుచున్నాడంటిరేని, అర్చకజాతి జీవనా
[illegible]చున్నాడని లోకమునకు చాటించియున్నాడు. ఇట్టి విషయము
[illegible] మేని వర్షర్తువునుగూర్చి తైత్తిరీయార
[illegible] అదిత్యానాం నిబోధత, సంవత్స
[illegible] అదుఃఖో దుఃఖచక్షురివ తద్వా
[illegible] వ్యాప [illegible] దృశ్యతే। హ్లాద
[illegible] చక్షుషీ, యావై ప్రజాభ్రగ్ంశ్యంతే
[illegible], యాః ప్రతిష్ఠంతి సంవత్సరే తాః ప్రతితిష్ఠంతి
[illegible] ॥

[illegible]॥ [illegible] చివరకు అనుభవింప దగిన కృషి కర్మఫలంబు
[illegible] (వర్షముమొదలగునవి యనుట)వానివి అన్నిటిని
[illegible] ఆదిత్యాదిదేవతలు వర్షర్తువుతో ఏకీకభవించియిత్తురాగాక?

ఱటులయిచ్చు ఆదిత్యాది దేవతలయొక్క వస్త్రములు విచిత్ర రూపములన్ని యెరుంగుడు అనగా వర్షాకాలమునచేయు కృష్యాదులెవ్వి కలవో అవి యవి సంపూర్ణముగా ఫలించి రాబోవు వర్షాకాలమువరకు ప్రాణు లనుభవించుటకు సమృద్ధిగ నున్నయవి, అట్టిఫలము వర్షర్తుస్వాములగు ఆదిత్యాదిదేవతలచే ఒసగబడుచున్నది, అట్టి ఆదిత్యాదిదేవతలు విచిత్రవస్త్రములు ధరించిన వారని తాత్పర్యము, మఱియు ఈవర్షాకాలము రాగానే సకల ప్రాణులకును సంతోషము కలుగజేయుచున్నది. ఎట్లు ఆహా! దేవుడు మంచివర్షమును కురిపించెను. మనకు అన్నిపైరులు పండి లభించునని యెల్లవారికిని సంతోషము, ఈఋతువున సమస్త పదార్థములు ఏమియు బాధలేక శాంతములుగ నున్నవి. గాన ఈకాలమ్ముయొక్క ప్రసిద్ధి. కన్నులలోసకలపదార్థములును, పజలెవ్వైస ఈవర్షర్తువునందు క్షేత్రములయందు బీజావాపసముచేయక ఎడుచుచున్నవారేని ఆప్రజలందరు అఋతువునందు భ్రష్టులగుటయే కాక ఆసంవత్సరాంతమునకు భ్రష్టులగుదురు. రాబోవు వర్షర్తువు పర్యంతము అన్నాదులచే భ్రష్టులగుటయే యిందులకు కారణము. జనులీ ఋతువునందు క్షేత్రములలో విత్తనములు నాటి సంవత్సరాంతము సులభాన్నపరులై ప్రతిష్ఠితులగుచున్నారు. ఇట్లు వక్కాణించుటచే వర్షర్తువు అన్ని ఋతువులలో ప్రాముఖ్యంబని యెఱుగవలయును. ''వర్షాసురథకారోఽగ్నే నాదధీత''అని ప్రత్యక్షముగా శ్రుతి వినబడుచున్నది. అందువలన రథకారబ్రాహ్మణుడు వర్షాకాలంబున జేయవలయును. మరియు శ్రీసూక్తమునను ''వర్షంతుతే విభావరి దివో అభస్యవిద్యుతః'' అని వర్షమునుగూర్చి తలంచుచు స్మరించుచున్నారు. ఇదియెంతయు మున్మాటికి సత్యము.

24) వీరికి గోత్ర ఋషులు ప్రవరలు మొదలగు సమస్తము విశ్వకర్మ పరమేశ్వరుడు మొదలుగా పారంపర్యము నేటికిని లభించుచునే యున్నవి. ఈపౌరుషేయ బ్రాహ్మణులను మిక్కిలి యధికులనియు, బ్రాహ్మణులనుటకు శ్రుతులును, స్కాందపురాణ నాగరఖండము, వైవస్వతమను పురాణము, పద్మపురాణము, విష్ణుపురాణము, భారత-భాగవత-

చామాయణ మూలస్తంభ-మయమతాగమ-అగ్నిపురాణ-మానసార, విశ్వ కర్మీయాద్యనేక గ్రంథములు చెప్పుచున్నవి.

25) కనుక పైనుదహరించిన శ్రుత్యాదులవల్లను-ధర్మశాస్త్రముల వల్లను-అష్టాదశోపదేశ బ్రాహ్మణులకు ప్రథమసత్కారమును చతుర్థవర్ణములవారిచేత పొంద నర్హతకలిగి యున్నది. కాని వైశ్యుల కర్హత లేదు. ఇటులుండగా వైశ్యులు సకలధర్మములు తెలిసియును తమకు బ్రాహ్మణులకన్న ముందు సత్కారము చేయించుకొనుటకు ప్రయత్నించడము న్యాయమైనది కాదు. ఇందువలన బ్రాహ్మ్యాది చతుర్వర్ణముల వారికి శ్రుత పరంపరామేమనగా ఉభయబ్రాహ్మణ సత్కారానంతరము క్షత్రియ వైశ్యులను సత్కరించడము శాస్త్రవిహితమై యున్నది, కొంతమంది వైశ్యులను ప్రథమమందు సత్కరించి ఆవల విశ్వబ్రాహ్మణులను సత్కరించుటకు ప్రయత్నించిన యెడల ఆసత్కారము పొందని విశ్వబ్రాహ్మణులకు లోప ముండదుగాని, శాస్త్రవిరుద్ధమైన సత్కారము పొందినవారికే లోపముంటుంది ఇట్టి సత్కారమును జరిపినవారుకూడ ఆలోపములో భాగస్థులే, యగుదురు. కావున ఉభయబ్రాహ్మణ సత్కారానంతరము క్షత్రియులలో నగ్రగణ్యుని యితర వైశ్యులలో నగ్రగణ్యుని ఇట్లు పరిశీలించి సంఘమున కొక్క సత్కారము ప్రకారము జరుపుచుండుట న్యాయము. ఈసిద్ధాంతోపన్యాస మును సభాసదులకు చదివి వినిపించి లోకమున ప్రకాశింపచేయడమయినది, సభాకార్యోపకారము పూర్తిచేయడమైనది.

శ్రీవిశ్వకర్మ పరబ్రహ్మణేనమః

సర్వేషాంజనానాం సుఖజీవనమస్తు

శాంతిరస్తు

* *
*

అల్ఫ్రెడ్ ఎడ్వర్డు. రాబర్టు చొరవారిచే వ్రాయబడిన "విశ్వ కర్మయు ఆయనసంతతి" అను చరిత్రియందు తెలియబడుచున్న విషయ ముల నిటరూపించుచున్నాము. మొదటిప్రకరణము శివ పేజి (భూగర్భము నుండి త్రవ్వి యెత్తబడిన శిధిలీభూతవస్తు విశేషములను పరీక్షించుటవలన కల్గిన భూగర్భశాస్త్ర సాక్ష్యము పరిణామమును దానితో పోల్చబడినప్పుడు సాధారణ చరిత్రికాల పరిణామ మద్దానిలో నిమేషమాత్రముగ గన్పట్టు నంత ప్రాచీనకాలమునకు గొంపోవుచున్నది. భూమిపై మానవుని ప్రథమ దర్శన కాలమెంత ప్రాచీనమైనను మానవజాతి వారు చారిత్రక వృత్తాంత ముల నలంకరించు సమయమున మధ్యేషియా మెట్టపైదేశములందు నివసించియుండిరి. చరిత్రమునంద దంతకాలమున రెండువస్తువుల గూర్చుట యును అర్ధమిచ్చు ఆర్. అను సంస్కృతమునుండి కలిగిన ఆర్యనామమున నొప్పుచు చివర కార్యావర్తమున నిలిచిన వీరికమందు స్పష్టమగురీతిని విశ్వబ్రహ్మ, లేక విశ్వకర్మర, కుల జనకుడగు విశ్వకర్మయొక్క సంతతీ యులేకాని అన్యులుకారు.

మానవుని ఆర్యకుటుంబ ప్రాచీనవంశముయొక్క యాదిమవాసము నైన పరీక్షించుటయం దింతవరకు కృతార్థుడైన మానవుడు కానరాడు. పరి షియా (పారసీక) దేశమునందలి యైరావణలోయయే యామహాకుటుంబ ములయొక్క యాదిమావాసమన్న మాక్సుమల్లరు వాదమాఘనత కైరోపా యొక్క అర్వాతనతి నిపుణతతో బయటికి గొనివచ్చిన వారలకు పూర్తిగ లొంగిపోయినది. యూరపియను పరిశోధనలుచూసి వెదకినంతవరకు ఆర్య పిండము గర్భము ధరించిన ఆదిమోరాంగ్ మధ్యేషియా యందలి యుష్ణ మండల సంవాసియని తేలినది. ఈ నివాసయోగ్యమౌ గోళమున తమ ప్రథమ పర్వేశానంతరమున ఎన్నిశతాబ్దములకు ఆర్యు లీనిడాధివాసము నుండిరో గణింప నసాధ్యము. ప్రథమార్య పూర్వీకుని జననమాదిగ కడ పట నాతని శిశువులు నిజస్థానమునుండి దేశత్యాగమొనర్చు వరకు అసంఖ్యా కములగు యుగములు గడచెననుట నిస్సంశయము. తాము దశదిశలకు

చెదరిపోవు నప్పటికి వా రతినాగరికత నొంది యుండిరనుటగూడ నిశ్చయమే. ఏభయంకర మహోపద్రవ మవార్యమగు నేఘోరకారణము వారిని మధ్యే షియా పీఠభూమియందలి తమ మనోహర నివాసములను వీడి క్రొత్తనివా సముల వెదకికొన నెన్నడు నెరుంగని వింతదేశములందు విపరీత శీతోష్ణ ముల ననుభవింప వలసపోవ నిర్బంధము కలిగెనో మనకు తెలియదు, చరిత్ర కెంత మాత్రము నిశ్చయముకాని యేభయంకరోపద్రవమో? ఈ ఘోరకారణమై యుండును.

ఆ నివాసవిధ్వంసమును-వారు స్వగృహములనుండి చెల్లాచెదరగు టయు క్రీస్తుశకమునకు పూర్వము పదునైదు శతాబ్దములనాడు జరిగినట్లూ హించుచున్నారు. కాని యిది యూహామాత్రమే. ఈసంగతి చెప్పరానంత ప్రాచీనమైనది, ఈచెదరి పోపుట ప్రజల నకస్మాత్తుగ చుట్టపెట్టి పట్టి ప్రాణసంరక్షణార్థము హుటాహుటిగా పారిపోవజేసిన యేదోయొక ఆకస్మి కోపద్రవముయొక్క భయంకర పర్యవసానముగ ఏదోయొక అనపేక్షిత కంపమువలన సంభవించినదిగా సూచించు నెల్ల చిన్నెలతో కనుపట్టుచున్నది

ఈమహాకంప ముదయించినప్పటికి వారు చాల నాగరికతతో నొప్పు చుండిరి. పారిపోవు ఈవలసమూకలం దొక తరంగము పశ్చిమదేశములం బొచ్చి యూరపునందలి హెల్లాసు-లేక గ్రీకుదేశమున స్థిరపడిరి. యూరపి యను నాగరకతాప్రేరణము మొట్టమొదట బడసినది. గ్రీసుదేశమే! పడమర దేశము పోవుచు ఈవిద్యుద్దీపితము. రోము, స్పెయిను, ఫ్రాన్సు దేశము లపై గర్జించెనుగాని, స్వాతంత్ర్య సామ్రాజ్యము జగదీశ్వాశయమునగు ఇంగ్లండుకంటె ప్రపంచమున ఏదేశమునకు ఈవిద్యుద్దీప్తి చొక్కువ తీవ్ర పుటదటు నొసంగిగాని, చైతన్యమిచ్చికాని, యుండలేదు.

చెన్నపురి వాస్తవ్యులగు డాక్టరు ఫలనియాగా రిట్లు వ్రాయుచు న్నారు, హెలెనీషనంషలని మన పూర్వులశాఖ వాస్తుశాస్త్రమందును, శిల్ప మందును, శిల్పసౌందర్యాభిమానులలో అత్యంత పరిపూర్ణత్వమున ఇంత

వలకు అసదృశమైనిల్చినంత ప్రాశస్త్య మేతీరున సంపాదించెనో? అట్లే హిందూదేశమున ప్రవేశించిన మన పూర్వుల యీశాఖవాస్తు శిల్పములందు రీతివేరైనను దానితో సమప్రఖ్యాతి నార్జించెను. రాజేంద్రలాల్ మిత్రుడు తన ఇండోఆర్యన్ (హిందూఆర్య) అను సుపర్సిద్ధగ్రంథమున ఇట్లు వచించుచున్నాడు. హిందూదేశమునకు వచ్చిన యార్యులు-తమ గ్రీకుసోదరులకుగల యట్టిమేధాశక్తినే కలిగియుండిరి, స్వీకృతదేశమున వారద్దాని నెట్లుపయోగించిరో? చూడవలసి యున్నది. అశోకమహారాజునకు చాలకాలము పూర్వమే హిందూర్యులు శిలలతోనిర్మించుట బాగుగా నెఱింగియుండిరని ఆమహారాజుయొక్క శిలాస్తంభములపై రమణీయతమముగ చాతుర్యముగ చెక్కబడి చెన్నారు చెక్కడములే నిర్వివాదముగ స్థాపించుచున్నది,

దివ్యసౌందర్య నిర్మాణమున ప్రతిమలయభిరుచి ప్రదర్శనమునే యుదారపు శిలాశిల్ప కళాతాత్పర్యము. మెడిసినుయొక్క వీరనుప్రొద్దిదెలిను యొక్క యప్రొడైటు మైలోయొక్క వీనసుఅను విగ్రహములిండుల కుదాహరణములు. ప్రొద్దిదెలునుండను శిల్పి నిర్మించిన యప్రోడైట్ దేవతా విగ్రహము ప్రాచీన విగ్రహము లన్నిటిలో అతిప్రఖ్యాతిగాంచెను. ప్రాచీనులగు చీడియ లద్దానిని అమహాశిల్పాచార్యుని యొద్ద కొనిరి, ఆదేశస్థులు లిధినియా దేశరాజగు నికామెడిసుండు వారిదేశీయ ఋణమును ఆవిగ్రహా మూల్యముగా ఇచ్చివేయుడని చెప్పినను, ఈయద్భుత శిల్పనిర్మాణమును, విడువనొల్లరైరి. తరువాత యావిగ్రహమును కన్‌స్టాంటినోపిలునకు మార్చగా అచట నది జస్టినియనుని పాలనమున క్రీ. శ. 80 సంవత్సర కాలమున కల్గిన మహాగ్నిజ్వాలలోబడి నశించెను. అమూల్యమగు పిమ్ము వున కెట్టి విచారక రావసానము? గ్రీకు విలాసిని (వ్హీనస్) చరిత్రమున కెఱిగబడిన మహాసౌందర్యవతి శిరోరత్నమగు ఫెరీనియొక్క దివ్యసుందరాకృతిని అనుసరించి నిర్మించబడినది, ఫెరీనియను ప్రభుత్వము వారామెపై తన జారత్వమునకు వ్యాజ్యము తెచ్చిరి, ప్రవక్తయగు హైపెరియడీసు డామెపక్షమున వాదింపబూనుకొనెను. న్యాయవాది లామెను విచారింప నా

సీనులై యుండిరి. అప్పుడు హైఫెరియడిసుడామె పక్షమున నొక్కటియొక్కే ప్రతివాదము. నన్ను రక్షింపుడని వేడెను. ఫెరినుడామెను నీమొలపై నున్న వస్త్రమును తీసివేయు మనెను, ఆమె తీసివేసినంతనే సభ మొత్తము ఆమె పైపుననే చూచుచుండిరి. ఆలాయరు అధికారితో ఆమె వైపు చూచుచున్న వారిని వారింపుమనెను, ఆ న్యాయమూర్తులకు నేత్రపర్వ మొనర్చిన ఆ యద్భుత రూపలేఖా విలాసములతో మోహవిభ్రాంతికములై యుండుటచే వారామెను వెంటనే నిర్దోషియనివిచుదలచేసిరి. అప్పుడప్పు డేయేధిన్సనందలి యువకులెల్లరుగూడి యామెకు గౌరవచిహ్నముగ అతివ్యయమొనర్చి ఇతర మానవ జీవితము నెన్నడు నొందని కృతార్థతనొంది యుండని మహాగౌర వమును నిర్మలమగు సువర్ణమయ విగ్రహమును నిర్మించిరి. ఏమి సౌందర్యము? నీతి బాహ్యతచే ఆవరింపబడియుండియు లోకమున నెల్లరు దన పదములకడ వాలజేసి మ్రొక్కించుకొన సమర్థముగదా ?

క్రీ. శ. 1884 నవంబరు 21 కొడ్వాల్డరు వాడిబారిష్టరు. మెడ్రాస్ హైమ్యూనందు విశ్వకర్మ వర్ణమునుగూర్చి మాట్లాడుచు ఇట్లు వ్రాసెను. ఇప్ప మీ రాష్ట్రమున రెండువేల సంవత్సరముల నాటిది. తచ్చిహ్నములు కొన్ని దేవాలయములపై చెక్కబడి యున్నవి. ఈజాతి ఖచితమైన బ్రాహ్మణవర్ణము. స్వతంత్ర పరిశ్రమచేసిన డాక్టరు ఎం. ఎ. సి. బర్నలు గారు ప్రస్తుతము తంజావూరు బృహద్గ్రంథాలయము నందున్న మూల స్తంభమను గ్రంథమునొక్క అతిప్రాచీన ప్రతినొక దాని నుదహరించుచు ఇట్లు చెప్పుచున్నాడు, ఇది యీశ్వర షణ్ముఖసంవాదమై అయిదు శాఖల శిల్పులయొక్క వేదములను చెప్పచు ఐదు వేదముల నామములను చెప్పి యిప్పుడు విప్రులు చెప్పుచున్నవి సరియైనవి కాదని చెప్పబడుచున్నవి. ప్రాజ్యులగు జె. యి. వాట్‌ఫీల్డను మతియొక పండితుడు క్రిష్టియన్ కాలేజీ మాగ్‌జైన్ 3 వ సంపుటము 281 పుట. యందిట్లు వ్రాయుచున్నాడు. తమయం దనేకులు, కర్ణ, ఇత్తడి, రాగి పనులు చేయువారుగనున్న స్వర్ణ కారకులష్టులు తమకు తామే వేదములయందు తమ కధికారము కలిగి తమ

కర్మకాండయే కలిగిన యొకతెగ బ్రాహ్మణులుగ నున్నారు. హాటరు తన హిందూదేశచరిత్రమున ఆర్యనాగరకతను గూర్చి చెప్పుచు ఇట్లు వ్రాయుచున్నారు. వేదములయందు పేర్కొనబడిన ఆర్యజాతు లనేక లోహ ములు నెఱిగియుండిరి, వారిలో ధారుకారులు, ఇతర శిల్పులేకాక లోహకారులు తామ్రకారులు స్వర్ణకారులుకూడ నుండిరి. హైందవప్రామాణికులయందు రాజేంద్రిలాల్ మిత్రుడు తన ఇండో ఆర్యన్ (హిందూ ఆర్య) యందీ యభిప్రాయమును గట్టిగ బలపరచియుండెను. ఈయుదాహరణముల మొత్త ముబలమున ఈవిశ్వకర్మ వంశజులు నిశ్శంకిత బ్రహ్మత్మ కలిగి వేదముల యందు పేర్కొనబడిన బ్రిహ్మణులే యై యుండుటచే వారే స్వచ్ఛమైన ఆదిమ బ్రిహ్మణులని స్థిరపడుచున్నది, బ్రిహ్మస్థానమునకు విశ్వబ్రి హ్మణులకుగల అధికారములను తమకు తామే తమపారంపర్యముగ ననుభ వించుచున్నారు. హిందూదేశ బ్రిహ్మణులకును సింహళదేశ బ్రాహ్మణుల కును గల యున్నతస్థానము ఆధునిక బ్రాహ్మణులకును గోపేలకును కవల్ప తకల్పముకానంత దృఢముగా స్థాపించిన పవిత్రిశాస్త్రముల ఆప్యచ్ఛనీ యాధి కారముల ముందీ స్వతంత్రి పండితుల ప్రిమాణములుకూడ వెలవెల బోవుచున్నవి.

"20వ పేజి 5 వ ప్రికరణమున" ఇట్లున్నది. మహాసమ్మతుడను రాజు సూర్యవంశీయుడను ప్రిసిద్ధియుండెను. అనగా సూర్యుడు విశ్వకర్మ కుమారులు అయిదుగురిలో నొకడగు విశ్వజ్ఞుడను బ్రిహ్మయే మహంతీన గరమునగల విశ్వబ్రాహ్మణులు స్వచ్ఛమైన బ్రాహ్మణులు. ఆమహంతీనగర మేమందోటి నగరమని వికృతిచెందినది. వ్యాసుడను ఒక దుర్మార్గుడు తన అసూయాబుద్ధితో కుట్రపన్ని ఆపట్టణమును ధ్వంసముచేయించెను. "మందో టీనార్ధరన్ ప్రావిన్సు (ఉత్తరరాష్ట్రిము) నందలి స్వాకు 13 మైళ్ళదూరమున కొలంబోనుండి జఫ్నాకుబోవు ప్రధాన మార్గమున నున్న గ్రామము దానికి తూర్పున కొలది దూరమున నున్న పురాతన గ్రామ జీర్ణశేషము లొక స్వర్ణకారసంఘ వాసస్థలమని యైతిహ్య గాధకలదు. మహంతీనగరము

క్రీ. పూ. 600 ఏండ్లనాటి కథ. అయస్కాంత దుర్గసహితమగు ఆపట్టణ మును పాలించుచున్న రాజ్ఞీరాజశేఖరులందు వసించియుండిరి. వేదవ్యాసు దనఁదు భూదర్శకుల సంభూత కృష్ణద్వైపాయన వ్యాసుడు పౌరులందు కలతలు కల్పించి భర్తృలహరి రాజును ఆపట్టణముపై నుసికొల్పి యా పట్టణమును ముట్టడింపజేసి దానిని తగులబెట్టించెను. "సిలన్ గజటీర్" అను సింహళస్థల నిఘంటువు నందీవిషయము 158 పుటయందు కలదు, విశ్వ బ్రాహ్మణులు ముప్పుతిప్పలతో నుండగా ధరణీమహారాజను వాడా గ్రామ మును ఆక్రమించుకొని యుండుట చూచి దేశాయి పెద్దన్నగారు దుష్టు లను పారదోలి యాప్రదేశము నటులేయుంచెను.

కౌ ష్ట వా హ న రా జు

చోళరాజను ఒకరాజుయొక్క ప్రధాన పట్టణమునకు కోకనద పట్టణ మని పేరుపెట్టి నిర్మించినవాడు కౌష్టవాహనుడు. అట్టి రహస్యాత్మక మైన పట్టణము పూర్తికాగానే ఆరాజు దుర్బుద్ధికలవాడై ఆశిల్పాచార్యుని తన పట్టణమునుండి వెడలగొట్టెను. అనగా అతని రహస్యములు శిల్పా చార్యునిద్వారా శత్రువులు కొందురేమో? అని సందేహము నొక సాకుగా లోకమునకు చూపి, అట్టి దుర్మార్గమునకు పూనెను,ఆ శిల్పా చార్యుడా ప్రదేశమునుండి హిమాలయము చెంతకుబోయి హిమాలయమున నొక పట్టణమును నిర్మించుకొని యచటనుండి ఆప్రదేశమును కొంత ఆక్రమించు కొని పరిపాలనము చేయుచు కౌష్టవాహన మహారా జనిపించుకొనెను. ఆ పట్టణముకూడ గోడలు లేకుండ దారువులతో నిర్మాణము చేసియుండుటచే అది కౌష్టమందిరమని వాడుక చెందెను.

పట్టాభిషేకమున వైశ్యశర్మణుల ప్రత్యేకాధికారము

పవిత్రాశ్వత్థ వృక్షశాఖను సింహళమునకు గొనిపోవు రాజకుమారి సంఘమిత్ర వెంట జన్న యెనమండుగ్రి వైశ్యకర్మణ రడలాలను దేవనంపి యతీశ వృపు డసామాన్య గౌరవమున నాదరించె. శ్రీసంగనరాజునకు పట్టా భిషేక మొనర్చిన పండితకుల విశ్వేశ్వరు డారడలాలం దొకని సంతతీ

యుడు సంకర వివాహములచే సంతానాభివృద్ధి గాంచ నొల్లకుండుట యీ గొప్ప కుటుంబముల ప్రత్యేక స్వభావము. వారు సింహళ ప్రజలం దితరు లలో మిశ్రమగుటకు నిరాకరించు ప్రత్యేక భాగముగా నుండిరి, ఈసాంఘిక విశేషము సింహళమందలి వైశ్యకర్మణ ఘనకుటుంబము లందెంతయును కనుపించును, మహాలుప్రక్రమ బాహురాజు పట్టాభిషిక్తుడు గాదలంచినప్పటికి ఆయెనమండ్రుతరచ్చా రడలాల వంశములు ఇంచుమించుగా నశించి ఆవంశక్రిమమున కడపటిది యగు సప్తవర్ష ప్రాయముగల యొకబాలిక మాత్రము మిగిలియుండెను. రాజామెను తన నగరుననే పెంచి తుదకు వివాహమాడి ఆమె వలన అహోపండితుడను నొక పుత్రుని బడసె, ఈతడే మిదప రాజగు తన తండ్రి మస్తకమున మకుటముంచె. తదుపాత చరిత్రము వందీతడు పండిత నీలముడన బడగె.

సింహళదేశ పండితరాజగు ఘనత గాంచిన ప్రక్రమబాహుడు పండిత రాజశేఖరునిచే పట్టాభిషిక్తుడయ్యె. ఈతడు పైన పేర్కొనబడిన పండిత నీలముని వంశమున జనించె, అతడు గావించిన యుపకారముల యెడల కృతజ్ఞుడై రాజాతని కెనిమిది గ్రామములనిచ్చి బహూకరించె. పండిత ప్రక్రమబాహుడు తమ పట్టాభిషిక్తు గావించిన యాచార్యునకు తన పేరిట ప్రక్రమాచారి యను నామమొసగె. పెరదేనియలో పూరించిన విక్రమబాహు రాజు కొత్తాయందలి నల్వురు వైశ్యకర్మణ పండితులచే పట్టాభిషిక్తుడయ్యె. పట్టాభిషేకానంతర మాభూపాలుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క గ్రామమును మాన్యముగా నిచ్చెను.

(6వ ప్రకరణము 22 పుట) వ్యాసుడు వైశ్యకర్మణుల (విశ్వబ్రాహ్మణుల) మతాధికారమునకు భంగమొనర్చుట.

వైశ్యకర్మణుల రాజకీయాధికార విధ్వంసమందు కృతకృత్యుడై యిక నీబుషియే తస్మాతాధికారమునుగూడ నపహరించ చేయబూనె. స్వచ్ఛమైన ఆదిమబ్రాహ్మణులగు విశ్వబ్రాహ్మణులే జంబూద్వీపమున పూజించి

సర్వరాజకుటుంబములకును, మతగురువులై యుండిరి. ఇట్టి ప్రబలస్థితినుండి వారిని తరిమివేయ వ్యాసుడు తన తంత్రిజాలమును పన్నజొచ్చె. సోరీన్ పరిమళరాజు (పరిమళచోళుడు) కాలమున వ్యాసుడు స్వర్ణకారులను

తప్పించి తన్ను తన కుటుంబమును రాజకుటుంబపు టాచార్య పీఠమున ప్రతిష్ఠింపుమని యారాజును ప్రేరేపించెను, పాప మీపార్థన కఠినముగా నిరాకరింపబడె. ఇంతలో రాజు మృతినొందగా నతని తమ్ముడు షణ్ముఖి చోళుడు సింహాసన మధిష్ఠించె. వ్యాసుడీ నూతన రాజుకడకేగి ముసుపటి వలె ప్రార్థించి మరల పరాజితుడయ్యె, కాని యీతిరస్కారమును పట్టు దలతో రెచ్చజేసి మరల ప్రయత్నమునకు పురికొల్పెను. పరిమళచోళు డను రాజుకు ఒక లంజ యుండెను. అద్దాని కొడుకు కళింగుడను పేరుతో బిలువబడుచుండెను. ఆతడు పరమ దుర్మార్గుడు. పూర్వప్రతిజ్ఞతో ఒట్టు పెట్టుకొని ఆసగొల్పబడిన కళింగుడు. పదంపడి కావించిన మహాఘోరపాతక మునుబట్టి చూడ వ్యాసుడును దుష్టత్వమున నాతనికి అణుమాత్రము తీసి పోని వాడు గాడనుట స్పష్టము. వ్యాసుడీ కళింగునిజేరి తన్నును తన కుటుంబమును రాజు గృహాచార్య పీఠముననుంప నొప్పుకున్నయెడల అపుడు పాలించుచున్న చక్రవర్తిని చంపి, సింహాసన మాక్రమింప నాతనికి తోడ్పడుదుము నని ప్రతినసల్పె. ఇందు వ్యాసుడు సంపూర్ణముగ కృతార్థుడయ్యె. వ్యాస సహాయమున కళింగుడు పినతండ్రిని చంపి గద్దెనెక్కె. ఈబాలరాజు వైశ్యకర్మణులే నెల్లయెడల మతగురువులుగా నంగీకరింప బడుటచే వారి కపకృతి నెంచకయే వ్యాసునికి తానొసర్చిన యుపకారమునకు వాగ్దానము చెల్లించుకొన నెంచె. పవిత్ర గౌరవముల నిరువాగుల వారికిని పంచిపెట్టు టతో నిరువురిని సమాధాన పఱచజూచె. కాని యాత డిసుమంతయు నను మానింపని ప్రాంతము నుండియే ప్రతిఘటన ముత్పన్నమయ్యె. వైశ్య కర్మణు లీకోర్కెను అత్యాగ్రహమున తృణీకరించిరి. కళింగుడును కుపితుడై ఆగౌరవస్థానమును వ్యాసునకు అతని కుటుంబమునకు నొసంగె. ఇది అత్యంత విషమ పర్యవసానముగా పరిణమించె. విశ్వబ్రాహ్మణు

లిక మతసంస్కారము లను సలుపకుండుటచే ప్రజలు వ్యవసాయాదుల నుల్లంఘించిరి. వ్యాసుడును ఇందులకు తగినవాడే. రాజుచే తనను చేరిన వారెల్ల కుడిచేతి వారనియు, కడమ వారెల్ల ఎడమ చేతివారనియు, చాటింప జేసె, చెన్నరాజధాని యందలి సాంఘిక పరివర్తన నారంభమిట్టిది. ఇప్పటి నుండి విశ్వబ్రహ్మ లేక స్వర్ణకారకులస్థుల-పరిచ్యుతియు-తదితర జాతుల యభివృద్ధియు, ప్రారంభమయ్యె.

(7 వ పరికరణము-23వ పుట)

చెన్నరాష్ట్రీయ వైశ్వకర్మణులు

గతానేక శతాబ్దముల నుండి చెన్నరాష్ట్ర విశ్వబ్రాహ్మణులు హిందూ సంఘమున ఆధిపత్యమునకై యిప్పుడు బ్రాహ్మణులన బరగుచున్న వారితో ఘనతమీర హోరాహోరి పోరుసల్పిరి, వారి సంగరము లన్నియు పరిస్తుత గోబ్రాహ్మణులతోనే, హంటర ద్దానిని గట్టిగ బలపరచుచు ఇట్లు చెప్పు చున్నాడు. స్వర్ణకారులు బ్రాహ్మణాధికారము నతితీవ్రముగ నిరోధించి పవిత్రసూత్ర యజ్ఞోపవీతధారులై మతోపదేశ కాచార్యాది నామములతో వ్యవహరించుచు పారమార్థిక మార్గదర్శకులు తామేయని తరతరములనుండి వాదించుచుండిరి. ఇరుపక్షములకునుగల యాస్థిరరూపము దాల్చిన స్పర్ధ వలన పెక్కుతగవు లుద్భవింప పలుమాఱులు న్యాయస్థాన మధ్యవర్తిత్వ మవశ్యమయ్యె.

ఇందు మొదటి వ్యాజ్యమగు నెం. 18-1894 సం॥ మచిలీపట్టణ అసిస్టెంటు మేజస్ట్రేటుగారి కోర్టున కరిగెను. ఫిర్యాది ప్రభుత్వమువారు ఎదిరి శివకోటి వీరభద్రుడు. ఇన్‌డిక్టిమెంటు (దోషారోపణము) నందారో పింపబడిన యపరాధ మేమనగా ఒకతెగవారిచే పవిత్రమైనదిగ చూడబడిన యొకవస్తువును వారిమతము నవమానించు నుద్దేశముతోగాని, ఆ మను ష్యులు తమ మతమున కది నిందగా పరిగణింప వచ్చునని, తా నెఱింగి యుండిగాని, మైలపఱచుట (అపవిత్రము చేయుట) మూలమున ఇండి

యన్ పీనల్‌కోడ్డు సెక్షన్ 295 ప్రకారము శిక్షింపదగిన నేరము చేయుట అభిప్రాయము, నిరపరాధియని తీర్పు. ఈరీతిగా మున్నది. ఈ న్యాజ్యము ప్రథమమున బందరు ట్రేషనరీ మేజిస్ట్రీటువారిచే గైకొనబడినది. కాని యెదిరి తరపు న్యాయవాది ప్రార్థనపై దానిని డిస్ట్రిక్టు మేజిస్ట్రీటుగారు నా యొద్దకు మార్చిరి. కులముచే స్వర్ణకారుడైన యెదిరి గడచిన మహాశివ రాత్రి నాటి రాత్రి రుస్తుంబాదా మచిలీపట్టణమున నున్న కాశీవిశ్వేశ్వర స్వామి యొక్క ఆలయమున చొచ్చి నారికేళజలమును లింగముపై ప్రోక్షించుట, మూలమున అభిషేకక్రియ నాచరించినాడనియు, అందుచే బ్రాహ్మణులు తమ మతమును నిందింప పఱుపబడెననియు, లింగము మైల పరుపబడినదనియు, సంప్రోక్షణ (పరిశుద్ధము) చేయుట అవశ్యమనియు నెంచి రన్నదే యాఫిర్యాదు.

1885 సం॥ నెం. 421-422 క్రిమినల్ రివిజన్ కేసులలో తీర్పు చెప్పిన ఇరువురు పండిత న్యాయమూర్తులు భిన్నాభిప్రాయులై యుండిరి, కాని యీ విషయము సంపూర్ణ న్యాయపీఠము, యెదుట పెట్టబడి యుంతక పోవుటచే ప్రామాణ్యములగు తీర్పు లోపముగ నున్నది, కావున సెక్షన్ 295 భిన్న మతావలంబులే యందేకాని కులవైషమ్యాపేక్షితులగు భిన్నవర్ణ స్థుల యందు వర్తింపదనుటకు తగిన కారణములు లేవు. అన్న భిన్నాభిప్రా యులైన విద్వాన్ న్యాయమూర్తిగారి విముఖాభిప్రాయమునెడ గౌరవము చూపుచు "మైలపఱచుట" యను మాట తొలుతటి యర్థమును కోల్పోయి యితరస్థలములందు వలెనే, యిచటను "ఆచార కర్మప్రకారము మైలపఱ చుట" అని గ్రహించవలెనన్న జస్టిస్ ముత్తుస్వామి అయ్యరుగారి యభి ప్రాయమును స్వేచ్ఛగ ననుసరింప వచ్చునని తలంచితిని. నెం. 295-298 లా నేర్పఱచుటయందు దొమ్మిపోరాటములందు పరిణమింపగల సర్వకాల ముల నణగద్రొక్కుటే శాసన నిర్మాతగారి ముఖోద్దేశము. ఈపురము నందే తమ యధికార స్వాతంత్ర్యములను సంరక్షించుకొన ప్రయత్నించు చున్న కోమట్లు (వైశ్యుల) కును, బ్రాహ్మణులకును, కల బలవన్మత ద్వేష

యన్ పీనల్‌కోడ్డు సెక్షన్ 295 ప్రకారము శిక్షింపదగిన నేరము చేయుట అభిప్రాయము, నిరపరాధియని తీర్పు. ఈరీతిగా మున్నది. ఈ న్యాజ్యము ప్రథమమున బందరు ట్రేషనరీ మేజిస్ట్రీటువారిచే గైకొనబడినది. కాని యెదిరి తరపు న్యాయవాది ప్రార్థనపై దానిని డిస్ట్రిక్టు మేజిస్ట్రీటుగారు నా యొద్దకు మార్చిరి. కులముచే స్వర్ణకారుడైన యెదిరి గడచిన మహాశివ రాత్రి నాటి రాత్రి రుస్తుంబాదా మచిలీపట్టణమున నున్న కాశీవిశ్వేశ్వర స్వామి యొక్క ఆలయమున చొచ్చి నారికేళజలమును లింగముపై ప్రోక్షించుట, మూలమున అభిషేకక్రియ నాచరించినాడనియు, అందుచే బ్రాహ్మణులు తమ మతమును నిందింప పఱుపబడెననియు, లింగము మైల పరుపబడినదనియు, సంప్రోక్షణ (పరిశుద్ధము) చేయుట అవశ్యమనియు నెంచి రన్నదే యాఫిర్యాదు.

1885 సం॥ నెం. 421-422 క్రిమినల్ రివిజన్ కేసులలో తీర్పు చెప్పిన ఇరువురు పండిత న్యాయమూర్తులు భిన్నాభిప్రాయులై యుండిరి, కాని యీ విషయము సంపూర్ణ న్యాయపీఠము, యెదుట పెట్టబడి యుంతక పోవుటచే ప్రామాణ్యములగు తీర్పు లోపముగ నున్నది, కావున సెక్షన్ 295 భిన్న మతావలంబులే యందేకాని కులవైషమ్యాపేక్షితులగు భిన్నవర్ణ స్థుల యందు వర్తింపదనుటకు తగిన కారణములు లేవు. అన్న భిన్నాభిప్రా యులైన విద్వాన్ న్యాయమూర్తిగారి విముఖాభిప్రాయమునెడ గౌరవము చూపుచు "మైలపఱచుట" యను మాట తొలుతటి యర్థమును కోల్పోయి యితరస్థలములందు వలెనే, యిచటను "ఆచార కర్మప్రకారము మైలపఱ చుట" అని గ్రహించవలెనన్న జస్టిస్ ముత్తుస్వామి అయ్యరుగారి యభి ప్రాయమును స్వేచ్ఛగ ననుసరింప వచ్చునని తలంచితిని. నెం. 295-298 లా నేర్పఱచుటయందు దొమ్మిపోరాటములందు పరిణమింపగల సర్వకాల ముల నణగద్రొక్కుటే శాసన నిర్మాతగారి ముఖోద్దేశము. ఈపురము నందే తమ యధికార స్వాతంత్ర్యములను సంరక్షించుకొన ప్రయత్నించు చున్న కోమట్లు (వైశ్యుల) కును, బ్రాహ్మణులకును, కల బలవన్మత ద్వేష

మగుటచే నిచట విచారింప నక్కరలేదు. మీదు మిక్కిలి యాతడు బ్రాహ్మణుల నవమానింపనెంచి యున్నయెడల తన యుద్దేశమును సంపూర్ణముగ స్పష్టపఱుచియే యుండును. నిజముగ నాత డభిషేకము చేయుచున్న సమయమున ఇద్దరు బ్రాహ్మణులు చెంతనే నిలువంబడి యుండిరి, అతడు స్వర్ణకారుడైనట్లు తమకు తెలియునని వారు చెప్పిరి. వా రాతడు బ్రాహ్మణుడే అనుకొనిరి, వివఱించు సాధనము కేమియులేవు. అర్చకు డతనిని స్వయముగ నెఱుగక పోయిన యెడల ఆతడు పూజావిధి గావించుకొనిన తరువాత ఈసంగతి యెవరికి నెరుగబడక చల్లగ పెడలి యుండెడివాడు. పైగా ముద్దాయి తాను కులముచే విశ్వబ్రాహ్మణుడనియు వృత్తిచే ఆగసాల యనియు, చెప్పుచు కొంతమంది విశ్వబ్రాహ్మణుల రావింప వారెల్ల బ్రహ్మత్వముగలదనియు అభిషేకముతో సహితము బ్రాహ్మణకర్మ లన్నియును చేసికొన వచ్చుననియును, చెప్పిరి నాకీ విషయమును నిర్ణయింప నధికారము లేదు. ఇది రెండుపక్షముల వారికిగూడ తెలిసియే యుండవలెను. ఈ విషయమును తీర్చుట మతసభయొక్క కర్తవ్యము. ఐనను వీరి (ముద్దాయి తరపువారి) పోరు తప్పక యధార్థమైనదే యని నేను నిశ్చయించుచున్నాను. వారు తాము పరిపూర్ణముగ నమ్మిచున్నట్లు కొన్నించు ననేక ప్రమాణ గ్రంథములను, అనేక ఐతిహ్యములను, ఎదుట బెట్టిరి. ఇంతేకాక కొన్ని సంవత్సరముల క్రిందట ఈపురమునందే అందు ముఖ్యవిశేషముగ పలుకు బడిగల యొక బ్రాహ్మణుని అధ్యక్షత క్రిందను జరిగి, విశ్వబ్రాహ్మణుల బ్రాహ్మణుల బ్రాహ్మణాధికారము లంగీకరింపబడిన సభావిషయముగల యాదస్తునుగూడ సమర్పించిరి. దీనిచే దురుద్దేశము వినిశ్చితముగ శూన్యమగుచున్నది. తనకృత్యము బ్రాహ్మణులు తమ మతమునకు పరాభవముగ భావింపవచ్చునని ముద్దాయికి తెలియునా? అతడెట్లు తెలిసికొన గలుగును? తన యెఱుక నీయాలయమునసే విశ్వబ్రాహ్మణు లనేకు లభిషేకమొనరించి యున్నట్లును, ఎట్టి ఫిర్యాదు జరిగియుండనట్లును, ఎట్టి సంప్రోక్షణయు, జరిగియుండనట్లును, ముద్దాయి సాక్ష్యమువలన తెలియుచున్నది. సాక్ష్యమువలన స్పష్టపడినంత వఱకు ఈయభిషేకాధికార వివాదమునపురము నందలి ప్రస్తుత

కలహాముచే కలుగలేదు, ఆతని (ముద్దాయి) సోదరుడే ఒకప్పుడు విచారింప బడి అపీలుపై నిర్దోషిగా విడువబడినాడు. కడకు తన యధార్థోద్దేశమున మైలపఅచుట కానట్టి యొకపని ఎవరి మతమునకు గాని, తుదకు బ్రాహ్మణ మతమువంటిదే యగు తన మతమునకు గాని యవమానముగ ఆతడెట్లైంప గలడు? అదివఅకెప్పుడు ఈ యాలయమున కరిగియుండ డని ముద్దాయి తన్నభిషేకముచేయ నిషేధించు నెట్టి నిబంధనగాని, యెరిగి యుండలే దనియు, ఆతడా పూజావిధి వాస్తవముగ భక్తిసంబంధమైనదే యని యెంచి మహాశివరాత్రినాడే కాశీవిశ్వేశ్వరస్వామివారి యాలయమున అభిషేకము చేయుటచే కల్గునని సాక్షులు చెప్పుచున్న అతిశయమగు పుణ్యమును పంపా దించు నుద్దేశముతోడనే యీపని చేసినాడనియు, నాయబిప్రాయము. కాబట్టి క్రిమినల్ ప్రొసీజరుకోడ్ సెక్షన్ 258 ప్రకారము నిర్దోషిగా విడువ కావలెను.

జె. డబ్లియు, హాకెట్.

రెండవక్లాసు అసిస్టెంటు మేజిస్ట్రేటు

విశ్వబ్రాహ్మణుల ఆదిమస్థానము

ప్రొఫెసర్ విల్సన్‌గారు 'శ్వేత' తెల్లనివాడు, 'శ్వేతాత్మ' తెల్లని గుఱ్ఱముగలవాడు, 'శ్వేతశిఖ' తెల్లని జుట్టుగలవాడు, 'శ్వేతలోహిత' తెల్లని రక్తముగలవాడు, అను నల్వురు శైవబ్రాహ్మణులుగూడి 'శ్వేతద్వీప' తెల్లని ద్వీపమునకు బోయిరని చెప్పుచున్నారు.

మన పూర్వులు మన కొసంగిన సంస్కృత గ్రంథముల నవలో కించిన మానవజాతి యందలి అర్యవంశజుల కాదిమనివాసము మహామేరు వని తెలియగలదు. ఈమహామేరువు మీదనే విశ్వకర్మ వంశ పూర్వులలో నొకడగు త్వష్టప్రజాపతి కాంతిమయ పట్టణమగు తన తేజోవర్తపురమును నిర్మించుకొనెనని చెప్పుదురు. దాని సమీపముననే శ్వేతభూమియు శ్వేత ద్వీపము కలదు.

నిత్యసంగర నివగ్నులగు ఈ పక్షద్వయము వారికి జరిగిన రెండవ వ్యాజ్యెము వలన బ్రాహ్మణస్థాన గౌరవముల అధికారము వివాదమున బడి ప్రాముఖ్యత వహించె. ఇది ద్రవ్యవివాద సంబంధమయిన విషయము. ఇందువలన ప్రస్తుత బ్రాహ్మణుల నీచసంబంధము బట్టబయలయ్యెను, వేదములందు పేర్కొనబడిన సరియగు ఆదిమ బ్రాహ్మణులుగ నెంచబడు నధికారము స్వర్ణకారులదే యని స్థిరముగ స్థాపింపబడెను. ఈ వ్యాజ్యె మిట్లుద్భవింపసది. క్రీ. శ. 1818 సం॥ చెన్న రాజధాని చిత్తూరుజిల్లా సదుష్టేరి గ్రామమున కొందఱు విశ్వబ్రాహ్మణులు వివాహశోభన మొన రించుచుండిరి. మార్గసహాయాచార్యులను నాయన గురువుగ ప్రవర్తించు చుండెను. స్వర్ణకారులకును, ప్రస్తుత బ్రాహ్మణులకును, వైవాహిక కర్మలందెట్టి భేదమును లేదని మొట్టమొదటనే తెలిసికొనుట యవశ్యము. రెండును సరిగ నొక్కేరీతిగా నుండును.

7వ ప్రకరణము 29వ పుట

పంచాంగం గుండయ్య ఆనునా పురమందు యొక దుష్టబ్రాహ్మణుడీ యాచారమును బలవంతముగ నడుగంటజేయ నుద్దేశించి యా స్వర్ణకారుని యావరణలోనికి దండెత్తిపోయి వివాహస్థలము యొద్దకు వొచ్చి పందిరి పీకివైచి యల్లకల్లోల మొనరించి కుటుంబమునకు చాల హాని కలిగించె : మార్గసహాయాచార్యులు రాను నిజమగు దేవ బ్రాహ్మణుడనియును వివాహము చేయించు నధికారము తన యందును, తనబోటి బ్రాహ్మణుల యందునే యుంచబడినదనియు మొండిపట్టు పట్టె. తరువాత నుభయ పక్షములవారును తమ తమ తగవులను తీర్చుకొన విద్వాంసులగు 1. విశ్వనాధశాస్త్రి. 2. నాగోజీరావు. 3. షణ్ముఖపండితులు 4. సుబ్బా రాయ మొదలి, 5. పెండటరామనాయుడు గారులు కలిగిన పంచాయితీ సభామధ్య వర్తిత్వము నంగీకరించిరి. పంచాయతి వారతి బాగరూకమగు పరిశోధన పైని వివాద విషయములన్నిటియందు సంపూర్ణముగ స్వర్ణ కారుల పక్షమననే తీర్పుయిచ్చి వారే సరియగు ఆదిబ్రాహ్మణులనియు

అందుచే వివాహవిధి జరిగింప నధికారము కలదనియు, నిర్ధారణ చేసిరి. విద్వచ్ఛేఖరుడగు వెల్లావంశీయ సోమసుందరపిళ్ళగారిట్టి కర్మలను విధులను జరిగించుకొన నీ దేవబ్రాహ్మణుల కధికారమున్నదని బోధింపగా గుండయ్య కోపోద్దీపితుడై ఆ యుపదేశమును తిరస్కరించి పంచాయితీవారిపై అక్రమ ప్రవర్తన దోషమారోపించి సభయందల్లరి గావించె. మార్గసహాయాచార్యులు గుండయ్యపై ఆయన దౌర్జన్యమునకై హ్యాజ్యేమును తెచ్చెను. పదునైదుగురు సాక్షులవలన నేరము ఋజువైనది, గుండయ్యయు, ఆతని యనుచరులును జరిమానా విధింపగా భరించిరి.

మేజస్ట్రీటుగారీ యవిధేయుడగు గుండయ్యపైని దుర్మార్గులగు తదనుచరులపైని దావా తెచ్చుకొమ్మని మార్గసహాయాచార్యులను సలహా యిచ్చిరి. ఇట్లీ దావా ప్రారంభమైనది.

వాదులు	ప్రతివాదులు
1 వెళ్లయాచార్యులు	1 పంచాంగం గుండయ్య
2 మార్గసహాయాచార్యులు	2 అరుణాచలయ్యరు
3 రుద్రాచార్యులు	3 వెంకటసుబ్బశాస్త్రి
4 వెంకటాచలాచార్యులు	4 విశ్వపతిశాస్త్రి
5 నల్లాచార్యులు	5 దొడ్డాచారి
6 కులందయాచార్యులు	6 ఇక్కియా బ్రుక్‌షేఖర్
7 చిన్నకణ్వాచార్యులు	7 వ్యాసశాస్త్రి
8 అరుణాచలాచార్యులు	8 సూర్యనారాయణశాస్త్రి
9 మహాదేవస్థపతి	9 జ్యోతిశాస్త్రి
10 వరదాచార్యులు	10 నందవాసి సిరస్తారు
11 దక్షిణామూర్తి	ప్రతివాది వకీలు అరుణాచలమొదలి
12 స్థపతి	

వాది వకీలు అబ్దుల్‌సాహెబ్

వాదులు చూపిన ప్రమాణగ్రంథములు ఏమియు లేవు

1 యజుర్వేదము, 2 పురుషసూక్తము

3 మూలస్తంభము, 4 వజ్రసూచి

5 వేమన పద్యములు 6 కపిల గీతావళి

వాది సాక్షులు

1 అండియప్ప మొదలి 2 శంకరనారాయణచెట్టి

3 గోపిచెట్టి 4 అప్పలస్వామివల్లి

5 వెంకట సుబ్బానాయకం

వ్యాజ్యమిట్లు వక్కాణించుచున్నది.

11 వ ప్రకరణము 45 పుట

చెన్నపురి వాసులగు డాక్టర్ ఆండీగారిట్లు వ్రాయు చున్నారు. సాధారణముగ మనుమయు లనబరగు సానగు సనాతనులు, దేవభూమి, దివిజావాసమున జీవించుచుండిన సమయముననే వారనేక యాగములు లేక బహులొనర్చిరి. దేవస్తోత్రములు గీర్తించిరి. ఈ కీర్తనలు ప్రథమమున మంత్రములుగను, పిదప వాక్యములుగను, అనంతరము సూత్రములుగను, మాతి క్రమముగా జన్మస్థానము, ఆదిస్థానము, ఉపస్థానములగు అ. ఉ. మ. అను అక్షర సంయోగము వలన యేర్పడిన 'ఓం' అను అవ్యక్త శబ్దమగు ప్రణవముతోగూడి తుదకు వేదాకృతి దాల్చి పూజితములయ్యె. వేదవిషయ మంతయు ఖండములుగ చెప్పబడినది. అవి కాలక్రమమున వాడుక నుండి తప్పిపోగా రావణుడు వానిని సమర్థింపగోరి కొన్నిటిని సంగ్రహించి సామ వేదమును మూరు శాఖలుగా భాగించె. ఈ వేదములు మరల జీర్ణములు కాగా వేదవ్యాసుడు దానిని ప్రోవుచేసి స్తోత్రకాండమును, ఋగ్వేదముగను, యజ్ఞాదికర్మకాండమును యజుర్వేదముగను. గీతభాగమును, సామవేదము గను, శ్లోకభాగము, నథర్వణ వేదముగను, విభజించగా ఇవియే ఇప్పటి

వరకు చతుర్వేదము లైనవి. రావణుని గూర్చి సింహళ చరిత్రమున ఎల్లరకు పూర్తిగా తెలిసియున్నను, ఇప్పుడు కొంత చెప్పవలసియున్నది. ఆతడు విశ్వకర్మ వర్ణ బ్రాహ్మణుడు, అతడు విశ్వకర్మ కుమారియగు మండోదరిని పెండ్లియాడె. సింహళముపై ఆతని దండయాత్ర బాగుగా తెలిసిన విషయమే, అతని సాహిణములు సింహపురము నందుండెను. ఈ సుప్రసిద్ధ గ్రంథకర్తయే యిట్లు నుడువుచున్నాడు. ప్రతి యాగము నెట్లు సంభవించెనో నిరూపింపదగిన ప్రమాణములు గలవు. ఆయా నిర్ణీత క్రియా చరణీయాచరణకు. ఈ యాగములయొద్ద నల్వురు యాజ్ఞికు లుందురు. మొదటి వాడధ్వర్యుడు. యజుర్వేది మయప్రతినిధి, యజ్ఞ పురోహితుడు రెండవవాడు. హోత్రుడు (హోత) ఋగ్వేదమను ప్రతినిధి స్తోత్రపురోహితుడు మూడవవా డుద్గాత, సామవేది త్వష్టప్రతినిధిగాన పు రోహితుడు, నాలుగవవాడు. బ్రాహ్మణుడు (బ్రహ్మ) అథర్వణవేది శిల్పి ప్రతినిధి ప్రధాన పురోహితుడు, దీనివలన వేదములు పురాతనశిల్పి బ్రాహ్మణకృతములని స్పష్టముగ గాన్పించును. ఆ సంతతీయులు సరిగ. ఆ యాదిమ బ్రాహ్మణ వంశజులే యని గుర్తింపబడగా పౌరుషేయ విఖ్యాతులైరి. వీరే ప్రస్తుత వైశ్వకర్మణుల పూర్వీకులు. సామాన్యముగ వీరు ఆచార్య నామమున నొప్పుచున్నారు. ఈ నామమే ఆ. చా. రీ. అను మూడక్షరములు. ఆకారము వేదజ్ఞానము, చా కారము శాస్త్రపాండిత్యము రీకారము శిల్పపరిచయము సూచించుచున్నవి.

శ్లో॥ ఆకార ఆగమాఖ్యాసీ చ్చాకారః శాస్త్రకోవిదః ।
రీకారోదేవతోత్పత్తి ఆచారీ నామత్ర్యక్షరః ॥

ఈ త్రివిధ స్థానపారీణుడే గురువను అర్థమిచ్చు ఈ యాచారి నామమున కర్తడు, మరియు రావణబ్రహ్మ గోత్రము, ఇప్పటి బ్రాహ్మణ గోత్రములలో నుండుటచే రావణబ్రహ్మను రాక్షసుడని చెప్పుచున్న యీ రాక్షసవంశ్యులెందరీనాటికి సంఖ్యగలదో అది యిప్పటికి ప్రత్యేకముగా

తేల్చినవారు లేరు, వేదమును సంహిత పదము, క్రమము. జట, ఘన బ్రాహ్మణము. అను రూపములు సృష్టించి శాశ్వతముగా దైవభక్తిని, తత్సంబంధముగా నిత్యజీవనోపాధిని కల్పించిన మహాగురువగు పుణ్య మూర్తిని వికారశబ్దములతోను, నికృష్టమైన కథలతోను,నిందించుచున్నవారు ఆచంద్రతారార్కముగా రౌరవాది నరకలోకమున నుందురనుట కెంతయు సందేహము లేదు. కావున పూర్వోదాహృత పరిమాణ విషయముల వలన పరిస్థితము సింహళమున నవందనోలన బరగుచున్న ఈ యాచార్య కులస్థులు జన్మచేతను, వంశక్రిమము చేతను, గూడ జగదుత్కృష్ట వంశమగు సూర్యవంశీయమను వంశమునకు చెందినవారనుట తెల్లము. ఇట్టి దుష్ట జాతి సంఘము లెన్ని విధముల శోధించినను, పౌరుషేయ బ్రాహ్మణుల నుండి వారి జన్మాధికారము నపహరింప నెన్నటికి సాధ్యము కాదు.

(27వ ప్రకరణము 98 పుట) వైశ్వకర్మణులు రాజసన్మానము లొందుట.

వంశపారంపరికముగ శిల్పియగు నాతడు జన్మబ్రాహ్మణుడగునని యాపొత్తపు తొలిపుటయం దుదాహరింపబడిన విషయములచే సంపూర్ణ ముగ స్థాపించబడినదని మేము తలంచుచున్నాము. అది యట్లుండ వైశ్వ కరణకులము తక్కువజాతి కాదనుట, సింహళరాజు లద్దానిని సమ్మానించిన రీతినిబట్టియే విశదము కాగలదు. రాజులు వారికెట్టి బహూకృతుల నొసం గిరో; వారెట్టి పదవుల నలంకరించిరో, వారు బాధ్యతాయుతములగు వెట్టి మహోద్యోగములు జేసియుండిరో, యిచ్చవచ్చిన దుస్తులను కొని ధరించు టకు వారికెట్టి స్వాతంత్ర్యముండెనో, యీసంగతులన్నియు విశ్వకర్మకులము తక్కువజాతి యగు వారిసూచనలను తుడిచివేయును. ఈపర్ణమును దురా క్షేపణలకు దూరముచేసి ప్రపంచమునగల యన్నిజాతులలోను దానిని ఉత్కృష్టతమ స్థానమొసంగ దక్కిన యేసాక్ష్యమును సింహళరాజులు గోవిలకు స్త్రీ పురుషులను విశ్వకర్మ కులజులకు సేవకులుగ నిచ్చిరను నీస్తవ విషయముకంటె నెక్కుడు సహకారి కాజాలదు.

సింహళమం దేజాతియు నవందన్నొలకంబె నెక్కుడు రాజమాన్య
ములు నొందియుండలేదు. ఇది యెంతయు వాస్తవము. "గ్రమాట్టిలా"లేక
గమ్మడా"గా సంక్షేపించబడి కండిరాష్ట్రమునందలి వైశ్యకర్మణులు ప్రత్యేక
గౌరవబిరుదముగ నుపయోగింపబడుట యిందువలననే. ఈశబ్దమునకు
"రాజులవలన మాన్యముబడసిన" విఖ్యాత లేక యుదారపురుష" మని
యర్థము. గోపీదృష్టిని నేడీ గౌరవ బిరుదముకూడ దాని దాల్చిన యాతని
కపకీర్తిగ గాన్పించుచున్నది. ఇయ్యది గోపీతెగలు సంచుకుట్రల వలని
ఫలమే యనుట స్పష్టము. వైశ్యకర్మణుల కొసగబడిన శాసనములలో
ముఖ్యతమ మగువానిలో కొన్నిటిని ఈక్రింద నుదహరించుచున్నాము.
1708 సం.లో వీరప్రక్రమబాహు నరేంద్రసింహుడు "యతిసువర"
యందున్న "కురుకుత్తిలోని" రత్నముదలి దవుండ 9 అభరానాచారికి కురు
కుత్తల, ఏల్మలపాటగల్వలో హీన్నరం దేనియ, మరుతగహ ముల్లంతి
యన్నాదేనియ, యను పొలములను, మెరక పల్లపుభూముల, నాతని
యుద్యోగమునకును, సంబంధించిన, సకల గౌరవచిహ్నములను దాన
మొనర్చె. (దవుండ యనునది యొక బిరుద సూచకము. దానిని ధరించిన
చూతనికి. ఆతని నివాసమున, నుదయ సాయంకాలముల యందు మధుర
ానన మొనర్చుట. కుతుడమను, మంగళ వాయిద్యమును ప్రయోగించువార
నాసంగుదురు) 1664 సంలో ద్వితీయరాజ సింహుడు మహాగోడా వాస్త
వ్యుడగు 'సందునైది' యను నాయనకు మహాగోడా క్షామ శాసనము
నొసంగె ఆతడు కొత్తాప్రభువగు షష్ఠమభువనేక బాహుని పాలనమున
క్రీ. శ. 1500 లలో హింసాదేశమునుండి సింహళమున కేతెంచిన విఖ్యాత
వైశ్వకర్మణుని సంతతీయుడు, ఈశిల్పిశిఖామణికి గౌరవచిహ్నముగ రాజు
దేవసింహ మూలాచారిని గలిసికొన. వడువావల మూలాచారిని బంపి,
పట్టపుటేనుగుపై ఆ ప్రసిద్ధపురుషుని తోడ్కొని రమ్మని పంపించెను. ఈ
యాచార్యుడు రాజుకొక దూరదర్శినిని, వాలుకా ఘటీకారమును కానుకగా
నిచ్చెను. రాజు సంతసించి యాచార్యునికి మండలవల్లి నామిడి నిచ్చి

కోరేళ్ళనున్నకిని, గోడాయందలి మంగళగ. మాగ్రామ గోవీగమాలు నేటికిని పేవకులై దాని నా గ్రామపు ప్రభువంశముగ గణింతురు.

1763 లో సింహళ తమిళరాజులలో ద్వితీయుడగు శ్రీకీర్తిరాజ సింహుడు నాలుగు కోనేళ్ళలోనున్న వడువావలి యందలి విజయవరదాన దేవసిఱహ మూలాచారి కొక తామ్రశాసనమును, పండ్రెండు, "అమున ములు" యైదు "లహాల" మెట్ట పల్లపు భూముల నిచ్చె.

1763 లో ఆరాజె రాజకరుణ దేవసురేంద్రమను వీరవిక్రమ సిరిత్ తరాల్నా అరశరణం విచిత్రచిత్ర కర్మాంత నిర్మిత సకలశిల్ప తిలక నవ రత్న మొదలిదవుండ సిప్పాచారికీ దివ్యమగు నామము నొక తామ్రశాసనము నిచ్చె. ఎల్లేనియా ప్రసిద్ధమగు రెండుశాసనములలో నిది యొకటి. గంపో త్రిలోని వల్వాస గోడాలో ఏబది అమునములున, నాల్గుకోరేళ్ళలో ముప్పది. అమునములును, రాజాతనికి మాన్యముగా నొసగెను.

1772 ఆ మహీశుడే యెల్లేనియా యందలి రెండవ తామ్రశాసన మును రాజకరుణమను వీరవిక్రమ అరశరణ నవరత్నముదలి దవుండ సిప్పాచారి కొసంగె. "ఎల్లేనియానంకార" మను సుప్రసిద్ధ గ్రంధము నీవిష యమును గొనియుండుటకే యిప్పటి కవిశేఖరు డొకడు రచించెను.

1786 లో రాజాధిరాజ సింహుడు మఱియొక శాసనమును శ్రీదంత ధాతు మకరధ్వజ ప్రక్రమ అరశరణ సవుత్తారి స్వర్ణతిలక నవరత్నము చలిధవుండు అభరానాచారి కొసంగె, గరిపాలాలోని వల్వాస గోడాయందలి చాలభాగ మాతని మాన్యములోనిదే.

1790 లో ఈరాజే యెల్లేనియాలోని మఱియొక ప్రసిద్ధ వైశ్వకర్మ ఐనికి కొన్ని మాన్యములును, "రాజశరణదేవ సురేంద్ర" మను వీర విక్రమసిరిత్ తరాల్నా అరశరణ కర్మాంత నిర్మిత సకలశిల్ప తిలక నవ రత్న ముదలిధవుంద సిప్పాచారి" అను బిరుద నామము నొసంగె. వీర్య

వంతమగు నొక యువగంధేభమును కొమ్మెలునందును. కురుకత్తలమునను, కొన్ని భూములును, బహుమానములు,

విక్రమబాహురాజు పండిత నీలముడను ప్రసిద్ధ వైశ్వకర్మ్మణునిచే పట్టాభిషిక్తుడయ్యె. ఆసమయమున ఆ రాజాపండితుని తల్లిని, కూతును, క్రమముగ పుంసధహోమి, విజయవరదాన, నామములచే గౌరవించె, ఒక మదపుటేనుగను. తెరపట్టాయును, ఇల్లు తుడుచుట కొక దాసియును, "బోవతహెత్తి" అను అంగీయును, వీనికి తోడయ్యె.

1279 (?) లో పండిత ప్రక్రమబాహు నాహ్వానమున హిందూదేశ మందలి కింబులవాపురమునుండి యొక సుప్రసిద్ధాచార్యుడు సింహళమున కేతెంచెను, ఆతడు మన్నేశ్వరము నందలి దేవాలయమును పూర్తిచేసెను. అందులకు రాజాయనకు "మతంగ రాజకరుణాది వీరవరదాన నిష్కామానందన ఆచారి" అను నామము నొసగెను. ఇదియేకాక ఆతడు రాజువలన 'పుంచికాలు' అను పిడియేనుగును, బానిసలుగ నల్వారు స్త్రీలను పురుషులను, మన్నేశ్వరపు దేవాలయము నందలి యవనికను, పాడుచేసిన మువ్వురు తమిళకరావాలను, కొఅతవేసిన జ్ఞాపకచిహ్నముగ కరావులా యసబడిన గ్రామదుర్గమును వడసెను.

1640 లో సింహనారాయణుడు ఇటులే సమ్మానింపబడె. రాజాతని కార్యములకు సంతసించి సభగం, మేడాకోరేలులోని హెలావుడ పత్త నందున్న కసటసిటీయా యందు, ముప్పదియమునముల కేదారమాన్యము నొసగె.

'హులంగోమువా యందలి రాజపక్ష భాగోత్తర సిత్తరమొహత్తా యను నతడు మతియొకసుప్రసిద్ధ వైశ్వకర్మ్మణుడు, అతడు పరమ గూఢ విద్యాపారంగతుడు. మహామంత్రివేత్తయై అష్టాదశ బాధ్యతా యుతోద్యోగముల బొందియుండెను. ఆతడు రూసిగమా, యోడగమా, ఆనవులుండవు. మన్నేశ్వరం, పుట్టలమను వానికి "దిస్సావా" యును, హలుమందపికె

"లీకమా" యును. ఐ "ముహందిర" మను సైనికోద్యోగమును కలిగి యుండె, అతని నివాసమిప్పటికిని "వాలావునా" అనిపిలువబడు చున్నది. ఇమ్మహాగౌరవమునకు కారణములీ క్రిందవిషయమున గన నగును. రాజొక నూత్న పట్టణమును నిర్మింపదలచి, దానికి తగిన ప్రదేశమును మొహత్తా వలన నెఱుగ గోరె. ఈతడు నేడు కండియున్న స్థలము అందులకుచితమని వక్కాణించె. తక్కిన చోట్లన్నిటికంటె ఈ తావుననే యాతడనుకూలించు నని చెప్పుటకు కారణమేమియని యడుగ, అతడది శ్వేకతకూర్మముపైన అనియుండుటచేతనేఅని ప్రత్యుత్తరమిచ్చెను. ఈశాస్త్రి యింత గట్టిగాచెప్పిన యావిషయమును వినినంతనే రాజున కాశ్చర్యము కోపము కలిగెను. ఆ జంతువును చూపుమని యాజ్ఞాపించుచు. అట్లు తాబేలును చూపజాలక పోయినచో ఆత్రవ్వినగోతిలో నతనిని పూడ్పింతుననెను. మొహత్తులా చెక్కు చెదరక తెల్లమట్టిపొర వచ్చునంతవరకు త్రవ్వుడని సేవకుల కానతిచ్చి విశ్రమించె. సేవకులా యాజ్ఞప్రకారము త్రవ్వి తెల్లమన్ను రాగానే మొహత్తా గారి కానతిచ్చిరి. రాజునకు కబురుపంపిరి. ఆతడు వచ్చినంతనే త్రవ్వనారంభించిన నహో యేమి ఆశ్చర్యము! శ్వేత కచ్ఛపమొకటి పైకి వచ్చిముమ్మారీదిలోపలికి దోయెను, మరల వెలుపలికి రాలేదు. అంతనా జ్యోతిషశాస్త్రవేత్త విస్మయ నిమగ్నుడగు రాజునుపిలిచి నీ కిచ్చవచ్చినది యిచ్చి నీ బెదరింపు చెల్లించుకొనుమని వేడికొనెను. పరమానంద భరితుడై రాజు అతనికి మునుపు చెప్పిన బాధ్యతాయుద్యోగములేకాక మత్త మాతంగ మును కట్నముగా నిచ్చెను. ఆయేనుగు దంతములపైనున్నచెక్కడమే యీ సంగతి నిర్వివాదమనియు దర్శనమై నేటికిని నిలిచియున్నది. ఆతనికి "జగత్తెచ్చోప్పి" నేడు ఆ సంతతీయులు యధీనమునసే యున్నది.

1561 లో ద్వితీయ రాజసింహుడు వారి సొత్తునందున్న యల్లందు పితీయలోని కుంబుంగెడర మూలాచారికిళురాజ కరుణ దేవనారాయడుబోధి పక్ష విచిత్రచిత్ర శ్రీ దంతధాతు మకరధ్వజభువనైక బాహు అభిషేక దంత సింహరత్న మహానామమూలాచారి, ఆను బిరుదు నామమొసంగె.

కొత్తా యందలి భువనేక బాహురాజు గొంతబోలగట్టిడ్డా కిచ్చిన బిరుదముకూడ యింత ఘనమైనదిగ ఇంత ప్రాశ్యముగా నున్నది. ఆది యిట్లున్నది "విజయసింహా శ్రీ దంతధాతు. మకరధ్వజ భువనేక బాహు మణికర్మ. స్వర్ణకర్మ తికలపతస వుత్తరిముదలిద వుంచ నవరత్నవల్లి అభనాచారి"

డేల్టేనియాలోని సిత్తర మూలాచారికి "భువనేకబాహు వుప్పదేవ నారాయణ అభిషేక విచిత్రచిత్ర శిల్పాచారి" అను బిరుదముండెను"

అనంతరపు సింహళరాజుల కాలములో దేవనారాయణ ఆచారి, మొరొవక కొరేలునకు "గొరలా" ట్టై యుండె. అతడా మండలమంతటిని పాలించె: అతనికి దుతారామమండల మందొక గ్రామమంతయును "ండగమా" గా నొసగబడె: విశ్వకర్మకు హనుమంతు డిచ్చినట్లు చెప్పబడునట్లు విచిత్రహనుమ (హనుమంత కొడియ) ధ్వజమును కల్గిన ఘనుడీతడే. వివాహాది శుభకార్యములయందును, స్వసాంఘిక మహా సభల యందును, వైశ్వకర్మణులీ రెక్కెమును, గౌరవచిహ్నముగ కొనిపోవ చుండురు.

(17 వ ప్రకరణము 73 వ పుట)

లంకాద్వీపమునకు ప్రథమరాజగు విజయుడు విశ్వబ్రాహ్మణుడు. తన జన్మ స్థానమగు "ఐరావణలోయ" లో నుండి ప్రాచీనార్యులే హానికర వర్ణభేదము లెఱుంగరు. జన్మచే వారెల్లరును, ఒక్కటే తరగతివారు. కాలక్రమమున వారి జన్మస్థానము వదలి, అయా స్థలములయందు చిల్లర చిల్లరగా నుండుట జరిగినది. కలియుగము 2556 సం॥ వైశాఖ శు॥ 15 నాడు మహానుభావుడగు బుద్ధుడు నిర్యాణము నొందిన దినమున విజయుడు 700 పరివార జనసమేతుడై సింహళమున నొకడిగెను. వ్వేజే అప్పటికే ద్వీపమును పాలించుచుండె. ఆమె ప్రపంచమున సౌందర్యవతి కాదు గాని లోకమున నెవ్వరికినిలేని స్తనత్రయమామె మొమ్మున బుట్టుటచే నాక వివ

రీతమును, జ్యోతిష్కులీమె భర్త యొక పరిపాల నాధికారిగ లోకమున ప్రసద్ధి పొందగలడనిరి. విజయుడు దుష్టాచార ప్రవీణుడై అనుచర సంఘమును వృద్ధిచేసికొనుచు అపకీర్తిని సంపాదించి తండ్రికి దాని నంట గట్ట దలచినట్లు లోకమున కగుపడుచున్నాడు. తండ్రి యిట్టి స్థితిని కనిపెట్టి ఆ కుమారుని అనుచర వర్గముతో సహా ఒక నావ యందుంచి యెచ్చటనో దూరప్రదేశమున వీరిని వదలిరండని కొంత సైన్యమును పంపెను. వారా విజయుని తన యనుచరులతో సహా లంకాద్వీపమున విడచివెళ్లిరి. క్వేణి వారెవరో యెఱుగదు కాని వారిని చూడవచ్చినంతలో విజయు డామెను చూడగనే మూడవ స్తనము మాయమై సామాన్య స్త్రీ వలెనే కుచద్వయా లంకృతముతోనే కనుపించెను. అంతట విజయు డత్యానందముతో నామెను స్వీకరింప నుద్యుక్తుండయ్యె. క్వేణియు నా జాతక ప్రభావ మీ భర్తనే సమకూర్చి యుండవచ్చునని నిశ్చయించుకొని సంతోషించినది. ఇరువురికి వివాహము జరిగినది. ఈ దంపతులకు 'జనహత్తు'డను సుపుత్రుడును, 'దిశాల' యను నొక సత్పుత్రికను కల్గిరి. పాపమా సుగుణవతిని విడచి కష్టముల పాలుచేసిన కృతఘ్నతాదోషమీయనను పెంటాడుచునే యుండును గదా?

విజయుడు మనువంశీయ సింహళరాజులందు మొట్టమొదటి వాడు. అందుచే ఆతడు విశ్వబ్రాహ్మణుడే. హిందూదేశమునుండి విశ్వకర్మ వంశీయులగు ఐదుగురు గొప్పవారతనితో గూడ వచ్చిరి.

వారు 1 సిరిత్ప్రక్రమరడల, 2. అభిషేకరడల, 3. సిరిత్ పొనా అర శరణరడల, 4, సిరిత్ దేవనారాయణరడల, నామాంకితులు. వారు వైశ్వకర్మణ పూర్వీకుల యందొకడగు మనువునకు పట్టాభిషేక మొనర్చిన విశ్వకర్మ కులదేవ బ్రాహ్మణ సంతతీయులు. మును చెప్పబడిన యేవురు విశ్వదేవకులస్థులును విజయుని నాతని పట్టాభిషిక్తుల నొనర్చి తదుపకార బహూకృతిగ వారికి విశ్వదేవ కులమునబుట్టి మధురనుండి పాండవరాజ్ఞి కూడవచ్చిన గొప్పయింటి స్త్రీలనిచ్చి వివాహ మొనర్చెను. రాజు వారలచే

'కడుపు తీయ కమ్మలకోట. సత్తంబువ. వేగగమ, నిమ్మగళ, ఐవంచమ మున్నగు గ్రామములొనసంగి యాదరించెఁ మధురారాజు విజయునకు ఏయే బహుమానముల నంపెనో, వివరింప నవసరము లేదు, కాని యా పాండవరాజ్ఞి వెంట సింహళమునకు చన్నవారు విశ్వకర్మ కులస్థులే యని చెప్పిన చాలును. వైశ్వకర్మణు, లుత్తమ కులోద్భవు, లని స్థాపించుట కీ యొక్క సంగతియే యొక్కువ.

వృషోత్సర్జనము విశ్వదేవ స్థానముల హవిర్ద్రవ్యముల అధికారము

క్రీ. శ. 1925 నవంబరు నెలలో బాపట్ల తాలూకా నరసాయపాలెం గ్రామములో శ్రీ కామేపల్లి కోటయ్యగారు పరమపదించగా వారి కుమారులు అంత్యేష్టి జరుపు సమయమున శాస్త్రప్రకారము హవిర్ద్రవ్యాదులు యెవ్వరికిని యే యే సమయముల యందీద్రవ్యాదులీయబడునో ఆట్టి దానముల వలని ఫలములేమియో లోకమునకు వివరముగా తెలియ జేయుటకును, సభ జరుపవలయునని యా గ్రామస్థులెల్లరును నిశ్చయించగా ఆ పరికారము సభను ఏర్పాటు చేసిరి. ఆ గ్రామ మునసబు కోటయ్యగారు సభను ప్రారంభము చేయించిరి. అపర కర్మలు చేయించు, పురోహితుల పక్షమున భారతుల శేషయ్యగారును, శిల్పాచార్యవగు చందోలు ఫణిభూషణాచార్యులుగారి పక్షమున స్వర్ణసుబ్రహ్మణ్య కవిగారును, మధ్యవర్తులుగా ధనకుధరం వల్లభాచార్యులుగారును, బాలమిత్ర రెడ్డిగారును సూర్యదేవర రామయ్యచౌదరిగారును, పౌరకమూరి సుబ్రహ్మణ్యముగారు వేద పౌరకులును, అధ్యక్ష స్థానమునకు శ్రీ త్రిపురనేని రామస్వామిచౌదరి బారిష్టరుగారును చేరిరి. కర్తల పక్షమున వారి బావమరదులగు కొమ్మనేని వెంకటేశ్వర్లుగారును, ఆ వెంకటేశ్వర్లుగారికి ప్రధాన స్నేహితుడుగా

నున్న వడ్డెపాటి మల్లికార్జునరావుగారును (రైల్వేస్టేషన్ మాష్టరు) కూడ వచ్చిరి. అప్పుడు శిల్పాచార్యుని పక్షమున శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్య కవిగారు విశ్వకర్మీయ బ్రాహ్మణులగు శిల్పుల కర్మల విశేషములు, ఆయా కర్మఫలములు. నిబంధనములు మున్నగు విషయములను చక్కగా నుపన్యసించిరి. ఉపన్యాసములు చేయదగిన పండితులెల్లరు నుపన్యసించిరి, వాది పక్షమున బ్రాసి యిచ్చిన ధర్మశాస్త్ర విషయములతో గూడిన వ్యాజ్యేమునకు తగిన యంశములతో దావా నకలును బ్రాయించి రెండు కాగితములను న్యాయాధికారిగారగు శ్రీ త్రిపురనేని రామస్వామిచౌదరిగారు (బారిష్టరు) పరిష్కర్త ఆగువారికి దాఖలు చేయబడెను. ఆ నకలును ప్రతివాదుల కందజేయగా వారేమియు బ్రాసియిచ్చినవారు కారు, న్యాయ స్థానమున నేగ్రంథమునైన కనుపఱచి యొక్క వాక్యమునైన క్రమ మనునట్లు చెప్పినవారు కారు. సభ 3 గంటలసేపు జరిగినను ఇంకనే విషయములు జరుగలేదు. అప్పుడు తీర్మానాధికారులు వాదులు ధాఖలు చేసిన దావా విషయము లన్నియును సక్రమములును, ప్రాచీనకాలమునుండి నేటివఱకు జరుగుచున్న విషయములును అయియున్నవి. ప్రతివాదులు మాత్రము ఇట్టి కర్మలకు విస్తారముగా వచ్చుచుండుటచే యితరులు అంత శ్రద్ధగా రాకుండుటచే అట్టివి గ్రామ యాజకులు తీసికొని పోవుచుండుటయు కూడ కలదు. గాని అది న్యాయము కాదు. అట్టి సమయమున కర్మకర్త చేయుచున్న ఫలమును పొందుటకు సక్రమముగా చేయించు పద్ధతికై నిరీక్షించు చుండవలయును. ఒకరికేయ వస్తువులు ఒకరి కీయడముగాని, ఆ స్థానమును పురోహితుడు నాదియేమని తీసుకొనుటయును, న్యాయవిరుద్ధ ములై యున్నవి. కర్మకాండములో తప్పు జరిగించిన పురోహితుడే అందలి దోషమునకు ప్రతిఫల మనుభవించ వలసియుండును. రోగికి ఔషదమిచ్చు నప్పుడు వైద్యుడుకూడ వ్యాధిగ్రస్తుడు ఆ వ్యాధి నుండి యొడ్డునకు చేరు నట్టి కాలములో వైద్యుడుచేసిన పొరపాట్లుగాని అశ్రద్ధలు గాని జరిగెనేని అట్టి యపచార ఫలములు వైద్యుడే అనుభవించవలసియుండును కనుక —

శ్లో॥ రాజారాష్ట్రికృతం పాపం। రాజ పాపం పురోహితః ॥

అని యిట్లు పెద్దలు ధర్మములను తెలియజేసియున్నారు, కనుక వారి పక్షము న్యాయమైనదని హవిర్ధ్రి వ్యాదులు శిల్పాచార్యునికే రావలసి యుండును. ఇతర విషయములు పురోహితునకు చెల్లును.

పరిష్కర్త

త్రిపురనేని రామస్వామిచౌదరి (బారిష్టరు)

నరసాయపాలెం సభ, ది. 5 డిశంబరు 1925

—0—

శ్రీ వేమనయోగిసూక్తులు

ఆ॥ విశ్వకర్మసుతులు వెలయు దేవతలెల్ల, కొనక తిరిగేరు కష్టజనులు
అట్టివారి యొంగి లందఱు తిందురు విశ్వదాభిరామ వినురవేమ ॥

ఆ॥ శిల్పికన్న గురుడు, సీమనెవ్వరులేరు, శిల్పిచేయ గురుడు సీమవెలసె ।
శిల్పినిందచేయ శ్రీగురునన్నట్లె, విశ్వదాభిరామ వినురవేమ ॥

ఆ॥ పుట్టినపుడెబొడ్డు, పట్టిగోయుచునుండ, నప్పుడెగురుముద్ర అంటియుండె
ముద్రలేనివారు, ముజ్జగంబునలేరు, విశ్వదాభిరామ వినుర వేమ ॥

ఆ॥ పేరుసోమయాజి, పెద్దదున్ననుబోలు, మేకపోతునుబట్టి మెడనువిఱుచు
గాక క్రతువువలన గలుగునా మోక్షంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆ॥ వేదవిద్యలెల్ల వేశ్యలవంటివి, భ్రమలకొల్పి తేట పడగనీవు,
గుప్తవిద్యయొకటి కులకొంతవంటిది, విశ్వ॥

ఆ॥ ఆలిఱంకుతెలుప నఖిలయజ్ఞంబులు, తల్లిఱంకుతెలుప తద్దినములు,
గాక తెలియ కర్మ, కొండకల్పిత మాయ, విశ్వ ॥

ఆ॥ తాతగన్నతల్లి, తమతండ్రిగనుతల్లి, తన్నుగన్నతల్లి, తల్లితల్లి
తల్లిశూద్రురాలు, తానెట్లు బాపడో ? విశ్వ ॥

ఆ॥ కులమునీటగలిపి, గురువునువధియించి, పొసగయేనుగంతబొంకుబొంక
పేరుధర్మరాజు పెనువేపవిత్తయా విశ్వ ॥

ఆ॥ వెట్టినక్కలవలె, వేదముల్ చదివేను, ఆశయంబులెఱుగ గయ్యగాండ్రు
వేదసారమెల్ల, వేమన కెరుకరా, విశ్వ॥

ఆ॥ తల్లితోరమించె, తండ్రియజ్ఞముచేసి తనయుడట్లె రంభ ఘనరగూడె
తల్లినిరమియింత్రు దబ్బరవిప్రులు, విశ్వ ॥

ఆ॥ తల్లియూర్వసియును, తలయాలు మాదిగ, తాను బ్రాహ్మణుడన
వసిష్టకులమును వసుధలో నెఱుగరా, విశ్వ ॥ [తగునె జగతి

ఉ॥ తాత జనించె కన్యకకు తండ్రులు దామును కుండగోళకుల్
మాత పరానుకూలమతి మక్కువపద్మిపతి భర్తవేవురున్
నీతులుజెప్ప పొండవుల నీమము లిట్టివటంచు నెన్నుచున్
భూతలమందు నెంతయును బూమెలజేసిరి వెట్టివేమనా ॥

ఆ॥ పుస్తకములు జడలు, పులితోలు బెత్తంబు కక్షపాలలు పదిలక్షలున్న
మోతచెఱుకేకాని మోక్షంబులేదురా, విశ్వ ॥

ఆ॥ పూజకన్న నెంచ బుద్ధినిదానంబు, మాటకన్ననెంచ మునసెదృఢము,
కులముకన్న మిగుల గుణమె ప్రధానంబు, విశ్వ ॥

ఆ॥ కల్లగురుడుగట్టు నెల్లకర్మంబులు, మధ్యగురుడుగట్టు మంత్రచయము
ఉత్తముండుగట్టు యోగసామ్రాజ్యంబు, విశ్వ ॥

ఆ॥ కల్లుకెచ్చినట్లు చల్లకునీయరు, గుంటకెచ్చినట్లు గురునికిడరు,
బూతుకెచ్చునట్లు పుణ్యానికిత్తురా, విశ్వ ॥

ఆ॥ కూలినాలిచేసి, గుల్లాపుపనిచేసి, తెచ్చిపెట్టినాలు మెచ్చనేర్చు
లేమిజిక్కినేని కామునైన హసించు, విశ్వ ॥

ఆ॥ మాలలందుపుట్టి మాలలదూషింప, ద్విజులకేలయిట్టి దొంగతనము
ఆదిపుట్టినవాని నరసితాజూడరా, విశ్వ ॥

ఆ॥ మాలమాలగాడు మహిలోననేప్రొద్దు, మాటతిరుగుపాటె మాలగాక
వానియాలయన్న వాడెపోపెనుమాల, విశ్వ ॥

ఆ॥ మాలమేలు గుణము మంచిదిగల్గిన, మాలకూడు గుడుచు మనుజుకండె
గుణమెమేలగాని కులమేమి మేలురా, విశ్వ ॥

ఆ॥ శక్తితోడవచ్చె శంకరాచార్యుండు. విశ్వకర్మతోడ వెలయుదోడ
కడకు విశ్వకర్మ ఘనుడని మెచ్చెరా, విశ్వ ॥

ఆ॥ వైష్ణవులనునట్టి వార్తమాత్రమెకాని, ప్రజలడెబుతురయ్యభ్రష్టులగను
కష్టనరులకెల్ల గలుగునా మోక్షంబు విశ్వ ॥

ఆ॥ ఇనుము విఱిగెనేని యిరుమారుమమ్మారు, కొచియతుకనేర్చు కమ్మరికిమి
మనసు విరిగెనేని మరియంటనేర్చునా విశ్వ ॥

ఆ॥ పొట్టివాడుకీడు పొడలపురుగుకీడు, వట్టియాశకీడు పరుషుకీడు
పొట్టిచేయికాలు పొసగుట కీడురా, విశ్వ ॥

ఆ॥ ఆడుదానిబొంకు గోడపెట్టినయట్లు, పురుషపశునిబొంకు పూరిపిట్ట
స్త్రీలనేర్పు మగల చీకాకు పఱచురా. విశ్వ ॥

ఆ॥ హింసచేయరాదు సంసారధర్మంబు, జంతువులను జంపి పాపమిడెడి
చావుపశువుది నెడి చండాలుడే మేలు, విశ్వ ॥

ఆ॥ రాయియగునహల్య రాముపాదముసోకి, యాడుదయ్యెనెవ [illegible]
శిల్పిపదముసోక శిలలెల్ల దేవతల్, విశ్వ ॥

ఆ॥ ఆనగననగరాగ మతిశయిల్లుచునుండు, పెనగ పెనగబుట్టు ప్రేమసతి కి
తినగతినగ వేము తీయనైయుండురా, విశ్వ॥

ఆ॥ ఆత్మశుద్ధిలేని యాచారమదియేల, భాండశుద్ధిలేని పాకమేల
చిత్తశుద్ధిలేని శివపూజలేలరా । విశ్వ॥

ఆ॥ మాటలెల్లకల్ల మనసెల్ల దొంగయౌ । నేటిప్రాణమింక నేటిబ్రతుకు
మాటసత్యమైన మఱిశతాయుష్యంబు । విశ్వ॥

ఆ॥ మాటలాడు లొకటి మనసునొక్కటి । యొడలిగుణమదొకటి
ఎట్లుముక్తిగలుగు నీలాగుతానుండ । విశ్వ॥ [నడతయొకటి

ఆ॥ మాదిగయనరాదు మఱివసిష్ఠునకును। మాదిగచెలియెట్లు మగువయయ్యె
మాదిగగుణమున్న మహిద్విజుం డెట్లౌను । విశ్వ॥

అ॥ మాదిగయనగానె మఱితక్కువఁదురు। మాదిగబాపల మామగాఁడె
మాదిగకునుబిడ్డ మన యరుంధతిగదా । విశ్వ॥

ఆ॥ భూతిదేహమందు పూసిననయ్యెనే । నిష్ఠశిష్ఠునియందు నిలుపవలయు
గాక భస్మమందు గాడిదపొర్లదా । విశ్వ॥

ఆ॥ "విశ్వకర్మలేక విశ్వంబుతాలేదు । కుడువకూడులేదు గృహములేదు
విశ్వకర్మ గురుడు వేల్పులకెల్లను । విశ్వ॥"

ఆ॥ "పుట్టినప్పుడట్టి బొడ్డుకోసిననాడు । అప్పుచెగురుమద్ర అంటియుండె
ముదర్శితాకనివారు ముజ్జగంబునలేరు । విశ్వ॥"

ఆ॥ "వేముకంటెవిషము వెలనాటిశాఖయు । పాముకంటెవిషము ప్రథమశాఖ
నాభికంటె విషము నల్లనిబాపడు । విశ్వ ॥"

ఆ॥ "కనకమృగము జగతి కలదువేదనకను. దానిపెంటనేగె దాశరధియు
తెలివిలేనివాడు దేవుడెట్లాయెరా । విశ్వ॥

ఆ॥ "సోమయాజిసంచు సొంపైనశాలవల్ । గప్పిమాంసమెల్ల గాల్చితినుచు
పామరత్వ మతని బాయదెన్నటికిని । విశ్వ॥"

ఆ॥ అన్నిజాతులకును ఆధారమైనట్టు లున్నసానగాది మిన్నబుషుల ।
నెన్నిజన్మములకును నెక్కుడగానము విశ్వ ॥

ఆ॥ బుషికులంబునందు రూఢిగాజన్మించి। కులము గోత్రములనుగొప్పచైరి
బ్రహ్మసంతుగాక బ్రాహ్మణులెట్లయిరి । విశ్వ ॥

ఆ॥ కల్లలనట హేమకారుని దొంగని । అతని సొమ్ముకెట్టు లతడుదొంగ
మన్నుబంగరుగను మఱిచేసిపెట్టడా । విశ్వ ॥

ఆ॥ కొంకణంబుచేర కుక్కసింహముగాదు । కాశికేగ పంది గజముగాదు
వేఱుజాతివాడు విప్రుడుగాడయా । విశ్వ॥

ఆ॥ చదివినయ్యకన్న సంసారియేమేలు। కులమువేల్పుకన్న కుక్కమేలు
జాపనయ్యకన్న బైనీడుమేలయా । విశ్వ ॥

ఆ॥ తనదుతల్లిలంజె తనయాలుమాదిగ । తాను బ్రాహ్మణుడన తగునెజగతి
తపముచే ద్విజుండు తర్కింప కులమేది । విశ్వ ॥

ఆ॥ దక్షయాగ మెఱుగు తమబ్రతుకెల్లను । విష్ణువెట్టులరిగె వీరుడగుచు
శివుని నిందజేయ సిగ్గేది నరులకు । విశ్వ ॥

ఆ॥ జాపలన్నదొడ్డ పరువున జూతురు । కానిపనులుచేయ హీనులంత్రు
కులము లెక్కయేమి గుణమే ప్రధానంబు । విశ్వ ॥

ఆ॥ విశ్వకర్మ గురువు విశ్వంబునెల్ల । ప్రణవమంత్ర మొకటి
కన్నకడుపు గురువు గాయత్రి మంత్రంబు । విశ్వ॥ [పరమ గురుడు

—0—

(భారతీయ మహాశిల్పము 15 వ భాగము. శిల్పులు, శిల్పము అను గ్రంథముయొక్క ఉత్తర భాగమునుండి)

87. శివాలయములలో ప్రతిష్ఠాకాలమున తప్పుతాంబూలముల సంబరము

వంగవోలు తాలూకా కొలసనకోట గ్రామమున కమ్మవారిలో భూస్వామియును శివభక్తుడునగు శ్రీమోపర్తి రామకృష్ణయ్యగారను ధనసంపన్నుడు శివాలయమును కట్టింపదలచి యీకార్యమునకు దగినశిల్పి యెవరని పరిశీలించి వంశపారంపర్యముగా స్థపతులుగానుండి దేవతాప్రతిష్ఠలు జరుపుచు స్త్రీ పురుషాది దేవతాప్రతిమలనేమి, శివలింగములనేమి, ఆ యా సంబంధములగు ఆలయములనేమి ఒకటి యననేల సమస్త శిల్పనిర్మాణముల యందును, ప్రవీణులైయున్న తక్కెళ్ళపాటివారి వంశము (కొప్పెరపాడు) లో దేవశిల్పి శ్రీఫణిభూషణాచార్యుడను. అప్పటి కిరువదినాల్గు సంవత్సరముల వయస్సుగల శిల్పిని లక్షణయుక్తునిగను, సప్తవ్యసన వర్జితునిగను, షట్కర్మనిరతునిగను, కార్యదీక్షాదక్షునిగను. సర్వశాస్త్రవిశారదునిగను, శిల్పనిర్మాణ చాతురీమణినిగను, నిశ్చయించుకొని, యొక సుముహూర్తమున రప్పించి యుభయ క్షేమానంతరమున సగౌరవముగా మా గ్రామమున గౌరీశంకర దేవాలయమును శీఘ్రకాలములో నిర్మాణము చేయించి శుభ లగ్నమున మీచే ప్రతిష్ఠచేయించి యా పరమేశ్వరకృపకు పాత్రులనై యుండుటయేగాక యీగ్రామస్థులు యావన్మంది శ్రీస్వామివారి యనుగ్రహమున ఆయురారోగ్యైశ్వర్యాభి వృద్ధులతో ప్రకాశించుట యెప్పుడు చూడగలనా ? అను కోరిక నిండారుగా నున్నది అందుకు దగిన ముఖ్య శిల్పాచార్యునిగా నిన్నెన్నుకొని యున్నాననుచు నూతన వస్త్రములు. గంధము పుష్పములు ఫలములు వేయినూట పదార్ణ రూప్యములు, సువర్ణ దక్షిణ తాంబూలమును విశాలమైన పళ్ళెరమందుంచి సమర్పించి నమస్కరించెను. అంతలో ఆశిల్పాచార్యుడు తన రెండు నేత్రములను నిమీలనమొనర్చి ఓం నమశ్శివాయ. శివసంకల్పమస్తు. అయంముహూర్తస్సుముహూర్తోస్తు. దీర్ఘా

యురస్తు. ఇష్టసిద్ధిరస్తు. అని యాసన్మానమును స్వీకరించెను. అంత నా శిల్పాచార్యుడు శివభక్తాగ్రేసరా! నీయభిప్రాయము ననుసరించి నే నిప్పుడే దీక్ష వహించుచున్నాను. నీవును నేటినుండి సూర్యోదయాత్పూర్వమే కాల కృత్యముల నిర్వర్తించుకొని శ్రీమహాప్రణవ పంచాక్షరీ మహామంత్రము 108 సారులు జపించి యవసర నైవేద్యమును చెల్లించి, ప్రసాదము పుచ్చుకొని యేకార్యమునైనను చేయుచుండుట ముఖ్యము సుమా! అనెను. ధర్మకర్తగారు వృషభశకటముపై శిల్పాచార్యుని స్వగృహమున కంపెను. శిల్పాచార్యుడు సంపూర్ణదీక్షతో విగ్రహాదులను పూర్తిచేయుచు వచ్చెను తన కవసరమైన విషయములను ధర్మకర్తగారి కెఱిగించుచు తగిన సహా యముల నందుచు సంతోషముగ ప్రతిష్ఠాకార్యము వఱకు తెచ్చెను. క్రీ.శ. 1924 సరియగు రక్తాక్షి సం॥ మాఘమాసములో నొక సుముహూర్తము నిశ్చయించి యా శిల్పాచార్య డచ్చటనేయుండి యజ్ఞశాల, వేదికలు, కుండములు, స్రుక్స్రువాదులు సమిధలు, మృణ్మయపాత్రలు, తామ్ర పాత్రలు మున్నగునవి తయారుచేయించి యుంచెను. ధర్మకర్తగారు సామాన్య సమారాధనముకాక ప్రత్యేకముగా బ్రాహ్మణులకు 40 బస్తాల బియ్యమును 30 డబ్బాల నెయ్యి, వానికి దగిన యితర పదార్థములు మున్న గునవి యెంతయో గొప్పగా జేయించిరి. అట్టియెడ నసూయాపరులగు వైది కులును, కొందరు శివార్చకులును, మున్నగువారు ధర్మకర్తగారియొద్ద వంశ పారంపర్యముగా గుమాస్తాగాను, సలహాదారుగాను, ఉంటూ సంపూర్ణాధికార మును, గౌరవమును పొందుచుండిన శ్రీగుళ్లాపల్లి సుబ్బారాయుడుగారను నియోగిబ్రాహ్మణుని సలహాతో ప్రతిష్ఠాదినమునకు ముందటి దినము సాయంసమయమున రెండువందలమంది యా దేవాలయము ముందు కూడి యుండిరి, శిల్పాచార్యుడా కుట్ర నెరుగక యథాప్రకార మా దేవాలయములో ప్రవేశించి తాను చేయవలసిన పనులను గూర్చి యాలోచించుచుండగా నింతలో 1 శ్రీ చెదలవాడ వెంకయ్యగారను వైదిక బ్రాహ్మణుడు వచ్చి యొద్దకు వెళ్లుచుండగా 2 శ్రీ గుళ్ళాపల్లి సుబ్బారాయుడుగారును వారి

వెన్నంటిపోవుచున్న నిద్దరు నిలువబడినంతనే యూజనులందరు చుట్టుముట్టిరి. అసహాయుడై యొంటరిగానున్న యూ యువశిల్పిని వారిలో వెంకయ్యగారను పైదికశిఖామణి యొకచేతితో గొంతుపట్టుకొని యొత్తుచు రెండవచేతితో తాంబూలముంచుకొని నీవు గుడిలోనికి వచ్చినందులకు తప్పుతాంబూలమును పెట్టెదవా? లేక చచ్చెదవా? అనుచుండగా తనప్రక్కనున్న సుబ్బరాయుడుగారు త్వరగా యివ్వు లేకపోతే చచ్చిపోతావు. అని చెయ్యిచాపగా డబ్బు నాదగ్గర లేదనుచుండ నింతలో నెవరో మనుష్యుల చాటునుండి రు. 5-00 లు అందించుచు ఇదిగో యిచ్చెయ్యి. అని అందించిరి. కాని వారెవరైనది తెలియదు. అప్పుడు మాధవా మనతేరిని మరలనిమ్మా. "ప్రాణముండిన శుభములు బడయవచ్చు" ననిన యర్జునివలె రు. 5-00 లు అందుకొని యూ సుబ్బరాయుడుగారి చేతిలో నుంచెను. వెంకయ్య చేతిలోని తమల పాకులు సుబ్బరాయుడుగా రందుకొనిరి. వెంకయ్య గొంతుపైనున్న తన చేతిని తీసి యిదిమొదలు యిటువంటి పని యెన్నడు చేయకుము. ఇప్పటికి నిన్ను మన్నించినాము. అనుచుండ మిగిలిన వారందరు తగిన ప్రాయశ్చిత్తము జరిగిన దనుచు సవ్వాచు నుండగా ఆదీక్షాబద్ధుడైయున్న శిల్పాచార్యునకేమి తోచక ధర్మకర్తగారి యింటికి జేరునప్పటికే యెట్లెట్లో యీ వార్త ధర్మకర్తగారి భార్యకు గాలివార్తగా దెలిసినది. ఆమెయు నన్న పూర్ణాదేవివలె వాకిటనుండి చూచుచుండగా నీయువశిల్పి చినిగిన పైవస్త్రము తోను తెగిపోయిన జందెముతోను బడలిన దేహముతోను, హీనస్వరము తోను, భీతత్సమైయున్న స్వరూపముతోను, ఆశ్రుపూరిత నేత్రమాలతోను తనయెదుట కనుపడి నంతనే ఆ సాధ్వీమణి నాయనా యేమిజరిగినది? నిన్ను యెవరేమి చేసిరి. నీకేమి కష్టము జరిగినది, ఎన్నడులేని యిట్టిస్థితిలో నున్నావు. అని నంతలో వర్షప్రవాహమువలె కన్నీరుగార్చుచు నన్నిపేర యీశ్వరుడు రమ్మనుచున్నాడు నేను లోకమువిడిచి పోవుచున్నాను. అని యూరకుండెను. ఆమె యూరకొనక మరల మరల గట్టిగా చెప్పుము. ధర్మకర్తగా రిప్పుడే చచ్చెదరు, అనుచు ఎవరినో యిద్దరిని వారికొరకై పంపెను. అమ్మా! మీ వలన పొందిన దీక్షను నిర్వహించలేని పాపిష్ఠుడనై పెళ్ళవలసిన వాడనే యెపరో ఒక మహానుభావుడు నన్ను ప్రాణముతో నుంచినాడు. అని ఆ జరిగిన వృత్తాంత మంతయును వరుసగా నామె తెరిం గించెను. ధర్మకర్తగా రామనుష్యుల కెదురై మువ్వురును కలసి యింటికి

జేరిరి. ధర్మకర్తగారికై యెదురు చూచుచున్న యా మహాసాక్షిమణి శిల్పాచార్యునికి జరిగిన ఘోరాపదను, తీరని యవమానమును, పూసగ్రుచ్చి నట్లు చక్కగా తెలిపెను ఆధర్మకర్తగారు ప్రళయకాల రుద్రునివలె కన్ను లెఱ్ఱనై ప్రకాశింప దన యనుచరవర్గముతో ఓరీ మీరందరు ప్రతియింటికో సున్న బండి మోకులను తెచ్చి యుంచుడనెను. వారటులే తెచ్చియుంచిరి. ఈరాత్రి పందిళ్లకు చుట్టూ దడులు గట్టిగా కట్టుడు కొందరు చుట్టూ పహారా తిరుగుచు ఎవ్వరిని వెలుపలికి బోనీయకుడు. కావలసినవి మీకు చెప్పు మనుడు. అవి నేను పంపించెదను, బహుజాగ్రతగా నుండుడు సుమా ! అని యాజ్ఞాపించెను. వారటులనే తెల్లవారు వరకు కాపలా కాయుచుండిరి. పందిళ్ళచుట్టు దళ్ళుకట్టిరి. మోకులన్నియు అన్నసత్రశాలలో నొకగదినిండ నుంచిరి. ధర్మకర్తగారు వేకువనే లేచి నిత్యకృత్యముల దీర్చుకొని ప్రణవ మహాప్రణవ పంచాక్షరీ మహామంత్ర మష్టోత్తర శతమును జపించి భక్తవకు అవసరనై వేద్యము నొసంగి నమస్కరించి యా ప్రసాదమును దీసికొని చెర్లకోల చేతికి తీసికొని తనవారి నందరిని పిలిపించి మొత్తముగా నందరును అన్నసత్రశాల చుట్టుముట్టి యుండిరి. ధర్మకర్తగారు శాలలోనికి వెళ్ళి యావైదికుల నందరిని కూర్చొండని నియమించి రాత్రి మీరుచేసిన పనియేమిటి ? అని యడిగెను. అందఱును నాకుతెలియదు, నాకుతెలియదు అనమొదలిడిరి. అదివినగానే ధర్మకర్తగారికి మిక్కిలి కోపమువచ్చి ఒకే రాత్రితెచ్చిన మోకులన్ని యెచ్చటనున్నవనెను. వారు మోకులన్నియు నిచ్చటనే యున్నవనిరి. ఈ బ్రాహ్మణులందరిని వరుసగా ఒకొక్కరికిని కట్టివేయుడని యాజ్ఞాపించి చెర్లకోలుతో నిలువబడి, నిజము చెప్పుదురా ? లేక యీ చెర్లకోలచే దెబ్బలు తినెదరా ? అని గంభీరస్వరముతో మేఘ గర్జనమువలె గర్జించు చున్నంతలో ఒక్కొక్కరికి దిగచెమటలు ప్రగమ్మినవి. పోవుటకు దారికిలేదు. చుట్టూపారాతిరుగుచున్న జనమెందరో దీరికి లెక్క యదు. రాత్రి చిల్పికిపట్టిన చెమ్మగిలుకంపె పేరందరికి చెట్టింపుగా పట్టినది. అంతట చెదలవాడ వెంకయ్య, వల్లాపల్లి సుబ్బరాయుడు వారిద్దరేగాని మా కేమియును తెలియదని మొక్కపెట్టిన నటుచిరి. ధర్మకర్తగారు ఫలితమిడగుటచే వారినందరిని కూర్చుండ నియమించి యాయిద్దరిని రప్పించి నిజము బెట్టి, నేనింతటి సత్కారమును లోకోపకారము చేయుచుండగా మీరింతటి ఘోరకృత్యమొనర్చినందులకేమి సమాధానమిచ్చెదరని ధీకరముగా నడిగి

చెను. దీక్షాధ్వరమునన్న నీ వీరభద్రునివలె ప్రకాశించుచున్న యా మహా నీయుని చూచి తత్తరిల్లి కన్నీరు కార్చుచు స్వామీ ! మీదయ. మీయాజ్ఞా నుసారముగ ప్రవర్తించెదమనిరి. ఒకగడియనేపాలోచించి మీరుతీసుకున్న తప్పుతాంబూలము రు. 5-00 లు కనుక రెట్టింపుగా రు. 10-00 లు తప్పు తాంబూలము చేతికి తీసుకొనుడనెను. వారట్లే తీసుకొనిరి. అప్పుడు కుర్చి తెప్పించి యందు శిల్పాచార్యుని కూర్చుండబెట్టి యాయనచేతికా తాంబూ లము నిచ్చి సాష్టాంగనమస్కార మొనర్చుడనెను. వారటులనే సాష్టాంగ మొనర్చిరి. ధర్మకర్త స్వామీ ! ప్రతిష్టాకాలమునకు భంగము రానీయకు డనునంతలో శిల్పాచార్యుడు ప్రతిష్టాకార్యము నెరవేర్చి సక్రమముగా సన్మా నములందెను. ఆయూరివారును చుట్టుపక్కల గ్రామములనుండి వచ్చిన వారును ఇది తప్పుతాంబూలముల సంబరమని నవ్విరి. నాటినుండి లోకమున వ్యాపించిన కథయిది.

అతడే 1925 లో కాకుమానులో పోలేరమ్మ ప్రతిష్ఠయును, 1926 లో పమిడివారిపాలెంలో ఆంజనేయ ప్రతిష్ఠయును, 1927 లో కంకటపాలెం సీతారామాలయములో సీతారామలక్ష్మణ విగ్రహముల ప్రతిష్ఠయును, (అపుడు నేనుకూడ ఉన్నాను) 1928లో అబ్బినగుంటపాలెంలో బొడ్డురాయి యును, 1942 ప్రాంతమున తుర్లపాడు శివాలయములో అమ్మవారిప్రతిష్ఠ, 1948లో కాకుమాను శివాలయములో అమ్మవారి పునఃప్రతిష్ఠ శివలింగపునఃప్రతిష్ఠ, 1950లో అప్పికట్ల శివాలయములో నవగ్రహప్రతిష్ఠలు మొదలగునవి, 1951లో పూండ్ల శివాలయములో నవగ్రహప్రతిష్ఠలు, మున్నగునవి నెన్నియో చేసి గొప్పసన్మానముల నందెను. ఆయనకే ఉద్దండపండితస్థపతి యని ప్రసిద్ధి కలిగియున్నది.

మ॥ పరికటానర్గళ వాక్సుమాస్త్రముల విద్వచ్ఛ్రేణి నోడించినీ
పకలజ్ఞత్వజ యధ్వజంబు రిశలన్ స్థాపించి మూర్తి ప్రతి
ష్ఠకపశ్యంబగు యజ్ఞకార్యముల నాచార్యత్వముం గొంచునే
డకటా స్వర్గము చేరినాపె ఫణిభూషాచార్య శిల్పిప్రభూ ॥

నాచే యిట్లు స్మరింపబడినాడు. అని స్వర్ణ సుబ్రహ్మణ్యకవి గారు స్మరించినారు.

—0—